




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 18-5-2025 పేజీలు: 21


# 'కూటమి'లో బీజేపీ విలువెంత?

- తమను పట్టించుకోవడం లేదంటూ కమల దళాల ఆవేదన
- వైసీపీ నుంచి వచ్చిన నేతలకు మరింత అవమానం
- ప్రతిపక్షంలో ఉన్నా బాగుండేది అంటున్న వలస నేతలు

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ కూటమిగా ఆవిర్భవించి సుమారు సంవత్సరం అవుతోంది. కూటమి ఏర్పడిన తొలి రోజుల్లో ఈ మూడు పార్టీల నాయకులు భుజం భుజం రాసుకు తిరిగారు. రోజులు గడిచిన కొద్దీ వీరి మధ్య దూరం పెరుగుతూ వస్తోంది. అత్యధిక స్థానాలతో కొనసాగుతున్న టిడిపి, జనసేనలకు బిజెపికి మధ్య తలెత్తుతున్న పొరపొచ్చాలని బయటకు చెప్పుకోలేక బిజెపి నేతలు మౌనంగా ఉండి పోతున్నారు. కూటమి ధర్మాలను మొదట్లో బాగా పాటించినప్పటికీ, ఇప్పుడు ఆ ధర్మం తమకు వర్తించడం లేదంటూ కమల దళాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఉదాహరణకు గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ లో కొంతమంది కార్పొరేటర్లు వైసీపీ నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీలలోకి మూకుమ్మడిగా చేరిపోయారు. వైసీపీ నుంచి బయటకు వచ్చి ఏ పార్టీలో చేరాలో తేల్చుకోలేక ఇద్దరు కార్పొరేటర్లు బిజెపిలో చేరి కాషాయ కండువాలు కప్పుకున్నారు.

జీవీఎంసీలో ఇటీవల జరిగిన పదవుల పంపకాలలో టిడిపి, జనసేన పార్టీలు బిజెపి వైపు కన్నెత్తైన చూడకుండా వారిని దాదాపు పక్కన పెట్టేశారు. మేయర్ పీఠాన్ని టిడిపి దక్కించుకోవడం సహజం. తాజాగా డిప్యూటీ మేయర్ కోసం జరుగుతున్న ఎన్నికల్లో బిజెపిని ఏమాత్రం పరిగణలోకి తీసుకోపోవడం శోచనీయం. తామున్నామని గుర్తించండి అంటూ కమల కార్పొరేటర్లు ప్రాధేయపడుతున్నా కూటమిలో మిగిలిన రెండు పార్టీలు వారి వేదనను పట్టించుకోకపోవడం గమనార్హం. కనీసం డిప్యూటీ మేయర్ ఎన్నికల్లోనైనా ఈ ఇద్దరు కార్పొరేటర్లలో ఒక పేరైన కనీసం తెరమీదకు తీసుకురాకపోవడాన్ని బిజెపి శ్రేణులు తప్పు పడుతున్నాయి. మరో 10 నెలల్లో జీవీఎంసీ ప్రస్తుత పాలకవర్గ సమయం ముగియనుంది. కనీసం ఈ వ్యవధిలోనైనా బిజెపికి ఏదైనా పదవి దక్కుతుందా? లేదా? కూడా చెప్పలేము.ఇదిలా ఉండగా వైసిపి నుంచి కూటమిలో చేరిన.. ముఖ్యంగా టిడిపి, జనసేన నాయకులకు ఎంతో కొంత పనులు జరుగుతున్నాయి. ఆదాయం కూడా కాస్త మెరుగుపడినట్లు తెలుస్తోంది. బిజెపి కార్పొరేటర్లు పనులు జరిపించుకోవాలంటే ఎవరిని ప్రసన్నం చేసుకోవాలో కూడా తెలియని అంతర్మధనంలో పడ్డారు. వైసిపి లోనే కొనసాగితే కొంతవరకైనా (తరువాయి 2వ పేజీలో)

# బీట్ ద హీట్




- స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి
- మేయర్ పీలా శ్రీనివాసరావు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ "బీట్ ద హీట్" అనే నినాదంతో విశాఖ నగరంలో వేసవి ఉపశమనానికి ప్రత్యామ్నాయ చర్యలు దిశగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో నగర ప్రజలు భాగస్వామ్యం కావాలని, విశాఖ నగరంలో చల్లని వాతావరణం కొరకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, సాసా విశాఖ జిల్లా ప్రత్యేక అధికారి ఎస్.ఢిల్లీ రావు, విశాఖ జిల్లా కలెక్టర్ జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ అధికారులతో కలిసి శివాజీ పార్కులో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర యొక్క బీట్ ద హీట్ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ జిల్లా కలెక్టర్ జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్‌లతో కలిసి శివాజీ పార్క్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో, జీవీఎంసీ 1.5 కోట్ల రూపాయల లోన్స్ సౌకర్యంతో 6 నూతన వాహనాలను ( మూడు జెసిబి లు, ఒక జెసిబి ఎస్కలేటర్, ఒక టారస్, ఒక ట్రైలర్) నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వాహనాలను ప్రారంభించి స్వయంగా మేయర్ టారస్ వాహనాన్ని నడిపారు. శివాజీ పార్క్ యోగ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బీట్ ద హీట్ కార్యక్రమంలో వారు పాల్గొని ముందుగా స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో వేసవి నుండి ఉపశమనాన్ని పొందేందు కుగాను జీవీఎంసీ అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను ప్రతి నెల మూడవ శనివారం జీవీఎంసీ నిర్వహిస్తుందని, నేడు " బీట్ ది హిట్ " నినాదంతో అన్ని వార్డులలో జీవీఎంసీ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నగరంలో ఉష్ణోగ్రతను (తరువాయి 2వ పేజీలో)

# 19న డిప్యూటీ మేయర్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం

## ఎన్నికల ప్రెసైడింగ్ అధికారిగా జేసీ మయూర్ అశోక్

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశం కొరకు చేస్తున్న ఏర్పాట్లలోఎటువంటి లోపాలు లేకుండా సర్వం సిద్ధం చేయాలని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ జివిఎంసి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు మే 19వ తేదీన జరుపబోవు డిప్యూటీ మేయర్ ఎన్నిక కు చేపడుతున్న ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలను చేయడమైనదని శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నిక ను మే 19వ ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎన్నిక కు తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు వివరిస్తూ డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రత్యేక సమావేశమునకు కౌన్సిల్ సభ్యులు , ఎక్స్ అఫీషియో సభ్యులు ఉదయం 11.00 గంటల లోగా తమ గుర్తింపు కార్డులతో హాజరు కావాలని, ఇతరులను ఎవరినీ కూడా (తరువాయి 2వ పేజీలో)

# సీపీఆర్‌తో ఈపీడీసీఎల్ ఒప్పందం



**విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) డేటా ఆధారిత నిర్ణయాలను బలోపేతం చేసుకొనేందుకు సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ (సిపిఆర్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. శనివారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఏపీఈపీడీసీఎల్ (తరువాయి 2వ పేజీలో)

# అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ పార్కు



**విశాఖపట్నం, మే 17, మేజర్ న్యూస్:** వీఎంఆర్డీఏ పార్క్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కేటింగ్ పార్క్ నిర్మాణం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. 2026 నేషనల్ గేమ్స్ నాటికి పనులను పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. వీఎంఆర్డీఏ పార్క్ లో ఉన్న స్కేటింగ్ రింక్‌లను పరిశీలించి, కోచ్‌లతో (తరువాయి 2వ పేజీలో)

# సందడిగా తిరంగా యాత్ర




**భీమిలి, మే 17, మేజర్ న్యూస్:** ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా తిరంగా యాత్రను శనివారం భీమిలి వీధుల్లో ఘనంగా నిర్వహించారు. తగరపువలసలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర భీమిలి వరకూ సాగింది. పహల్గాంలో పాకిస్తాన్ ముష్కరుల చేతిలో అసువులు బాసిన అమాయకులను, దేశ రక్షణ కోసం యుద్ధ భూమిలో ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లను స్మరించుకుంటూ పెద్దఎత్తున ప్రజలు యాత్రలో పాల్గొన్నారు. భారత్ మాతాకి జై.. దేశం కోసం ప్రాణాలను త్యజించిన వీర జవాన్లు అమర్ రహే.. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెబుదాం.. అంటూ చేసిన నినాదాలతో తగరపువలస, భీమిలి రోడ్డు హోరెత్తింది. ఆ ప్రాంతమంతా మువ్వన్నెల జెండాలతో నిండిపోయింది. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సతీమణి గంటా శారద, తనయుడు టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ, మాజీ సైనికులు, కూటమి నాయకులతో పాటు పలువురు ఉద్యోగులు, సాధారణ ప్రజలు పెద్దఎత్తున యాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# విద్య, వైద్యంలో దక్షిణాది ముందుంది



**విశాఖపట్నం, మే 17, మేజర్ న్యూస్:** విశాఖపట్నంలోని ప్రసూతి మరియు గైనకాలజికల్ సొసైటీ, మొదటిసారిగా శని, ఆదివారాల్లో విశాఖపట్నంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్‌లో ప్రతిష్ఠాత్మకమైన ప్రెసిడెన్షియల్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఫోగ్సి)వేవ్స్ 2025 ను నిర్వహిస్తోంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 1000 మంది గైనకాలజిస్టులు పాల్గొన్నారు. ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిక్స్ అండ్ గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ సునీతా తాండల్వాడ్కర్, సౌత్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పల్లనియప్పన్ వంటి ప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. యువ గైనక్స్‌లు ఈ సమావేశం నుండి నేర్చుకోవాలని ఆర్గనైజింగ్‌చైర్‌పర్సన్ డాక్టర్ సుబ్బరాజు అన్నారు. మహిళల ఆరోగ్యం వారి చేతుల్లో ఉన్నందున జాగ్రత్తలు పాటించాలన్నారు.ఐసీఓజీ అబ్జర్వర్ డాక్టర్ పరాగ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఒడిస్సీని ప్రారంభించారని ప్రొఫెసర్లకు జాతీయ ప్రమాణాలను బోధిస్తున్నారని మరియు జాతీయంగా చాలా పురోగతులు జరుగుతున్నాయని చెప్పారు.వైజాగ్ గైనక్ సొసైటీ చాలా మంచిదని మరియు అందువల్ల వైజాగ్ అధ్యక్ష సమావేశాన్ని నిర్వహించడానికి అనుమతి లభించిందని ఫాగ్సి జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ సునీతా తండూల్వాడ్కర్ అన్నారు. దక్షిణ భారతదేశం వైద్యపరంగా మరియు విద్యాపరంగా చాలా బలంగా ఉంది కాబట్టి. అల్ట్రాసౌండ్ మరియు ఎండోస్కోపీ వర్క్‌షాప్ చాలా ఉపయోగకరంగా ఉన్నాయన్నారు.డాక్టర్ శశి ప్రభ మాట్లాడుతూ రోగులు దేవుళ్లని అన్నారు. ఈ తత్వాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దు. మరియు గైనకాలజీ నేడు అనేక ఉప ప్రత్యేకతలతో ప్రాథమిక స్పెషాలిటీ నుండి స్పెషాలిటీగా అభివృద్ధి చెందడం చూడటం చాలా సంతోషంగా ఉందన్నారు.అమెరికాకు చెందిన డాక్టర్ అనంత్ కరమంచి ఇందులో పాల్గొన్నారు. డాక్టర్ పల్లవి ధన్యవాదాలు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# బీట్ ద హీట్

తగ్గించుకునేందుకు విశాఖ నగర ప్రజలు నగర పచ్చదనం కొరకు మొక్కలను నాటి చెట్లను పెంచాలని, పిల్లలకు అలవాటు పరచాలని, భావితరాలకు స్వచ్ఛమైన విశాఖ నగరాన్ని అందించాలని, నీటిని వృధా చేయకుండా ఆదా చేస్తూ ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, బస్తాపులలో కూడా నీటిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుచుతూ మార్చుతూ ఉండాలని, వేసవిలో జంతువులకు, పక్షులకు నీటిని ,ఆహారాన్ని అందించాలని, ప్రతి ఇంటిలో తడి వ్యర్థాలు నుండి సేంద్రియ ఎరువును తయారుచేసుకొని పళ్ళు, పూలు, కూరగాయల మొక్కలకు వినియోగించి పచ్చదనంతో పాటు ఆర్థిక లాభం చేకూర్చుకోవాలని తద్వారా నగర పరిశుభ్రతకు పర్యావరణ పరిరక్షణకు, ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు, స్వచ్ఛమైన అవగాహన కార్యక్రమాల్లో ప్రజలు అధికంగా పాల్గొని విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్, సాసా విశాఖ జిల్లా ప్రత్యేక అధికారి ఎస్.ఢిల్లీ రావు మాట్లాడుతూ సుందర విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరచాలంటే విశాఖ నగర ప్రజలు నగర పర్యావరణ పరిరక్షణకు, అభివృద్ధికి ముందుకు రావాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రవేశపెట్టిన సాసా కార్యక్రమాలు ఒక ఆయుధంగా తీసుకొని బీట్ ద హీట్ నినాదంతో వేసవి ఉపశమనానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విశాఖ జిల్లా కలెక్టర్ జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ నగరంలో వేసవి ఉపశమనాన్ని పొందేందుకు నగర ప్రజల కొరకు గ్రీన్ షేడ్స్ ఏర్పాటు చేశామని, ఇప్పటికే 106 చలివేంద్రాలను నగరంలో ఏర్పాటు చేశామని, వాతావరణ మార్పు వలన సమస్యలను అధిగమించాలంటే గ్లోబల్ వార్మింగ్ ను తగ్గించుకునేందుకు నివాసితులు భవనాలపై సబ్సిడీతో కూడిన సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలన్నారు. వేసవిలో వృద్ధులు పిల్లలు ఎక్కువగా తిరగరాదని, మిద్దెలపై టెర్రస్ గార్డెన్ లను ఏర్పాటు చేసుకొని నగర పచ్చదనాన్ని పెంపొందించాలని, పక్షులకు జంతువులకు నీటి తొట్టెలను ఏర్పాటు చేసి వాటిని రక్షించాలన్నారు. విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ దిశగా బీట్ ద హీట్ కార్యక్రమాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విశాఖ నగర అభివృద్ధికి సహకరించాలన్నారు. బీట్ ద హీట్ పోస్టర్ ను విడుదల చేసి పారిశుద్ధ్య కార్మికులకు టోపీలను అందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, ప్రధాన ఇంజనీర్ పి శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు కేబీఎన్ రవి, కృష్ణారావు, జోనల్ కమిషనర్లు కే కనకమాలక్ష్మి, కె ,శివప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అర్టికల్చర్ ఎం దామోదర్ రావు, సహాయ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, బి ప్రసాద్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు సుధాకర్, గంగాధర్, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ పార్కు

మాట్లాడి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు గురించి తెలుసుకుని ఇంజనీరింగ్ అధికారులకి తగు సూచనలిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ వచ్చే ఏడాది జరిగే జాతీయ ఆటల పోటీలకు జరిపేందుకు వీలుగా అన్ని సదుపాయాలతో రింక్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులకు సంబంధించిన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే వీఎంఆర్డీఏ రింక్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ పర్యవేక్షక ఇంజనీర్ భవానీ శంకర్, డీఎఫ్ఓ సుజాతా శివానీ, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు, దుర్గా ప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌తో ఈపీడీసీఎల్ ఒప్పందం

సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఆధ్వర్యంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం సీజీఎం పి శ్రీనివాస్, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ ప్రెసిడెంట్ చొక్కాకుల శ్రీనివాస్ ఎంఓయూ పై సంతకాలు చేసారు. ఢిల్లీ కి చెందిన సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థ ఆంధ్రప్రదేశ్ లోని కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్, మున్సిపల్ శాఖ వంటి అనేక శాఖలతో కలిసి పనిచేసిన అనుభవంతో ఇకపై ఏపీఈపీడీసీఎల్‌తో పని చేయనుంది. యాక్సిస్ బ్యాంక్ మాజీ చీఫ్ ఎకనమిస్ట్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ ప్రస్తుత సభ్యుడు సౌగత భట్టాచార్య పర్యవేక్షణలో సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థ ఏపీఈపీడీసీఎల్ కు సహకరించనుంది. విద్యుత్ పంపిణీ సామర్థ్యవృద్ధి, ఆదాయవృద్ధే లక్ష్యంగా సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థ ఏపీఈపీడీసీఎల్ కు డేటా ఆధారిత విశ్లేషణలు చేయడంతో పాటు సంస్థ సిబ్బందికి అధ్యయనాలు, సూచనలు చేయనుంది. ఏపీఈపీడీసీఎల్‌లో ఏర్పాటు చేసిన డేటా అనలిటిక్ యూనిట్ (డీఎయు) ను అభివృద్ధి పరచడం ద్వారా సంస్థ అంతర్గత వ్యవస్థ సామర్థ్యాలను పెంచడం, ఏపీఈపీడీసీఎల్ బిల్లింగ్ వ్యవస్థలోని రెవిన్యూ నష్టాలను తగ్గించడం, క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి డేటా విశ్లేషణలు, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో బలోపేతం చేయడంపై సిపిఆర్ సహకరిస్తుంది.

# బీజేపీ విలువెంత?

పనులు జరిగి ఉండేవన్న అన్న భావన వారు వ్యక్తం చేస్తున్నారు. కూటమిలోని ఒక కార్పొరేటర్ పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుకు కూటమిలోని మరొక పార్టీ ఎమ్మెల్యే సారథ్యం వహిస్తున్నారు. అక్కడ ఈ సదర్ బిజెపి కార్పొరేటర్కు కనీస పనులు కూడా జరగటం లేదు. దాంతో ఆయన బిజెపి ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లి ఆయన ద్వారా చెప్పించుకుని వార్డు పనులను చేయించుకోవలసి వస్తోందని తెలుస్తోంది. ఈ సమస్య ఒక కార్పొరేషన్ లోనే కాదు జిల్లాలోని అన్ని చోట్ల వలస వచ్చిన బిజెపి నాయకులను జనసేన, టిడిపి ఎమ్మెల్యేలు పెద్దగా పట్టించుకోవడం లేదని చెప్తున్నారు. . పెద్దలకు చెప్పుకునే అవకాశం లేక, బీజేపీ జిల్లా స్థాయి నాయకులు కూడా తమ గోడు వినకపోవడంతో వలస బిజెపి శ్రేణులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తామంతా తిరిగి వైసిపికు వెళ్ళిపోతే బాగుంటుందన్న భావన వ్యక్తం చేస్తున్నారు.

# 19న డిప్యూటీ మేయర్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం

సమావేశంలోనికి అనుమతించబడరని తెలిపారు. సభ్యులు తమ మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించిన జీవీఎంసీ అధికారిక లైవ్ టెలికాస్ట్ లింకు అందుబాటులో ఉంచుతామన్నారు . ఎన్నిక సోమవారం జరుగబోతున్నందున ఆరోజు జీవీఎంసీలో ఫ్రీ వెహికిల్ జోన్ అయినప్పటికీ సభ్యులు, అధికారుల వాహనాలను భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోనికి అనుమతించడం జరుగునని ప్రిసైడింగ్ అధికారి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## నిత్యవసరాల డోర్ డెలివరీ

# పైలట్ ప్రాజెక్టుకు సన్నాహాలు

**శ్రీకాకుళం, మే 17, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ శ్రీకాకుళం జిల్లాలో నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, జిల్లాలోని మూడు మండలాల పరిధిలో గల చౌక ధరల దుకాణాలకు మరియు గ్రామ/వార్డు సచివాలయాలకు నిత్యావసర సరుకులను నేరుగా లబ్ధిదారుల గడప వద్దకే చేర్చేందుకు (రెండో దశ రవాణా) కాంట్రాక్టర్లను నియమించనుంది. ఈ మేరకు సంస్థ సంయుక్త కలెక్టరు మరియు వృత్తి రీత్యా కార్య నిర్వహణాధికారి ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ పత్రికా ప్రకటన ద్వారా టెండర్లను ఆహ్వానించారు. ఈ నియామకాలు 31.03.2027 వరకు అమల్లో ఉంటాయి. ఈ టెండర్లు శ్రీకాకుళం జిల్లాలోని జి.సిగడాం, మెళియాపుట్టి, మరియు సరుబుజ్జిలి మండలాలకు వర్తిస్తాయి. ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లు జిల్లా పౌరసరఫరాల మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, శ్రీకాకుళం వారి పేరున రూ.5000/– ల డిమాండ్ డ్రాఫ్టును చెల్లించి, టెండర్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు, విధి విధానాలు మరియు టెండర్ ఫారంలను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://tender.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్లను ఆన్‌లైన్ ద్వారా దాఖలు చేయడానికి చివరి తేదీ 22.05.2025 సాయంత్రం 4:30 గంటలుగా నిర్ణయించబడింది. టెండర్ల ప్రక్రియలో భాగంగా, బిడ్ డాక్యుమెంట్లను నేటి ఉదయం 10:00 గంటల నుండి 22.05.2025 సాయంత్రం 4:00 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిడ్లను దాఖలు చేయడానికి చివరి గడువు 22.05.2025 సాయంత్రం 4:30 గంటలు. టెక్నికల్ బిడ్‌లను 22.05.2025 సాయంత్రం 5:30 గంటలకు మరియు ఆర్థిక బిడ్‌లను (అర్హత సాధించిన వారికి మాత్రమే) 23.05.2025 ఉదయం 11:00 గంటలకు తెరవనున్నారు. ఈ టెండర్ల మరియు ఇతర వివరాలకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే, జిల్లా పౌరసరఫరాల మేనేజరు కార్యాలయంలోని సహాయ మేనేజర్‌ను 7732098637 నెంబరు ద్వారా సంప్రదించగలరు. ప్రభుత్వం నిత్యావసర సరుకులను ప్రజలకు మరింత సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు ఈ చర్యలు తీసుకుంటోంది.




## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం - "బీట్ ది హీట్"పై అవగాహన ర్యాలీ

**- వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి..**

**: స్పీకర్ సతీమణి పద్మావతి**



**నర్సీపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దినోత్సవ కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం నాడు నిర్వహించబడుతోంది. అందులో భాగంగా ఈ నెల నిర్వహించిన కార్యక్రమంలో 28వ వార్డ్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. ఐదు రోడ్ల జంక్షన్ లో పురపాలక సంఘం సిబ్బంది వైద్య సిబ్బంది తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై కౌన్సిలర్ పద్మావతి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అక్కడ నుండి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై "బీట్ ది హీట్" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన చింతకాయల పద్మావతి మాట్లాడుతూ వేసవి కాలంలో దాహార్తికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు మజ్జిగ, నీరు, నిమ్మరసం వంటి పానీయాలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఎండలో ప్రయాణాలు తగ్గించి, తలపై తడి గుడ్డలు ఉంచుకోవాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో ఆరోగ్యపరమైన జాగృతిని పెంచడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివి రమణ మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఎమ్మార్వో రామారావు, మున్సిపల్ సుబ్బలక్ష్మి చైర్మన్,మున్సిపల్ కౌన్సిలర్లు చింతకాయల రాజేష్ బాబు ధనిమిరెడ్డి మధు, కౌన్సిలర్లు. డాక్టర్లు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీగా పంచాడ పేరు ప్రతిపాదన

**- ఎన్నికల అధికారికి బి ఫామ్ అందజేసిన వైసీపీ నాయకులు**



**దేవరాపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి మండల వైస్ ఎంపీపీగా సింహాచలం నాయుడు పేరును ప్రతిపాదిస్తున్నట్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూరే బాబురావు తెలిపారు.మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుల ఎన్నికల అధికారి మంజుల వాణిని కలిసి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశాలు మేరకు ఈ నెల 19న జరుగుతున్న ఉపాధ్యక్షుల ఉప ఎన్నికల్లో భాగంగా దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాకు పార్టీ విప్ జారీ చేసే అధికారం కల్పించడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఉపాధ్యక్షులుగా పోటీచేయుచున్న మామిడిపల్లి ఎంపీటీసీ పంచాడ సింహాచలంనాయుడు తరుపున బూరె బాబురావు, మండల పరిషత్ అధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి, జడ్పీటీసీ కర్రి సత్యంతో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికలు అధికారి మంజులవాణి కి పార్టీ బి-ఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవి సువర్ణ రాజు ఉన్నారు.

## పాత నేరస్థులకు కౌన్సెలింగ్ ఇచ్చిన డిఎస్పి శ్రీనివాసరావు



**నర్సీపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధిలో గల పాత నేరస్థులకు, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్ప్రవర్తన కోసం నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు పాత నేరస్తులను ఉద్దేశించి డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాకు సహకరించిన యెడల వారి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని, అదేవిధంగా వారి మీద పిడి యాక్ట్ ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. పాత నేరస్థులకు వారి గత జీవితాన్ని మరిచి నూతన జీవన దిశగా అడుగులు వేయాల్సిన అవసరాన్ని వివరించారు. నేరాలకు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో మంచి పౌరులుగా మారాలని సూచించారు. వారికి స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాల గురించి వివరించి, మానసిక ధైర్యం కల్పించారు. ఈ కౌన్సిలింగ్ ద్వారా పాత నేరస్థులలో మార్పు తీసుకొచ్చే దిశగా పోలీసులు చొరవ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిఐ రేవతమ్మ నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావు పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాది



**దేవరాపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాదిని, ప్రతి ఒక్కరు తమ నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సర్పంచ్ గూడెవు రాము, మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి శరఖాన సూర్యనారాయణ అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నాడు జరుగు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్రలో కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని గరిసింగి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించి గ్రామంలో ర్యాలీగా చేశారు. నాలుగు రోజుల సెంటర్లో మానవహారం ప్రతిజ్ఞ చేశారు.వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించడం ప్రజల బాధ్యతగా తీసుకోవాలన్నారు. చెత్త నిలవడం కోసం ప్రత్యేక డస్ట్ బిన్లు ఏర్పాటు చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే సూచనలు, మొక్కలు నాకడం వంటి పలు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, మే 17, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో లో వినతి పత్రాలు స్వీకరించు భాగంలో గత 21 రోజులుగా దీక్ష చేస్తున్న పీహెచ్సీ లో పనిచేస్తున్న నర్సులు, గత తొమ్మిది నెలలుగా ప్రభుత్వం నుండి పిఎఫ్, నిలిపివేత,ఇంక్రిమెంట్, ఎఫ్ ఆర్ ఎఫ్ , మరియు ఉద్యోగ భద్రత కొరకు తమ బాధని తెలియజేస్తూ అనకాపల్లి జిల్లా పీహెచ్సీ లకు సంబంధించిన నర్సులు వినతి పత్రంను మాజీ మంత్రి మరియు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కి అందజేశారు. వీరి వినతపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సానుకూలంగా స్పందించి మీ సమస్యను అతి త్వరలోనే ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. రాష్ట్రం మొత్తం 10052 మంది పీహెచ్సీ నర్సులు ఈ దీక్షలో పాల్గొంటున్నారనినర్సుల సంఘం ప్రతినిధులు తెలిపారు.

## పరిశుభ్రత తో పాటు ఎండ తీవ్రత తగ్గించుటకు చర్యలు తీసుకోండి

**: మండల ప్రత్యేక అధికారి వసంతరావు**



**రావికమతం, మే 17, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత తో పాటు ఎండ తీవ్రత తగ్గించుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ వసంతరావు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలో వివిధ గ్రామపంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ వివిధ రకాల రోగాలకు అపారశుధ్యమే కారణం అయినందున ప్రజలందరూ ఇంటి పరిసరాల శుభ్రతతో పాటు గ్రామం కూడా పరిశుభ్రంగా ఉండేందుకు బాధ్యత తీసుకోవాలని కోరారు. దీనితోపాటు వేసవిలో ఎండ తీవ్రతను తగ్గించేందుకు మేడలపై తీగ మొక్కలు పెంచాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో , ఆవరణలో పండ్ల మొక్కలు పూల మొక్కలు పెంచాలని తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న 30 రకాల విత్తనాలను ఖాళీ భూములలో విత్తలని చెప్పారు. వీటితోపాటు ప్రతి ఇంటిలో రెండు కంపోస్ట్ పిట్ లు నిర్మించుకోవాలన్నారు. ఆకుకూరలు, పండ్ల వ్యర్థాలు ఇతర తడి చెత్తను ఈ పిట్ లలో పోసిన యెడల కొంతకాలానికి ఎరువుగా మారుతుందన్నారు. దీనిని కిచెన్ గార్డెన్ కు ఎరువుగా ఉపయోగించవచ్చని మండల ప్రత్యేక అధికారి వసంతరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కే వెంకన్న బాబు, ఈవో పి ఆర్డీ భానోజీ రావు, సూపర్డెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి తీరంగా భారీ ర్యాలీ



**అచ్చుతాపురం, మే 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా.. ఎలమంచిలి నియోజకవర్గంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఎలమంచిలి నుంచి తెర వుపల్లి వరకు జరిగిన ఈ ర్యాలీలో ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు చైర్ పర్సన్ పిల్ల రమాకుమారి పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే . సుందరపు విజయకుమార్."భారతమాతకీ జై, వందేమాతరం" నినాదాలు చేసి జాతిపట్ల తన గౌరవాన్ని వ్యక్తం చేశారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు నివాళులర్పిస్తూ, ఇటీవల విజయవంతమైన ఆపరేషన్ సింధూర్ పై ఎమ్మెల్యే.భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మాట్లాడుతూ సైనికులు వీరోచితంగా దేశ రక్షణ కోసం పోరాడుతున్నారన్నారు. పిఎం, సీఎం, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పహల్గామ్ లో తెలుగువారు ఇద్దరు సహా పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన బాధాకరమన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు ఇద్దరు మహిళలు నాయకత్వం వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. మన దేశ ఐక్యతను దెబ్బతీయాలనే ఉగ్రవాదుల ప్రయత్నాలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే చెప్పారు. 23 ఏళ్ల మురళీ నాయక్ దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆయన తల్లికి సెల్యూట్ చేయాలన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. మత విద్వేషాలు రేకెత్తించే వారిపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ .సైనికులను సన్మానించి, వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామం పెద్దలు యువకులు ప్రజలు పాల్గొన్నారు....

## ఉష్ణతాపానికి చెట్లే ఔషధం: ఎంపీడీవో రామకృష్ణ



**బాడంగి, మే 17, మేజర్ న్యూస్:** ఈ వేసవి ఉదయాలు మరింత వేడెక్కుతున్నాయి. గగనతలంలో ఎండలు మండిపోతున్న ఈ కాలంలో, ఉష్ణతాపం పెరుగుదల మన ఆరోగ్యానికే కాక, పర్యావరణానికి కూడా ప్రమాదమే. అలాంటి వేళల్లో మనకు సహాయం చేసే సహజమైన పరిష్కారం చెట్లు అని ఉష్ణతాపానికి చెట్లే ఔషధమని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఆయన ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, ఎన్ జి ఓ ఎస్ మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు అలాగే ఉద్యోగులు ఉపాధ్యాయులు అందరు తో కలిపి ప్రజలలో ఉష్ణ తాపం నుంచి ఉపశమనం పై అవగాహన కల్పించారు ప్రజలలో డు ఇట్ యువర్ సెల్ఫ్ అవగాహన ర్యాలీ మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ పై నిర్వహించి సి.హెచ్.సి మరియు రెసిడెన్షియల్ స్కూల్లో మానవహారం చేసి ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలు లలో ఇవే కార్యక్రమాలు నిర్వహించి ప్రతీ గ్రామ పంచాయతీ కి 10 మొక్కలు చెప్పున మండలంలో 250 మొక్కలు నాటడం జరిగిందని వీటిని సంరక్షించవలసిన బాధ్యత కూడా మనందరికీ ఉందని ఆయన తెలిపారు చెట్లు కేవలం ఆహారం, ఆక్సిజన్‌ను మాత్రమే కాదు, చల్లదనం, ప్రశాంతతను కూడా ప్రసాదిస్తాయి. ఒక పెద్ద చెట్టు, రోజుకు కనీసం 20 నుంచి 30 లీటర్ల నీటిని ఆవిరిగా విడుదల చేస్తూ పరిసరాలను తడిపే శీతలీకరణ వ్యవస్థలా పని చేస్తుంది పొల్యూషన్ తగ్గించడం, కాంపౌండ్ హీట్ ఇఫెక్ట్‌ను తగ్గించడం వంటి ఎన్నో ప్రయోజనాలు చెట్ల వలన కలుగుతాయి. ప్రతి ఇల్లు, ప్రతి వీధి, ప్రతి కాలనీ ఒక్కొక్క చెట్టైనా నాటాలి."ఊపిరి తీయడానికి గాలి కావాలి – ఆ గాలికి జీవం చెట్లే!" అనే వాక్యాన్ని మన జీవితంలో నిక్షిప్తం చేసుకుని, ప్రకృతిని పరిరక్షించాల్సిన అవసరం మనమందరిపై ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండలంలోని వివిధ డిపార్ట్మెంట్లకు చెందిన అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నగరపంచాయతీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదు



**నెల్లిమర్ల, మే 17, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ అభివృద్ధిని అడ్డుకోవడం తగదని, ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను టీడీపీ, వైసీపీ నాయకులు అడ్డగించడం సరికాదని జనసేన పార్టీ పట్టణ నాయకులు అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, బంగారు భానుప్రకాష్ హితవు పలికారు. స్థానిక బయిరెడ్డి సూర్యనారాయణ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మురుగునీటి కాలువల్లో పూడికలు పెరిగిపోయి, రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విజృంభిస్తే ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రధాన రహదారిలోని కాలువల్లో పూడికలు తొలగించే పనులను టీడీపీ, వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు శుక్రవారం అడ్డగించడం అభివృద్ధిని అడ్డుకోవడమేనని ధ్వజమెత్తారు. ప్రధాన రహదారిలో వ్యాపారులు పలకలతో పూర్తిగా కాలువలను మూసివేశారని చెప్పారు. ఆ పలకలను తీసి, పూడికలు తొలగించిన అనంతరం తిరిగి అమర్చుతామని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. అయితే టీడీపీ, వైసీపీ నాయకులు సదరు వ్యాపారులకు వత్తాసు పలుకుతూ పనులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. స్పెషల్ డ్రైవ్ పనులకు కౌన్సిల్ ఆమోదంతో సంబంధం లేదన్నారు. అనంతరం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొనసాగించాలని కమిషనర్ తారక్ నాథ్ కు వినతిపత్రం అందజేశారు. నాయకులు బంగారు శంకరరావు, పలిశెట్టి దొరబాబు, సిరిగుడి వాసు, సారిపల్లి శంకరరావు, కాళ్ళ మహేష్, వంగ కన్నారావు, తలాటం పళని, పక్కి నాగరాజు, సంతోష్, మురళి, భాస్కర్, కుమార్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**పూసపాటిరేగ, మే 17, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను సీఎం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పుష్పగుచ్చాన్ని అందించి నెల్లిమర్ల నియోజకవర్గం సంబంధించిన రాజకీయ పరిణా మాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. అదే విధంగా నెల్లిమర్ల నియోజకవర్గం లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాలను కూడా వివరించినట్లు స్పష్టం చేశారు.

## నవధాన్యాల సాగు నేలతల్లి బాగు



**బాడంగి, మే 17, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామంలో ఆర్ ఎస్ కే వద్ద శనివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎం టి తులసి ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో 18 రకాల విత్తనాలతో నవధాన్యాలు కలపడం జరిగింది. నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు అనే కాన్సెప్ట్ తో ఈ నూతన విధానం ద్వారా పంట సాగు చేయడం వలన నేల ఆరోగ్యంగా ఉంటుంది భూమి జీవవైద్యం పెరుగుతుంది వానపాములు అభివృద్ధి చెందుతాయి తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని వారు నవధాన్యాలతో సాగు పై రైతులకు అవగాహన కల్పించారు ప్రతి రైతు వరి పొలం లో నవధాన్యాలు వేసుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు రైతులు. మహిళా రైతులు ఎస్ హెచ్ జి సభ్యులు ఐ సి ఆర్ పి ఎస్. ఎం సుభద్ర. టి రామలక్ష్మి. టి. హైమ తదితరులు పాల్గొన్నారు




# జిల్లాలో ఒకే రోజు లక్ష మొక్కలు నాటారు

## కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్





**గుర్ల, మే 17, మేజర్ న్యూస్:** వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతీఒక్కరి జీవితంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. మన ప్రాంతం, మన రాష్ట్రం స్వచ్ఛదనంతో ఉన్నప్పుడే స్వర్ణాంధ్ర సాధన సాధ్యమవుతుందని అన్నారు. ప్రతీఒక్కరూ స్వచ్ఛాంధ్ర సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గుర్ల మండలంలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా గుర్ల జంక్షన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో స్వచ్ఛాంధ్ర సభను నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. వేడి వాతావరణం నుంచి ఉపశమన చర్యలు, వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన అంశాలను పిహెచ్‌సి వైద్యాధికారి శ్రీధర్ వివరించారు. అందరిచేతా ఎంపిడిఓ శేషుబాబు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఉష్ణ తాపం నుంచి ఉపశమనం కల్గించే లక్ష్యంతో ఈ నెల స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. మొదటి రోజు ఈరోజు జిల్లాలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమం శ్రీకారం చుట్టామన్నారుఈ రోజు నుంచీ నెల రోజులపాటు నిర్వహించే కార్యక్రమాల్లో వేడి నుంచి రక్షణ పొందే మార్గాలు, వడదెబ్బపై అవగాహన, నివారణా చర్యలను సూచించడం, చలివేంద్రాల ఏర్పాటు, మజ్జిగ, ఓఆర్ఎస్ పంపిణీ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. పశు పక్షాదులకు సైతం త్రాగునీరు అందించే ఏర్పాటు చేయాలని కోరారు. చెట్లు వాతావరణ తాపాన్ని తగ్గిస్తాయని, కాబట్టి ప్రతీఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని సూచించారు. ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా లక్ష మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ప్రకటించారు. ప్రతీఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యకరంగా ఉంటారని కలెక్టర్ సూచించారు. ఎంపిపి పొట్నూరు ప్రమీల, జెడ్‌పిటిసి సీర అప్పలనాయుడు మాట్లాడుతూ, ఉష్ణ తాపం నుంచి రక్షణ పొందాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర దివస్ సందర్భంగా క్లాప్ మిత్రలు గందవరపు అచ్చెప్పడు, బొత్స పోలిరాజు, ఏఎన్ఎం సింహాద్రి సంతోషి కుమారి, ఆశా వర్కర్లు వల్లె పైడిరాజు, రేగాన రాజేశ్వరిని సన్మానించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, ఇన్‌ఛార్జి ఆర్‌డిఓ ఆశయ్య, మండల ప్రత్యేకాధికారి పెంటోజీరావు, ఇతర మండల స్థాయి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**విజయనగరం టౌన్, మే 17, మేజర్ న్యూస్:** బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు జూన్ 13 న విజయనగరం లో గల జ్ఞాన సరస్వతి ఆలయం ప్రాంగణంలో జరిగే కార్యక్రమంలో అందజేయడం జరుగుతుందని విజయనగరం పట్టణ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య( గాయత్రీ భవన్) గౌరవాధ్యక్షులు డాక్టర్ డివి శ్రీకాంత్ వెల్లడించారు. శనివారం ఉదయం ఈమేరకు సంస్థ కార్యాలయం గాయత్రీ భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నలభై ఏళ్లుగా వివిధ తరగతుల్లో విద్యా సంవత్సరంలో సాధించిన మార్కులు ప్రతిభ ఆధారంగా పట్టణంలో ని బ్రాహ్మణ విద్యార్థులకు పురస్కారాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది నుండి జిల్లా లో ని వివిధ మండలాల్లో గల బ్రాహ్మణ కుటుంబా ల్లో ప్రతిభ కనబరిచిన వారికి కూడా ఈ అవకాశాన్ని కల్పించాలని సమాఖ్య నిర్ణయించిందని వివరించారు. ప్రతిభావంతులకు బంగారు పతకం తో పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. సమాఖ్య అధ్యక్షులు పివి రమణమూర్తి మాట్లాడుతూ పదవి తరగతి నుండి గ్రాడ్యుయేషన్ వరకు ప్రతిభా పురస్కారాలు, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, టాపర్స్ కి గోల్డు మెడల్ ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధ్యక్షులు భరద్వాజ చక్రవర్తి మాట్లాడుతూ దాతల సహకారంతో 80 పేద బ్రాహ్మణ విద్యార్థులను దత్తత తీసుకుని పదవ తరగతి నుండి గ్రాడ్యుయేషన్ వరకు వారి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని చెప్పారు. ఇందుకు సంబందించిన దరఖాస్తులు సమాఖ్య కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు ఈ సమావేశంలో కార్యదర్శి భరద్వాజ ప్రకాష్, కోశాధికారి సత్యకాం , పరిపాలన విభాగం సభ్యులు ఎన్ బి ఎస్ రామం, ధవళ వెంకట్రావు పాల్గొన్నారు.




## పుస్తకాల దోపిడీ మొదలైంది..

- నారాయణ పాఠశాలలో నిబంధనల మీరి విక్రయాలు.
- తరగతిని బట్టి 7000 నుండి 15 వేలు వరకు ఒక్కొక్క పుస్తకాల బ్యాగు.
- పరిశీలించిన పాఠశాల పుస్తక విక్రయ గది.
- పాఠశాలలోనే పుస్తకాల విక్రయ గది.
- ఏబీవీపీ కార్యకర్తల ఫిర్యాదు.
- కదలిన విద్యాశాఖ యంత్రాంగం.
- పుస్తకాల విక్రయ గది సీజ్.





**నరసన్నపేట, మే 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణములోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యదేచ్ఛ విద్యాహక్కు చట్ట ఉల్లంఘన, నిబంధనలు మీరి పాఠశాలలోనే పుస్తక విక్రయాల గది, తరగతిని బట్టి 7000 నుండి 15000 వరకు పుస్తకాల రేట్లతో బ్యాగులు, ప్రత్యేకంగా యూనిఫారాలు అమ్మకం. ఏబీవీపీ కార్యకర్తలు ఫిర్యాదుతో కదిలిన విద్యాశాఖ అధికారులు, నారాయణ పాఠశాలను పరిశీలించి పుస్తకాలు అమ్మకాలను నిర్ధారించి పుస్తకాలు అమ్మే గదిని సీజ్ చేసిన విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు. పుస్తకాలు అమ్మకాలు నిర్వహించమని హామీ ఇచ్చిన పాఠశాల ప్రిన్సిపల్. పుస్తకాలు అమ్మకాలు పునరావృతం అయితే గుర్తింపు రద్దు చేసేందుకు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్న మండల విద్యాశాఖ అధికారి. ఇది నరసన్నపేట నారాయణ పాఠశాలలో జరిగిన సంఘటన. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మదన్ మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలో ప్రైవేటు పాఠశాలలు విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ పాఠశాలలలోనే పుస్తకాలు యూనిఫారాలు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు భారాన్ని మోపుతున్నాయని, పలుమార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, శనివారం నరసన్నపేట విద్యాశాఖ అధికారులతో కలిసి స్థానిక నారాయణ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలను పరిశీలించడం జరిగిందని పాఠశాలలో అధిక రేట్లకు పుస్తకాలు విక్రయించడం జరుగుతున్న విషయాన్ని విద్యాశాఖ అధికారులు గుర్తించారని, పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు చేపడతామని అన్నారని, మదన్ అన్నారు. విద్యా హక్కు చట్ట ఉల్లంఘన, ప్రైవేటు పాఠశాలలో అధికరేట్లకు పుస్తకాలు విక్రయం జరిగితే ఏబీవీపీ తరఫున ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని, విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టకపోతే ఉద్యమాలు నిర్వహిస్తామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారము, విద్యాహక్కు చట్టం నిబంధనల మేరకు ప్రైవేటు పాఠశాలలు వ్యాపార దృక్పథం వీడనాడి చదువులు కొనసాగించాలని హితవు పలికారు. మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు హెచ్చరిక:: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలలో పుస్తకాలు విక్రయించరాదని, పాఠశాల కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి, ఉత్తర్వులు విడుదల చేశారని, పాఠశాల గుర్తింపు నిబంధనల మేరకు ఎటువంటి వ్యాపార కార్యకలాపాలు పాఠశాలలో నిర్వహించరాదని, నిబంధనల మీరి పాఠశాలలో పుస్తకాల విక్రయించిన వారిపై కఠిన చర్యలు చేపడతామని, గుర్తింపు రద్దు చేసేందుకు ఉన్నతాధికారులకు సూచిస్తామని అన్నారు. శనివారం ఏబీవీపీ కార్యకర్తల ఫిర్యాదు మేరకు స్థానిక నారాయణ పాఠశాలను సందర్శించి పుస్తకాల విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు. పుస్తకాలు అమ్మే గదిని సీజ్ చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదని, పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. తక్షణమే పుస్తకాలను తరలించాలని సూచించారు. యాజమాన్యాల నిర్లక్ష్యం: ప్రైవేటు పాఠశాలలలో పుస్తకాల విక్రయంపై యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇదంతా మామూలు విషయమే అని ఒక్కరోజు మాత్రమే దాడులు నిర్వహిస్తారని రేపటినుండి పుస్తకాలు అమ్ముకోవచ్చని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరము జరుగుతున్న వ్యాపార కార్యకలాపాలే ఈ సంవత్సరము నిర్వహిస్తున్నామని, అన్ని పాఠశాలలు పుస్తక విక్రయాలు జరుపుతున్నాయని దీనిలో కొత్త ఏముందని వ్యాఖ్యానిస్తున్నాయి.

## తిరుగులేని ధైర్యసాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయి

- రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు
- జై జవాన్.. జై భారత్ మాతా...నినాదాలుతో తిరంగా ర్యాలీ



**కోటబొమ్మాళి, మే 17, మేజర్‌న్యూస్:** పహల్గాం ఉగ్రదాడికి దీటుగా ఆపరేషన్ సిందూర్‌తో భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలను ప్రదర్శించాయని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శనివారం స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయం నుంచి రైతు బజారు వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు,వందలాదిమంది ప్రజలతో కలిసి జై జవాన్... జై భారత్ మాతా...నినాదాలుతో తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదో ప్రజా ఉద్యమం, మన ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్ళ పై ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామని, తీవ్రవాదులందరికీ ఇదో హెచ్చరికని, దేశంలోకి ఏ తీవ్రవాది అడుగుపెట్టినా వారికి అదే చివరి రోజుఅని, ఉగ్రమూకలు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారికి అంతం చేయాలన్నదే మోదీ సంకల్పంమని ఆయన సం సంకల్పానికి మనమంతా సంపూర్ణ మద్దతు ఇద్దామన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ప్రాణాలు కోల్పోయిన మురళీనాయక్‌కు జోహార్లు అని, తన త్యాగంతో చిరంజీవిగా మిగిలిపోయిన అమరజీవి మురళీనాయక్‌యని, అతడి స్ఫూర్తిని మనం ఎప్పటికీ గుర్తుపెట్టుకుందామన్నారు. మనల్ని, దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలు అర్పిస్తున్న జవాన్లు అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నామన్నారు. వాళ్ళ పోరాటం వల్లే మనం క్షేమంగా ఉంటున్నామని, మన దేశ గౌరవం, బలం, బలగం మన సాయుధ దళాలే అని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు బోయిన గోవిందరాజులు, రమేష్, విజయలక్ష్మి, కామేశ్వరరావు, నంబాళ శ్రీనివాస్, ఎల్ఎల్‌నాయుడు, బగాది శేషు, జనసేన నాయకులు కణితి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తలు పాటించాలి

: పలాస మున్సిపల్ కమిషనర్ రామారావు.



**పలాస, మే 17,మేజర్‌న్యూస్:** ప్రస్తుతం ఎండ తీవ్రత పట్ల పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా హిట్ ద బీట్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా "హీట్ ది బీట్" ను పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులతో కమిషనర్ రామారావు నిర్వహించారు.ప్రజలకి ఎండ తీవ్రత మరియు వడదెబ్బ నుండి ఎలా ఊరట చెందాలి అనే విషయం పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా 31 వ సచివాలయం పరిధిలో ఆరోగ్య కేంద్రాలను మరియు త్రాగునీటిని ప్రజలకు వడదెబ్బ నుండి రక్షించుటకు గాను సెంటర్లలో ఎండ తగులకుండా షామియానా లను ఏర్పాటు చేయడం జరిగిందని, కాశీబుగ్గ అక్కుపల్లి సెంటర్లో చెట్లు నాటే కార్యక్రమాన్ని కమిషనర్ రామారావు ప్రారంభించారు.ఈ చెట్లు నాటే కార్యక్రమం లో ప్రతి సచివాలయం పరిధిలో కార్యదర్శులు చెట్లను నాటారు. అక్కుపల్లి జంక్షన్ లో చలివేంద్రంతో పాటుగా ప్రజలు ఎండను బారిన పడకుండా ఉండుటకు గాను గొడుగులన ఏర్పాటు చేయడం జరిగిందని కమీషనర్ రామారావు స్పష్టం చేశారు.

## పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచాలి: కలెక్టర్



**గార, మే 17 , మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీకూర్మం గ్రామంలో శనివారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్వచ్ఛందంగా చెత్తను తొలగిస్తూ ప్రజలకు సందేశం ఇచ్చారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడి పారిశుద్ధ్య పరిస్థితులపై అధికారులను ప్రశ్నించారు. ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగంలో చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడాన్ని గమనించిన ఆయన, సమన్వయాధికారులను తక్షణమే వాటిని తొలగించాలంటూ ఆదేశించారు. అనంతరం సమీప వీధుల్లోకి వెళ్లిన కలెక్టర్, తడి చెత్త-పొడి చెత్త వేరు చేసే అంశంపై స్థానికులను ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరిశీలించారు. తరువాత పెద్ద దల్లాం చెరువు పనులను పరిశీలించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలపై అధికారులను ప్రశ్నించారు. అవసరమైన వసతులు అందేలా చూడాలని సూచించారు. అలాగే సీసీ రోడ్డు పనులలో భాగంగా జరుగుతున్న వాటర్ క్యూరింగ్ పరిస్థితులను పరిశీలించారు. పనుల నాణ్యతపై విచారణ చేస్తూ తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ భారతి సౌజన్య, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్, గార స్పెషల్ ఆఫీసర్ శాంతి శ్రీ, ఎమ్మార్వో ఎం. చక్రవర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్రలో అందరి భాగస్వామ్యం అవసరం

-పరిశుభ్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

-కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్



**ఆమదాలవలస, మే 17, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ పిలుపునిచ్చారు. ఆముదాలవలస మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర సందర్భంగా పారిశుద్ధ్య మెరుగుకు చెత్త బుట్టలు పంపిణీ చేసి, కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై పట్టణ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమదాలవలస పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు ప్రయత్నాన్ని చేస్తున్నట్లు వెల్లడించారు. పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులను విడుదల చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో చెత్తకు పన్ను వేసే జీవోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పై పన్నును తొలగిస్తూ జీవోను విడుదల చేసినట్లు తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రతి ఒక్కరూ భావించి పరిసరాల పరిశుభ్రత నాంది పలకాలన్నారు. ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం వలన పారిశుద్ధ్యం మెరుగుపరచడం వలన పరిసరాల పరిశుభ్రత జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చెరువు పునరుద్ధరణ పనులను పరిశీలించిన గంటా రవితేజ



**భీమిలి,మే 17,మేజర్ న్యూస్:** కాపులుప్పాడలోని పోతివాని, బడవ చెరువుల్లో ధాన్ ఫౌండేషన్ చేపట్టిన అభివృద్ధి పనులను టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ శనివారం పరిశీలించారు. ప్రాజెక్ట్ క్యాస్కేడ్ పేరుతో ఈ ఏడాది జనవరి 22 న శ్రీకారం చుట్టిన చెరువు పునరుద్ధరణ పనుల పురోగతిని ఆయన తెలుసుకున్నారు. నీటి ప్రవాహం, నిల్వ సామర్థ్యం మెరుగుకు అవసరమైన పూడిక తీత సహా సహజత్వాన్ని తీసుకువచ్చే పనులను పూర్తి చేశామని ధాన్ పౌండేషన్ ప్రతినిధులు రవితేజకు వివరించారు. పోతివాని చెరువులో రెండో దశ పనులతో పాటు దేవదావని, కంబళ చెరువుల పునరుద్ధరణ కూడా త్వరలోనే మొదలు పెట్టి, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సుస్థిర నీటి నిర్వహణ కోసం ధాన్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని, నిబద్ధతను రవితేజ ప్రశంసించారు. గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తున్న కలుషిత నీటి సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులు, ధాన్ పౌండేషన్ ప్రతినిధులను ఆయన కోరారు. అలాగే ఆనందపురం పోర్లవాని చెరువు, మర్రి చెరువును సందర్శించారు. ఈ రెండు చెరువుల్లోనూ పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు. ఆనందపురం మండలం శిర్లపాలెం హైస్కూల్ లో మౌలిక వసతులు కల్పిస్తామని గంటా రవితేజ హామీ ఇచ్చారు. స్కూల్స్ సందర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ దాతలు, ప్రభుత్వ నిధులతో స్కూల్ ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణం, కంప్యూటర్ ల్యాబ్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. టాయ్ లెట్ల నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా వాటిని శుభ్రంగా ఉంచాలన్నారు. ఎం.ఇ.ఓ. కె గంగరాజు, హెడ్ మాస్టర్ శారద, టీడీపీ నాయకులు తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, చందక అప్పలరాజు, షినగం రామారావు, మీసాల సత్యనారాయణ, కంటుభుక్త సుమంత్, కాళ్ళ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మధురవాడలో రూ.3.23 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి: గంటా రవితేజ



**మధురవాడ, మే 17, మేజర్‌న్యూస్ :**మధురవాడ దరి చంద్రంపాలెం హై స్కూల్ ఎదురుగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మాణం ప్రారంభించిన ఆరు నెలల్లో పూర్తి చేస్తామని టీడీపీ యువ నాయకుడు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ తెలిపారు. ప్రతిపాదిత ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై స్కూల్ కు వెళ్లడానికి నేషనల్ హైవే దాటే ప్రయత్నంలో విద్యార్థులు సహా అనేకమంది సాధారణ ప్రజలు ప్రమాదాల బారిన పడ్డారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో రూ. 3.23 కోట్లతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం లభించిందన్నారు. ఒకటి, రెండు నెలల్లో టెండర్లు ఖరారు చేసి నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్కెచ్ ను పరిశీలించి, సాంకేతిక విషయాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, టీడీపీ నాయకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకటరావు, కె.అచ్యుతరావు, మాన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, గరే గుర్నాథ్, జానకిరామ్, పిల్లా నరసింగరావు, పోతిన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమంత గ్రామాలు.. 'కోట్ల' చొరవతో 40 అడుగుల రహదారి విస్తరణ





**పూసపాటిరేగ,మే 17,మేజర్ న్యూస్:** జాతీయ రహదారి సమీపంలో ఉన్న కొవ్వాడ, చౌడమ్మ అగ్రహారం పంచాయితీలు కోట్ల రఘు చూపే చొరవ వలన వాటి ముఖ చిత్రాలే మారిపోనున్నాయి. రహదారు విస్తరణకు నిబంధనలో అడ్డంకుగా మారడంతో 20 అడుగుల రహదారినే నిర్మిస్తామని ఇందుకు 20 లక్షలు అంచనాలు తయారుచేసిన ఇంజనీరింగ్ అధికారులు 40 అడుగుల రహదారి కావాలని కొవ్వాడ సర్పంచ్ జనసేన నేత అయిన కోట్ల రఘు పట్టు పట్టారు..అయినప్పటికీ అంతకుమించి వేయలేమని నిబంధనలు ఒప్పుకోవని తెగేసి ఇంజనీరింగ్ అధికారులు చెప్పడంతో కోట్ల రఘు సంతృప్తి చెందలేదు. దీనితో కోట్ల రఘు 40 అడుగుల రహదారి విస్తరణ పనులు చేపడితే కొవ్వాడతో పాటు చోడమగ్రహారం గ్రామాలు అభివృద్ధి చెందడమే కాకుండా పరిశ్రమలకు వచ్చి వెళ్లేవారు కూడా ఉపయోగకరంగా ఉంటుందని, అదేవిధంగా రవాణా సౌకర్యాలను మరింత విస్తరించాలని ఉద్దేశంతో తన సొంత నిధులను జోడించేందుకు త్యాగం చేశారు.అందులో భాగంగా కొవ్వాడ పంచాయతీ నుంచి పచ్చని పైర్ల మధ్య రహదారిని రెండు కిలోమీటర్ల వరకు విస్తరణ పనులకు నిర్మాణం చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రెండు కిలోమీటర్ల ఉన్న రహదారిని చూడమ్మా అగ్రహారం జాతీయ రహదారి కలపడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ఈ రెండు కిలోమీటర్లకు 20 అడుగులకు అయ్యే ప్రభుత్వం నుంచి 20 లక్షలు అవుతుండగా, కోట్ల రఘు కూడా మరో సగం 20 అడుగుల రహదారి విస్తరణకు 20 లక్షలు రహదారి విస్తరణ పనులకు త్యాగం చేయడం ఇరువురు గ్రామాలకు చెందిన వారు పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడా లేని చోట మొత్తం 40 అడుగుల్లో రహదారి విస్తరణ పనులు చేపట్టడం వలన రవాణా సౌలభ్యం మరింత విస్తరించడంతోపాటు ఇరు గ్రామాలకు చెందిన భూములకు కోట్లు పలికి భూ యజమానులు కూడా శ్రీమంతులుగా మారిపోనున్నారని పలువురు.

## పార్వతీపురం నియోజకవర్గ మహానాడును విజయవంతం చేయండి



**పార్వతీపురం, మే 17, సూర్య మేజర్ న్యూస్ :** పార్వతీపురం రాయల్ కన్వెన్షన్ లో రేపు ఉదయం 10 గంటలకు జరగబోయే పార్వతీపురం నియోజకవర్గ మహానాడులో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. ప్రజలందరికీ పండగలు అంటే సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ ఇలా ఎన్నో పండగలు ఉన్నాయని, అయితే మన తెలుగు తమ్ముళ్లకు మహానాడు పెద్ద పండుగ అని, అటువంటి మహానాడు తలపించే విధంగా నియోజకవర్గ మహానాడును ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పండుగను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహానాడులో భవిష్యత్తులో ఎటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామో, పథకాలు ఏ విధంగా అమలు చేస్తున్నామో ఇలా పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఈ మినీ మహానాడులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామాల్లో సమస్యలపై దృష్టి సారించాలి



**నెల్లిమర్ల, మే 17, మేజర్ న్యూస్:** గ్రామాల్లో సమస్యలపై అధికారులు దృష్టిసారించాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పలుశాఖల పనితీరుపై చర్చించారు. గొర్లిపేటలో వీధిలైట్లకు ఎవి స్విచ్ ఏర్పాటు చేయాలని సర్పంచి పరిశినాయుడు కోరారు. అలాగే గరికిపేటలో ఇరిగిపోయిన విద్యుత్ పోల్స్ స్థానంలో కొత్త పోల్స్ ఏర్పాటు చేయాలని సర్పంచి గుంటమాని ఉమా మహేశ్వరరావు చెప్పారు. గుషిణి పొలాలలో విద్యుత్ తీగలు చేతికందేవిధంగా ఉన్నాయని ఈ సమస్యను పలుమార్లు చెప్పినా పరిష్కారం కాలేదని, ఎంపీటీసీ సభ్యులు చనమల్లు స్వాతి ఎఇ దృష్టికి తీసుకెళ్లారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని ఎంపీపీ ఎ ఇకి సూచించారు. పశు సంవర్ధకశాఖపై జరిగిన చర్చలో వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం, బొప్పడాం సర్పంచి అంబళ్ల కిరణ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా గోశాలలు మంజూరు చేయెద్దని వైద్యులకు చెప్పారు. అనంతరం ఉపాధిహామీ పథకం, విద్యాశాఖ, హౌసింగ్ శాఖల పనితీరుపై చర్చించారు. కార్యక్రమంలో తహశీల్దార్ డివి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఫా స్కానర్‌ను ప్రారంభించిన జయకృష్ణ



**పాలకొండ, మే 17, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో టిఫా స్కానర్ ను పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఫా స్కానర్ అందుబాటులో కి రావడం తో సామాన్యులకు ఇబ్బందులు తోలుగుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పీఓ యశ్వంత కుమార్ రెడ్డి, పాలకొండ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ నాగభూషణరావు, వైద్యులు పాల్గున్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం




**నెల్లిమర్ల, మే 17, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని చైర్ పర్సన్ బం గారు సరోజిని అన్నారు. స్వర్ణం ధ్రా-స్వచ్ఛంధ్రాలో భాగంగా ఆమె శనివారం నగం ˇపంచాయతీలో కమిషనర్ తారక్ నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణంధ్రా-స్వచ్ఛంధ్రాలో ర్యాలీలో పాల్గొన్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి మూడో శనివారం మన ఇళ్లు, పని చేసే కార్యాలయాలతో పాటు చుట్టుపక్కల శు భ్రపరచుకోవాలని సూచించారు. స్వచ్ఛంధ్రాలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరించి వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం ద్వారా సంపద సృష్టించడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమా భాస్కర్, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు, నాయకులు బంగారు శంకరరావు, బంగారు భాను ప్రకాష్, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతీపురం ఎమ్మెల్యే పై సమగ్ర విచారణ జరిపించాలి: జెడ్పీ చైర్మన్ మజ్జి



**విజయనగరం బ్యూరో , మే17, మేజర్ న్యూస్ :** మహిళా తహసీల్దార్ కి రాత్రి సమయంలో వాట్సప్ ఫోన్ చేసి బెదిరించిన పార్వతీపురం ఎమ్మెల్యే పై విచారణ జరిపించి, అధికారులకు రక్షణ కల్పించాలని వైసిపి జిల్లా అధ్యక్షులు,జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్వతీపురం ఎమ్మెల్యే తహసీల్దార్ ని దూసించినట్లు మీడియాలో వచ్చిందన్నారు. శుక్రవారం రోజున ఎమ్మెల్యే విలేకర్ల సమావేశం పెట్టీ ఆరోపణలు ధృవికరించరన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులు మీద వేధింపులు జరుగుతున్నాయన్నారు. ఉమ్మడి జిల్లా చరిత్రలో తహసీల్దార్ ఎమ్మెల్యేపై పిర్యాదు చేయడం ఇది తొలిసారన్నారు. మహిళా తహసీల్దార్ కి రాత్రి పది గంటల సమయంలో ఫోన్ చేయాల్సిన పరిస్థితి ఏమిటని, వాట్సప్ కాల్ లో మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. పది గంటలు సమయంలో మాట్లాడటం సరికాదన్నారు. ఎమ్మార్వో రాత పూర్వక పిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంత జరుగుతుంటే అధికారుల మీదకి టిడిపి నాయకులను ఉసిగొల్పడం సరికాదన్నారు. గ్రామాల్లో సమస్యలు వస్తే ఆర్డీఓ, కలెక్టర్ ఉంటారని, వారికి ఫిర్యాదు చేయకుండా, రాత్రి సమయంలో వాట్సప్ ఫోన్ చేసి బూతులు మాట్లాడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే మొదటి నుంచి వివాదాస్పదంగా నిలుస్తున్నారన్నారు. అదే జిల్లాలో ఉన్న మహిళా మంత్రి ఈ అంశంపై స్పందించకపోవడం శోచనీయమన్నారు. ములగ రైతులను ఎమ్మార్వో పది లక్షల అడిగారని చెప్పి మహిళా తహసీల్దార్ ని అవినీతి పరులు గా చిత్రించే ప్రయత్నం ఎమ్మెల్యే చేస్తున్నారన్నారు. డబ్బులు ఇచ్చారని రైతులు చెప్పకపోతే మరి ఎవరు ఎమ్మెల్యేకి డబ్బుకు అడిగినట్లు చెప్పారని ప్రశ్నించారు. ఆయన ఇంతవరకూ ప్రజా జీవితంలో లేకపోవడం వలన ఎవరితో ఎలా వ్యవహరించాలో తెలియని స్థితిలో ఉన్నారన్నారు. అధికారులను భయభ్రాంతులను చేస్తూ రాజ్యంగా బద్దంగా పరిపాలన సాగించకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మహిళా అధికారితో వాట్సప్ కాల్ లో ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. ఆమె మానసిక స్థితి బాగోలేదని వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధికారులు పట్ల ఇలా మాట్లాడే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. మీరు చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడం కోసం అనవసర ఆరోపణలు సరికాదన్నారు. తక్షణమే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారణ జరిపించాలని కోరారు. అధికారులకు భద్రత కల్పించాలని కోరారు. అధికారులు మీద ఒత్తిడి తీసుకోచ్చి,పార్టీలు అంటగట్టడం సరికాదన్నారు. రెవెన్యూ మంత్రి కలుగజేసుకొని విచారణ జరిపి,అధికారులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే ఆలజంగి జోగారావు, కె వి సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంత్, వర్రీ నరసింహమూర్తి, జై హింద్ పాల్గొన్నారు.

## ఉష్ణ తాపం నుంచి ఉపశమనం పొందండి: ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం, మే 17, మేజర్ న్యూస్ :** వడగాల్పులకు ఎండ తీవ్రత పెరుగుతున్నాయని, ఈ ఉష్ణతాపం నుంచి ప్రజలు ఉపశమనం పొందాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని, అధిక ఎండ వల్ల వచ్చే సమస్యను అరికట్టుకోవాలన్నారు. కరువు, వరదలు లాంటి విపత్తుల నుంచి కాపాడుకుందాం అని, సౌర శక్తి లాంటి పునరుత్పాదక విద్యుత్ని ప్రోత్సహిద్దాం అని, చల్లదనాన్ని ఇచ్చే చెరువులు, కుంటలు వంటివి మళ్లీ పునర్ నిర్మించుకుందామని అన్నారు. అలాగే ప్లాస్టిక్ ను నివారించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ప్లాస్టిక్ రహిత పార్వతీపురాన్ని తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఉద్దేశంతో ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నివారించడానికి సహాయ సహకారాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వ్ బొడ్డు పైడిరాజు,మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్ర విశేషాలపై అవగాహన



**రామభద్రపురం, మే 17, మేజర్ న్యూస్:** స్థానిక శాఖా గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులలో శనివారం విజ్ఞాన శాస్త్ర విశేషాలపై అవగాహన కల్పించి నట్లు లైబ్రేరియన్ సత్యవాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా విద్యార్థినీ విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి లైబ్రేరియన్ విద్యార్థులకు మానవ శరీరంలోని వివిధ భాగాలు,వాటి పని తీరు గురించి, సైన్స్ లో గమ్మత్తులు గురించి వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థుల మెదడుకు పదును పెట్టే కారమ్స్,లూడో,వైకుంఠ పాళీ వంటి ఆటలను ఆడించి అలరించారు

## ప్రతీ కుటుంబం సహకారం తోనే స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర సాధ్యం



**సీతంపేట మే 17 మేజర్ న్యూస్:** సీతంపేట గ్రామపంచాయతీ లో మండల ప్రత్యేక అధికారి ఐటిడిఏ ఏ పిఓ చిన్న బాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఆదేశానుసారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో అన్ని మండల స్థాయి అధికారులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది సర్పంచ్ ఆరిక కళావతి మరియు ప్రజలు భాగస్వామ్యంతో శనివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. బస్టాండ్ ఆవరేరణలో మానవహారం కూడా నిర్వహించడం జరిగిందిసదర కార్యక్రమంలో ఎండను, వేడిని తట్టుకోవడం పై పంచాయతీ కార్యదర్శి రామ కృష్ణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ పీఓ చిన్నబాబు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర విజయ వంతం కావాలంటే ప్రతీ కుటుంబం భాస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఎంపిడీ ఓ బిబి మిశ్రా మాటలుడుతూ రోడ్ల పై చెత్తా చెదారం వేయకుండా తడి, పొడి చెత్త వేర్వేరు గా వేసి స్వచ్ఛ ఆంధ్ర కు సహకరించాలని హితవు పలికారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం వారి ఆధ్వర్యంలో ఆశ్రమం పాఠశాల బాలురు మరియు బాలికలు సామాజిక మరుగుదొడ్ల భవనాలకు ఏపీవో చిన్నబాబు ద్వారా శంకుస్థాపన చేయడం జరిగింది సదురు కార్యక్రమంలో ఎంపీడీఓ మిశ్రా డి ద్యూటీ ఎంపీడీఓ ఇంచార్జి బి. రామకృష్ణ గారు, ఏటిడబ్ల్యూ ఓ మంగవేణి, విద్యాశాఖ సిబ్బంది, ఐ సి డి ఎస్ సీడిపి ఓ రంగ లక్ష్మి, సిబ్బంది, హెల్త్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**నెల్లిమర్ల, మే 17, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శి లెంక తౌడు అన్నారు. మండలంలోని కొండ గుంపాంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యదర్శి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద వైద్య శిబిరం, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు మొక్కలు నాటారు. అలాగే గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి అప్పన్న, వైస్ సర్పంచి మీసాల ఆదినారాయణ, నాయకులు పతివాడ గోపి, పతివాడ పోతునాయుడు, పతివాడ శంకరరావు, పతివాడ సత్యనారాయణ సచివాలయ సిబ్బంది, ఆశలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**నెల్లిమర్ల, మే 17, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శి లెంక తౌడు అన్నారు. మండలంలోని కొండగుంపాంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద వైద్య శిబిరం, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు మొక్కలు నాటారు. అలాగే గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి అప్పన్న, వైస్ సర్పంచి మీసాల ఆదినారాయణ, నాయకులు పతివాడ గోపి, పతివాడ పోతునాయుడు, పతివాడ శంకరరావు, పతివాడ సత్యనారాయణ సచివాలయ సిబ్బంది, ఆశలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## జూన్ 5న ముఖ్యమంత్రిని కలవనున్న ఉద్యోగులు



**పూసపాటిరేగ, మే 17, మేజర్ న్యూస్:** ఉద్యోగుల డిమాండ్ల సాధన పై అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళిక పై భాగాపురం మూడు మండలాల యూనిట్ ఉద్యోగులు పూసపాటి రేగ పిహెచ్సిలో శనివారం సమావేశం అయ్యారు. ప్రభుత్వం నుంచి అపరస్కృతంగా ఉన్న డి ఎ, ఐ ఆర్ వంటి అంశాలు పెండింగ్లో ఉన్నందున వీటి సాధన దిశగా ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం రాష్ట్ర స్థాయిలో జూన్ 5న జరగనున్నడంతో ఈ సమావేశానికి ఉద్యోగులంతా తరలి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చలు జరిపి సానుకూలంగా స్పందిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శంకర్రావు, ఉమామహేశ్వరరావు, వైద్యాధికారి రాజేష్ వర్మ, పివి రమణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రక్త దాతలు సమాజానికి ఆదర్శం



**బొబ్బిలి, మే 17: మేజర్ న్యూస్:** రక్త దాతలే సమాజానికి ఆదర్శనీయులని వారే సమాజంలో నిజ హీరోలని బొబ్బిలి ఎక్సైజ్ సి ఐ చిన్నం నాయుడు అన్నారు. శనివారం కోమటిపల్లి తాంధ్రపాపారాయ ఇంజనీరింగ్ ప్రాంగణంలో ఉన్న మిలినియం సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సంస్థలో ఇండియన్ రెడ్ క్రాస్ లైఫ్ మెంబెర్, కారుణ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జె సి రాజు ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎన్ అర్ ఐ హాస్పిటల్ సి ఇ ఓ సిందిరి శ్రీనివాసన్, ఎక్సైజ్ సి ఐ చిన్నంనాయుడులు ముఖ్య అధితులుగా విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది విద్యార్థుల నుండి 31 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ నేపథ్యంలో సి ఈ ఓ శ్రీనివాసన్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రోస్ ప్రపంచస్థాయిలో మానవీయత ను వ్యాప్తి చేస్తున్న సంస్థని అన్నారు. రక్త దాన సేవల ద్వారా మానవత్వాన్ని పంచుతూ అనేక మంది ప్రాణాలను కాపాడుతున్న సంస్థని అన్నారు. రక్తదానం చేసిన దాతలకు కారుణ్య చైర్మన్ జె సి రాజు సర్టిఫికెట్స్, పండ్లు ను అందించారు. కార్యక్రమంలో మిలీనియం సంస్థ మేనేజర్ తారక్ రాజేష్, విజయనగరం రెడ్ క్రాస్ సంస్థ పి అర్ ఓ రాము, రెడ్ క్రాస్ సంస్థ లైఫ్ మెంబెర్స్ శంకర రావు, కృష్ణ మోహన్, కరుణ కుమార్, ప్రసాద్,సిబ్బంది పాల్గొని రక్త దానం శిబిరాన్ని విజయవంతం చేశారు.

## తిరంగా ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి






**గుమ్మలక్ష్మీపురం, 17 మేజర్ న్యూస్:** ఉగ్రవాదులను తుద ముట్టించిన భారతదేశ సైనికుల పోరాటం ఎనలేనిదని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో శనివారం తిరంగా ర్యాలీని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సాయిబాబా టెంపుల్ నుండి రావాడ జంక్షన్ వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉగ్రవాదులు భారతదేశంపై కన్నెత్తి చూడకుండా రక్షణ దళాలు పోరాడాయని అన్నారు. భారతదేశంపై దాడులు జరిగితే ఎటువంటి బుద్ధి చెప్పాలో భారత్ సైనికులు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి చాటి చెప్పడం గర్వంగా ఉందన్నారు. మహిళల సింధూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సింధూర్ చెప్పిందని, భారత్ పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని అన్నారు. ఉగ్రవాదంపై పోరులో రక్షణ దళాల పోరాటానికి సెల్యూట్ చేస్తున్నామన్నారు. ఈ తిరంగా ర్యాలీకి వచ్చిన ప్రతి ఒక్కరు చేతిలో జాతీయ జెండా పట్టుకుని వందేమాతరం, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, నియోజవర్గ స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు, యువత, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఐటీడీఏ పీవో





**సీతంపేట, మే 17, మేజర్ న్యూస్:** మన చుట్టూ ఉండే పరిస రాలు పరిశుభ్రంగా ఉండాలని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సీతంపేట ఐటిడిఏలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను పీవోతో పాటు అధికారులు శుభ్రం చేశారు. అదే విధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుతామని ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చినబాబు, ఏవో వి.సునీల్, పీహెచ్ వో వెంకట గణేష్, ఉపాధిహామీ ఏపీడీ శ్రీహరిరావు, అకౌంట్స్ ఆఫీసర్ విజయరాణి, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చు

### జిల్లా ప్రత్యేక అధికారి డా.నారాయణ భరత్ గుప్తా





**పార్వతీపురం, మే 17, మేజర్ న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని, అందుకోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా వేతనదారులు తమ గ్రామం లోనే పనులను చేసుకొని వేతనాన్ని పొందవచ్చని, పనుల కొరకు ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన అవసరం ఉండబోదని ఉద్బోధించారు. శనివారం ఉదయం పార్వతీపురం మండలం లక్ష్మీనారాయణపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామాలకు కావలసిన రహదారులు, కాలువలు, చెరువుల పూడికతీత, భూమి చదును పనులు, ఇంకుడు గుంతలు, ఫారంపాండ్ల నిర్మాణం, నీటి కుంటల నిర్మాణం వంటివి చేపట్టుకోవచ్చని తెలిపారు. వీటితో పాటు పర్యావరణ పనులు, మౌలిక వసతుల అభివృద్ధి, జలవనరుల నిర్వహణ, వ్యవసాయ పనులు, ఇతర పనులను కూడా నిర్వహించుకోవచ్చని ఆయన గుర్తుచేసారు. ఈ విధమైన పనులను చేపట్టడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడమే కాకుండా పేదల జీవనోపాధి మెరుగుపడేందుకు సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఉపాధి వేతనదారుల కొరకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సందర్శించి వేతనదారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేసారు. అక్కడే ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి బీపీ, షుగర్ వంటి పరీక్షలను వేతనదారులకు చేయించి స్వయంగా పరిశీలిందారు. ఈ పర్యటన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో స్త్రీ,పురుషులు సమానమే





**పార్వతీపురం, మే 17, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు జరిపిన పిదప వివరాలు వెల్లడించడం చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.భాస్కర రావు తెలిపారు. అటువంటి స్కానింగ్ సెంటర్లపై, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సెంటర్ల లైసెన్సులను రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. గర్భస్థ శిశు స్థితిగతులు, సమస్యలు తెలుసుకునేందుకే స్కానింగులు చేయాలే తప్పా, వీటిని ఆసరాగా తీసుకుని గర్భస్థ శిశు వివరాలు వెల్లడించడం నేరమన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ (పి.సి.పి.ఎన్.డి.టి) చట్టం అమలుపై జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం డీఎంహెచ్ఓ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశమందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 44 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ప్రతి స్కానింగ్ సెంటరులో సి.సి కెమెరాల ఏర్పాటుచేయడంతో పాటు ఆయా కేంద్రాలపై ప్రోగ్రాం అధికారుల ద్వారా ఎప్పటికపుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇకపై ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే అబార్షన్ల వివరాలతో పాటు అందుకు తగిన కారణాలను తమకు సమర్పించాలని స్పష్టం చేశారు. సమాజంలో బాల బాలికలిద్దరూ సమానమేనని, స్త్రీల పట్ల వివక్ష ఉండరాదని వివరించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమనే విషయాన్ని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని, బాలికల పట్ల వివక్ష లేకుండా సమాజంలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా జూనియర్ కళాశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఆడపిల్లల పట్ల అవగాహన పెరిగిందని, అది మరింత పెరగడం మంచి శుభ పరిణామమని, ఆ విధంగా అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులు సూచించిన సలహాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్తులో మరింత పటిష్టంగా చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. కె.వి.ఎస్.పద్మావతి, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు, డిఐఓ డా. ఎం.నారాయణ, డీజీఓ డా. సీహెచ్.కమలకుమారి, చిన్న పిల్లల వైద్యులు డా. వి.శ్రీధర్, రేడియోలజిస్ట్ డా. ఎం.జయరాం, సామాజిక కార్యకర్త శ్రీహరి, ఇతర వైద్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం మే 17, మేజర్ న్యూస్:** కురుపాం మండలం, బియ్యల వలస పంచాయతీ, మూలి గూడ జంక్షన్ లో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, వేసవి తాపంతో ప్రజలు దాహాన్ని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడం వలన ఇటువైపుగా వచ్చే ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే.ఉమామహేశ్వరి, సర్పంచ్, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సిందూర్ తీరంగా యాత్ర



**కురుపాం, మే 17, మేజర్ న్యూస్ :** కురుపాం మండల కేంద్రం లో సాయిబాబా గుడి నుంచి మండల టిడిపి కార్యాలయం వరకు శనివారం ఆపరేషన్ సింధూర్ తీరంగా యాత్ర ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మన దేశ భద్రత కోసం సైనికులకు అండగా 'మేము సైతం జై జవాన్, భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు తో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశానికి సంబంధించి కొంతమంది ఆడవాళ్ళ నుదుటన ఉన్న బొట్టును చెరిపేసి న పాకిస్థాన్ వాళ్లకు బుద్దివచ్చే విధంగా సిందూర్ ఆపరేషన్ తో మన దేశ ఆడ బిడ్డల్చే యుద్ధం చేసి పాకిస్థాన్ కి తిప్పికొట్టాం ఎంతో గర్వకారణం అని మనందరం దేశంకోసం పోరాడాలని జై జవాన్ జైహింద్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రంజిత్, రామకృష్ణ,కళావతి, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఉల్లిభద్రలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**గరుగుబిల్లి, మే 17, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామం లో శనివారం ఐ సి డి ఎస్ ఆధ్వర్యం లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమమును నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఉల్లిభద్ర బస్ స్టాప్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రము నుంచి పలువురికి త్రాగునీటిని అందజేశా రు.అనంతరం ఐసిడిఎస్ సూపర్వై జర్ రౌతు లక్ష్మీ మాట్లాడుతూ బీట్ ది హిట్ నినాదంతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును నిర్వహిం చడం జరిగిందని పేర్కొన్నారు.వేసవి ఉష్ణోగ్రతల నుంచి ప్రతి ఒక్కరూ రక్షణ పొందేందుకు అవసరమైన చర్యలు అవసరమైన చర్యలు తీసు కోవాలని కోరారు.వేసవి నుండి రక్షణ పొందే మార్గాలను అనుసరించాలని సూపర్వైజర్ లక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు, అంగన్వాడి వర్కర్లు పాల్గొ న్నారు.

## మొక్కలు నాటిన సర్పంచ్



**లక్కవరపుకోట, మే 17, మేజర్ న్యూస్ :** లకవరపుకోట మేజర్ పంచాయతీ లో ప్రతి మూడవ శనివారం లో భాగంగా అన్ని ప్రభుత్వ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహించే స్వర్ణంద్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం ఎల్ కోట గ్రామ పంచాయతీ కార్యదర్శి జానకి స్వరూప ఆధ్వర్యములో నిర్వహించగా సర్పంచ్ కేర్రు పార్వతి వార్డ్ మెంబర్స్ పాల్గొని పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేశారు మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి భాద్యత అని ఆరోగ్యకరమైన భవిష్యత్తు కావాలంటే పర్యా వరణ పరిరక్షణ కై మొక్కలు నాటడం పరిసరాల పరిశుభ్రత వ్యక్తి గత పరిశుభ్రత ముఖ్యం గా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్ వై సర్ భాగ్య లక్ష్మి వార్డ్ మెంబర్ కొత్యాడ శ్రీను సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ సత్యవేణి ఫిషరీస్ అసిస్టెంట్ విజయ అంగన్వాడీసిబ్బంది ఆశ వర్కర్ లు పాల్గొన్నారు జమ్మదేవీపేట మహాత్మా జ్యోతి బా పూలె పాఠశాలలో కూడా స్వచంద్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు

## ప్రజలు ఎండల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**పాలకొండ, మే 17, మేజర్ న్యూస్:** ప్రతి నెల మూడవ శనివారము "స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర" కార్యక్రమాన్ని ప్రతి నగరంలోను ప్రతి పట్టణంలోను నిర్వహించవలసినదిగా ప్రభుత్వము వారు ఇచ్చిన ఆదేశముల ప్రాప్తికి పాలకొండ నగర పంచాయితీ పరిధిలో నేటి కార్యక్రమము మే నెల మూడవ శనివారమునకు సంబందించి ప్రకటించిన థీమ్ 'BEAT THE HEAT' అనే కార్యక్రమములో భాగముగా నగర పంచాయితీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, తదుపరి స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. మరియు మునిసిపల్ కమీషనరు జె.వి.రతన్ రాజు కార్యక్రమమును ఉద్దేశించి ఎండలు బాగా పెరిగినందువలన ప్రజలు జాగ్రత్తలు తీసుకొనవలెనని తెలియజేసి ఉన్నారు. నగర పంచాయితీ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్దకు వెళ్ళి ప్రజలు ఎండబారిన పడకుండా తరచుగా మజ్జిగ, మంచినీరు, ఓ.ఆర్.యస్. మొదలగునవి తీసుకొనవలెనన్నారు. ప్రజలకు అందుబాటులో మంచి నీరు త్రాగుటకు చలి వేంద్రములు పట్టణంలో ప్రధాన ప్రాంతాల్లో ఏర్పాటు చేయడమైనదన్నారు. పట్టణ పరిధిలో గల కొన్ని ఆవులకు నీటిని తాగించారు. ఈ వేసవిలో పక్షులకు నీటిని అందించాలన్నారు. సదరు కార్యక్రమములో సచివాలయ శానిటరీ సెక్రెటరీలు, శానిటరీ మేస్త్రిలు, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర'లో భాగస్వాములు కావాలి



**పాచిపెంట, మే 17, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల ప్రత్యేక అధికారి రాధా కృష్ణ సూచించారు. మండల కేంద్రంలో 3వ శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక దళిత వాడ నుండి గ్రామం వరకు ర్యాలీ నిర్వహించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల ప్రభుత్వ ఉద్యోగుల చే స్వచ్ఛత హీ సేవ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయ పరిసరాలు మరియు ప్రజలు నివసిస్తున్న పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా రూపొందించుకోవాలని తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా బీట్ ద హిట్ అధిక ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం కార్యక్రమం పై ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని తెలిపారు. అలాగే మొక్కలు నాటడం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం పశువుల కొరకు నీటి కుంటలు ఏర్పాటు చేయడం అంటే అంశాలపై సంబంధిత శాఖ అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ, మండల వ్యవసాయ శాఖ, ఐసీడీఎస్, ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు పలు సంబంధిత శాఖ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది తెలిపారు.

## వీఆర్వోలతో సమీక్షా సమావేశం




**బాడంగి, మే 17, మేజర్ న్యూస్:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల తహసీల్దార్ కె. సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి సి ఆర్ సి కార్డుల పంపిణీ మరియు అర్హత ప్రక్రియ,పునః సర్వే కు సంబంధించిన పురోగతి, సమస్యలు, పరిష్కారాలు ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెంబర్ 30 & 23 లో పేర్కొన్న మార్గదర్శకాలు పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులు పరిష్కారం మరియు రెవెన్యూ శాఖలో నిర్వహణతో కూడిన అన్ని అంశాలు,ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ ల ప్రక్రియ ప్రత్యేకంగా హౌసింగ్ లబ్ధిదారుల కోసం సమీక్ష సమావేశంలో నిర్వహించారుఈ సమావేశానికి హెచ్ డి టి ధనం వ్యవసాయ విభాగాధికారి కె శిరీష, హౌసింగ్ డెవలప్మెంట్ టీం , రెవెన్యూ సబ్ డివిజన్ టీం , మండలం మరియు గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నా ఈ సమీక్ష సమావేశంలో తహసీల్దార్ కె. సుధాకర్ ప్రతి అంశాన్ని వివరంగా సమీక్షించి, త్వరితగతిన ప్రజలకు సేవలు అందేలా వీఆర్వోలు బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల అమలులో నిబద్ధతతో వ్యవహరించాలన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణను వినియోగించుకోవాలి



**గరుగుబిల్లి, మే 17, మేజర్ న్యూస్:** శ్రీటెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్య క్రమమును వినియోగించు కోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రమును శనివారం ఎంపీడీవో పైడితల్లి పరిశీలించారు. ఈసందర్భంగా కుట్టు శిక్షణను నేర్చుకుంటున్న పలువురు మహిళల ను ప్రస్తుతం ఇస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీ డీవో పైడితల్లి కుట్టు శిక్షణ కార్యక్ర మంకు సంబంధించి ప్రభుత్వ నిబం ధనల మేరకు 75 శాతం ఎఫ్ ఆర్ ఎస్ దాటి ఉంటేనే కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం టైలరింగ్ ను నేర్చుకుంటు న్న మహిళలు విధిగా 90 రోజులు పాటు శిక్షణ తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.శిక్షణ పూర్తయిన అనం తరం టైల రింగ్ ద్వారా జీవనం సాగి స్తూ మరి కొంత మందికి టైలరింగ్ ను నేర్పించాలని కోరారు.ఈపరిశీలన లో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది బెంకిలి శ్రీనివాసరావు,గుంట్రెడ్డి క్రిష్ణ ప్రసాద్, కుట్టు శిక్షణ కేంద్రం నిర్వా హకురాలు పెద్దింటి ప్రసన్నకుమారి, తదితరులు ఉన్నారు.

## వేసవి ఉష్ణోగ్రత నుంచి రక్షణ పొందేందుకు చర్యలు చేపట్టాలి



**గరుగుబిల్లి,మే 17,మేజర్ న్యూస్:** వేసవి ఉష్ణోగ్రతల నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు శనివారం బీట్ ది హిట్ నినా దంతో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామం లో నిర్వహించిన భారీ ర్యాలీలో మండల ప్రత్యేక అధికారితో పాటు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, మండల ఇన్చార్జి ఈ ఓ పి ఆర్ డి చింతల వెంకటకురిమి నాయుడు తదితరులు పాల్గొన్నా రు.ఈసందర్భంగా గ్రామంలో ఏర్పా టు చేసిన చలివేంద్రం ద్వారా మంచి నీటితో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అధికారులు అందజేశారు.అనంత రం జరిగిన సమావేశంలో ప్రత్యేక అధికారి ప్రభాకరరావు మాట్లాడుతూ ఇంటి పైకప్పులపై కోల్డ్ రూప్ వంటి వాటిని వేసుకోవడం ద్వారా వేడి నుంచి రక్షణ పొందవచ్చుని తెలిపా రు.గ్రామాల్లో బహిరంగ మల విసర్జన కు స్వస్తి పలికి ప్రతి ఒక్కరూ మరుగు దొడ్లను వినియోగించుకోవాలని కోరారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు. మండల ఈ ఓ పి ఆర్ డి చింతల వెంకటకురిమినాయుడు మాట్లాడు తూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమములో ప్రతి ఒక్కరూ భాగస్వా ములై స్వచ్ఛత దిశగా అడుగులు వేయాలని కోరారు.ఈకార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరంలో ప్రత్యేక కార్యక్రమాలు



**గరుగుబిల్లి, మే 17, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు శాఖా గ్రంథాలయంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర, కార్యక్రమంతో పాటు పలు కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధముగా విద్యార్థులకు కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్ ,ఇంగ్లీష్ గ్రామర్ , తెలుగు గ్రామర్,క్విజ్ పోటీలు, నిర్వహించారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరంను రాష్ట్ర పౌర గ్రంథా లయ శాఖ సంచాలకులు ఎ కృష్ణ మోహన్ ఉత్తర్వులు మేరకు, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మీ ఆదేశాలు మేరకు మండల కేంద్రం లోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హించడం జరుగుతోందని శాఖా గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంకు మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు చెంది న విద్యార్థులతో పాటు, జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొంటున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నుంచి జూన్ ఆరవ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరమును గ్రంథాలయంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తక పఠనం, పుస్తక సమీక్ష ,ఆటల పోటీలు తదితర కార్యక్రమాలను ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈమేరకు వేసవి శిక్షణ శిబిరమును విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని శాఖా గ్రంథా లయం నిర్వాహకులు మధుసూదన రావు కోరారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి: అప్పారావు



**మక్కువ, మే 17,(మేజర్ న్యూస్):** ఉన్నత చదువుల కోసం స్టడీ లీవ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు మరల వారు విధుల్లో చేరేవరకు పనిచేసే స్థానం వారికే కేటాయించాలని పి ఆర్ టి యు మక్కువ మండల శాఖ అధ్యక్షులు చింతాడ అప్పారావు డిమాండ్ చేస్తు న్నారు. శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లా డుతూ...ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు పాటు ఉన్నత చదువులు చదువుకొనే అవకాశం ఉంది. అలా స్టడీ లీవ్ లో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన పని చేసే ప్రదేశాన్ని బదలీల సమయంలో విద్యాశాఖ అధికారులు ఖాళీలు చూపిస్తున్నారు. స్టడీ లీవ్ లో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించిన పని చేసే ప్రదేశాలు ఖాళీలు చూపించడం భావ్యం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అవలంబిస్తున్న ఈ విధమైన చర్యలతో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖా అధికారులు న్యాయపరమైన ఆలోచన చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరుతున్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత విద్య కోసం స్టడీ లీవ్ ఆన్ డ్యూటీ పై వెళ్ళడానికి పూర్తి వేతనం తో కూడిన సెలవును పొందడానికి చట్టం వెసులుబాటు కల్పించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు జీవో ఎంఎస్ నెంబర్ 342 ద్వారా ఎస్సి ఎస్టి ఉపాధ్యాయులకు సంక్రమించిన హక్కులకు తూట్లు పొడిచి , ఉన్నత చదువులు నిమిత్తం సెలవలపై వెళ్లిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల పనిచేసే ప్రదేశాన్ని ఖాళీగా చూపించడం మానుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అలా సెలవులపై వెళ్లిన ఉపాధ్యాయులు మరలా వారు విధుల్లో చేరేంతవరకు వారు పని చేసే ప్రదేశాన్ని అలాగే ఉంచాలని పి ఆర్ టి యు మక్కువ మండల శాఖ అధ్యక్షులు చింపాడ అప్పారావు విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు. పాఠశాల విద్యాశాఖ ఈ విషయంలో జోక్యం తీసుకొని సెలవుల్లో ఉన్న ఉపాధ్యాయుల స్థానాలను బదిలీ చట్టం ద్వారా వెసులుబాటు కల్పించి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు ఈ విషయాన్ని పరిగణన లోకి తీసుకొని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా పిఆర్టియు అధ్యక్షులు కోరుతున్నారు.

## దుర్గంధమయంగా అంతర్జాతీయ కూరగాయల మార్కెట్



**రామభద్రపురం, మే 17: మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మార్కెట్ గా గుర్తింపు,లక్షల్లో ఆదాయం వస్తున్న సౌకర్యాల లేమితో రైతన్నలు,వ్యాపారులు స్థానిక మార్కెట్లో అవస్థలు పడుతూ క్రయ విక్రయాలు చేసుకొనే దుస్థితి కనిపిస్తుంది. ఇటీవల పంచాయతీ అధికార యంత్రాంగం లక్షల్లో మార్కెట్ అభివృద్ధికి కంకణం కట్టుకుని సీసీ రోడ్లు నిర్మించి తాత్కాలిక షెడ్లు ఏర్పాటు చేశారు. గతంలో రోడ్లు లేక వర్షాలలో బురదమయం మధ్య వ్యాపార లావాదేవీలు జరుపుకునేవారు. సీసీ రోడ్లు ఏర్పాటుచేయడంతో ఆ బాధలు తప్పినా రోడ్లు నిర్మించి మురుగునీరు పోయే ఏర్పాట్లు చేయక పోవడంతో ఎక్కడి కక్కడే మురుగునీరు నిల్వ అయ్యి,దీనికి తోడు కాయ గూర వ్యర్థాలు తోడయ్యి మార్కెట్ అంతా దుర్గంధమ యం అయ్యింది. మార్కెట్లో ముక్కు మూసుకొని వ్యాపారాలు చేసుకునే దుస్థితి వచ్చింది. తాత్కాలిక షెడ్లు చుట్టూ నీరు చేరడంతో ఎండకు మాడుతూ రోడ్డు మీదే కూరగాయల క్రయవిక్రయాలు చేసుకొనే పరిస్థితి దాపురించిందని రైతులు,వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారయంత్రాంగం స్పందించి మురుగు నీరు పోయే ఏర్పాట్లు చేస్తూ వ్యర్థాలు అందరూ ఒకే చోట చేర్చి ఎప్పటికప్పుడు వాటిని శివారు ప్రాంతాలకి లేదా చెత్త సంపద కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

## డీఎస్సీ నుండి గిరిజన ప్రాంత పోస్టులు మినహాయించి ఐటీడీఏ ద్వారా గిరిజన ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 17 (మేజర్ న్యూస్):** డీఎస్సీ నుండి గిరిజన ప్రాంత పోస్టులను మినహాయించి ఐటీడీఏల ద్వారా డీఎస్సీలను నిర్వహించాలని ఏజేఏసి మన్యం జిల్లా కమిటీ పిలుపునిచ్చారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఎజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐటీడీఏ ఎదుట ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ సమితి (ఏజేఏసీ) పార్వతిపురం మన్యం జిల్లా తరఫున శనివారం రిలే నిరాహార దీక్ష 3 వ రోజు కొనసాగించారు. ఈ నిరాహార దీక్షలో ఇటీవల డీఎస్సీ 2025 మెగా డీఎస్సీలో 881గిరిజన ప్రాంత పోస్టులు కలిపిన నేపథ్యంలో ఆ పోస్టులును మినహాయింపు చేసి ఐటీడీఏ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసిల తోనే నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి (టిఏసి) తక్షణమే ఏర్పాటు చేసి రద్దయిన జీవో నెంబర్ మూడు స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చి గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకు వచ్చే విధమైన చట్టం తీసుకువస్తామన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని, ఈ రిలే నిరాహార దీక్ష సందర్భంగా కోరారు. లేనిపక్షంలో ఈ పోరాటం మరింత ఉధృతంగా చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ చైర్మన్ కొండగొర్రి ధర్మారావు, ఆరిక నీలకంఠం, సెక్రెటరీ కె. జయన్న , వైస్ చైర్మన్ లు డి సీతారాం, రామకృష్ణ, చంద్రశేఖర్, మల్లయ్య, గిరిధర్, సాయిబాబు,ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు టి. సత్యనారాయణ, వై.సూర్యనారాయణ, డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బీట్ ది హీట్ కార్యక్రమం




**బొబ్బిలి, మే 17: మేజర్ న్యూస్:** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించవలసిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "బీట్ ద హీట్" కార్యక్రమం చర్చ్ సెంటర్ వద్ద నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత కొరకు మరియు పర్యావరణ పరిరక్షణ నిమిత్తం, మరియు పచ్చదనం పెంపొందించుటకు తోడ్పడుతుందని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. అలాగే గ్రీన్ ఎనర్జీ పై అవగాహన కల్పించే విధంగా వార్డు కౌన్సిలర్లు, పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయాల సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయడం జరిగింది. తదుపరి చర్చి సెంటర్ వద్ద, దాడి తల్లి గుడి వద్ద మరియు పెట్రోల్ బంకు వద్ద ప్రయాణికులకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించే విధంగా "షేడ్ నెట్" లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్ లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతో వేసవి తాపం నుంచి రక్షణ



**రామభద్రపురం, మే 17: మేజర్ న్యూస్:** మండలంలో స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర కార్య క్రమాల్లో బాగంగా శనివారం గ్రామపంచాయతీ,ఎంపీపీ స్కూల్లో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, ఎంపీడీవో రత్నం ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మొక్కల పెంపకం, సంరక్షణ ద్వారా వేసవి తాపం నుంచి రక్షణ పొందవచ్చునని రత్నం తెలిపారు. ప్రతీ ఒక్కరూ పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. అనంతరం వృద్ధులకు వేసవి ఉష్ణోగ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. 3 రోడ్ల కూడలి వద్ద మానవహారం నిర్వహించి స్వర్ణాంధ్ర నియమాలకు అనుగుణంగా స్వచ్ఛ కార్యక్రమానికి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పార్వతీపురం,మే17, సూర్య మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ ఏ డి చింత రమణ, రామారావు పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణంధ్ర కార్యక్రమం లో బాగంగా విద్యుత్ కార్యాలయం లో విద్యుత్ శాఖ ఏ ఈ దివ్య, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలు ను తొలగించి కార్యాలయం చుట్టూ క్లీన్ గా తుడిపించారు. అవసరమైన చోట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి వేడి నుండి ఉపశమనం పొందే మార్గాలను పాటించడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునిస్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా అక్కడ అక్కడ ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను,నీడ కోసం వేసిన టెంట్ లు వేసుకుని వేసవి తప్పన్ని తగ్గించుకోవాలన్నారు. వృత్తిరీత్యా బాహ్య ఉష్ణోగ్రతల్లో పని చేసేవారు వేసవి వేడి నుండి ఉపశమనం పొందాల్సిన ఆవశ్యకత ఉంటుందని అందుకు మనకు అందుబాటులో ఉన్న సులభ పద్ధతులను పాటించి ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త పడవచ్చు అన్నారు. తేలిక పాటి వదులు దుస్తులు ధరించాలని,గొడుగు,టోపీ ఉపయోగించాలని,నీడన సేద తీరాలని,అవసరమైన నీరు,మజ్జిగ,నిమ్మ రసం వంటి ద్రావణాలు ఎక్కువ సార్లు తీసుకోవాలన్నారు. అనంతరం వారికి అక్కడ తయారుచేసిన ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. కార్యాలయం లో చలివేంద్రాలు ఉండేలా చూసుకోవాలని, విద్యుత్ సిబ్బందికి సూచించారు. అందించే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కేంద్రాలవిద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, లైన్ మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్ లు, హెల్పర్స్ పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ చిట్టీ పైడితల్లమ్మ ఉత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న శెట్టి చిరంజీవి



**అచ్చుతాపురం, మే 17, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం దూపుత్రురు గ్రామంలో విలిసియున్న శ్రీ శ్రీ చిట్టీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకోవడానికి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ సంవత్సరం కూడా ఈ నెల 20వ తేదీ మంగళవారం మహోత్సవం ఘనతతో నిర్వహించేందుకు గ్రామస్థులు, పెద్ద ఎత్తున సన్నద్ధమవుతున్నారు. ఈ పండుగను పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మహిళల రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు అలాగే నాలుగు ఎకరాలు స్థలంలో జబర్దస్త్ వారిచే భారీ స్థాయిలో డాన్స్ బేబీ డాన్స్ నిర్వహిస్తున్నామని శెట్టి చిరంజీవి తెలిపారు. మంగళవారం ఉదయం ఉదయం నుంచే అమ్మవారికి ధూప, దీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. అలాగే వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆలయం వద్ద అన్ని సౌకర్యాలు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు దేశం చెట్టి పైడినాయుడు తెలిపారు. ఈ ఉత్సవం భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి, గ్రామ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. కార్యక్రమంలో పి ఏ సి ఎస్, మాజీ బ్యాంక్ చైర్మన్ శెట్టి నాగేశ్వరరావు, ప్రగడ ప్రకాష్, ప్రగడ సత్యనారాయణ, దేశం చెట్టి పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు. దుప్పిటూరు గ్రామం ఈ పండుగ వేళ ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగిపోతోంది. భక్తుల రాకతో ఆలయం పరిసరాలు సందడిగా మారుతున్నాయి. సాంప్రదాయాలను పాటిస్తూ గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొంటుండటంతో ఈ ఉత్సవం మరింత వైభవంగా జరగనుందని నిర్వాహకులు చెప్పారు.

## గ్రంధాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా కరాటే పై అవగాహన



**అచ్చుతాపురం, మే 17, మేజర్‌న్యూస్:** శనివారం అచ్యుతాపురం శాఖ గ్రంధాలయంలో ఓరియంటేషన్ ప్రోగ్రాం లో భాగంగా విజ్ఞాన వేసవి శిబిరాలలో పాల్గొన్న విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ గా విచ్చేసిన శ్రీ జి సన్యాసినాయుడు ఎం ఎస్ సి విద్యార్థి .ఆయన విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తూ వాటిలో ఉన్న కొన్ని మెలకువలను చెప్పడం జరిగింది ఈ కరాటే ఎలా చేయాలి ఏ ఏ విధంగా చేయాలో ఆయన వివరించారు ఈ కరాటే శిక్షణ చాలా ప్రమాదకరమైనది హ్యాండిల్ అండ్ లెగ్స్ తో ఒకరికి ఒకరు యాంగిల్ చూసుకుంటూ ఈ కరాటే చేయాలి లేని పక్షంలో విపరీతమైన ప్రమాదాలకు గురి కావచ్చు నుఅని ఆయన అన్నారు ప్రతి ఒక్కరు కూడా దుడికి పడకుండా సామ్యరసంగా ఈ కరాటే చేయాలి ఈ కరాటే నుంచి బాక్సింగ్ పోటీల్లో కూడా పాల్గొనే అవకాశాలు కూడా రావచ్చు అప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఏ పోటీ కార్యక్రమంలో కైనా అవలీలగా వెళ్లి పాల్గొనవచ్చు ఇటువంటి కరాటే శిక్షణలో గర్ల్స్ కూడా పాల్గొనవచ్చును అనంతరం వచ్చినవిద్యార్థులకు స్థానిక లైబ్రేరియన్ అధికారి డి కోటేశ్వరరావు స్వీట్లు పంచడమైనది

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మే 20 దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయండి

**: సిఐటియు ఆర్ రాము**




**అచ్చుతాపురం, మే 17, మేజర్‌న్యూస్:** ఎస్సీ జెడ్ పరిశ్రమల కార్మికులు 20వ తేదీన జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈరోజు అచ్యుతాపురం ఎస్సీ జెడ్ కార్మికులతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ యుద్ధం వాతావరణం కారణంగా ఈనెల 20వ తేదీన జరిగే సమ్మె వాయిదా వేసి జూన్ 9వ తేదీన సమ్మె చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి, దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకొచ్చింది వీటిని రద్దు చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, ప్రభుత్వ సంస్థల ప్రైవేటుగా ఆపాలని స్కీం లో పనిచేసే కార్మికులను గుర్తించాలని ,ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.

## సోనిక్ ఫార్మాలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**పరవాడ, మే 17, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సాసా కార్యక్రమాన్ని ఫార్మాసిటీలో గల సోనిక్ పరిశ్రమలో నిర్వహించారు ఈ సందర్భంగా పరిశ్రమలో గల భవనాల్లో వేడి రాకుండా టాప్ పై కూలింగ్ సిమెంట్ను వేయించారు. ఉద్యోగులు,కార్మికులకు వేసవి సందర్భంగా పరిశ్రమలో వివిధ చోట్ల ప్రత్యేకంగా చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. పరిశ్రమల ఉద్యోగులు కార్మికులకు నిరంతరం మంచినీరు మజ్జిగ వంటివి అందించేందుకు చర్యలు తీసుకున్నమని పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి జే సుబ్బారావు తెలిపారు. సాస కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలో ఆవరణ అంతా ఉద్యోగులతో కలిసి శుభ్రపరిచారు. అవసరంలేని పనికిరాని వస్తువులను ఒక చోటకు చేర్చి వాటిని తుక్కు దుకాణాలకు పంపించి వేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన సాసా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తమ వంతు పనిచేస్తామని సోనిక్ డైరెక్టర్ సుబ్బారావు తెలిపారు.

## వుషూ క్రీడలో అనకాపల్లి జిల్లాకు పతకాల పంట

**- ఐదు బంగారు, ఒక వెండి, రెండు కాంస్య పతకాలు కైవసం**

**- అభినందనలు తెలియజేసిన ఫిట్నెస్ అండ్ బాక్సింగ్ క్లబ్ ప్రెసిడెంట్ గొర్లి సూరిబాబు క్లబ్ సెక్రటరీ నారపిన్ని ప్రసాద్**

**- తమిళనాడులో జరగనున్న జాతీయ స్థాయి పోటీలో పతకాలే సాధనే లక్ష్యం**



**అనకాపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి వుషూ క్రీడా పోటీలో అనకాపల్లి జిల్లా క్రీడాకారులు ఐదు బంగారు పతకాలు, ఒక వెండి, రెండు కాంస్య పతకాలు సాధించగా క్రీడాకారులను ఫిట్నెస్ అండ్ బాక్సింగ్ క్లబ్ ప్రెసిడెంట్ గొర్లి సూరిబాబు, సెక్రటరీ నారపిన్నీ ప్రసాద్ అభినందించారు. రాష్ట్ర స్థాయి వుషూ క్రీడలో అనకాపల్లి మండలం అక్కిరెడ్డిపాలెం ఫిట్నెస్ అండ్ బాక్సింగ్ క్లబ్, జిల్లా తరుపున 8 మంది విద్యార్థులు కర్నూలు లో ఈ నెల 13 నుండి 15వ తేది వరకు జరిగిన పోటీలలో పాల్గొనగా సబ్ జూనియర్ కేటగిరీలో ఎన్.వార్షిక్-42 కేజీ (బంగారు), ఆర్.గోవర్ధన్-48 కేజీ (బంగారు), బి.దుర్గాప్రసాద్-60 కేజీ (బంగారు), జూనియర్ కేటగిరీలో ఈ. లక్షిత్-48 కేజీ (బంగారు), ఏ.వరప్రసాద్-60 కేజీ (బంగారు), ఎన్. తులసిరామ్-52 కేజీ (రజతం), పి.శశి-56 కేజీ (కాంస్యం), వై.వినయ్-65కేజీ (కాంస్యం), పథకాలు సాధించిన క్రీడాకార్లను ఫిట్నెస్ అండ్ బాక్సింగ్ తరపున శనివారం అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ సబ్ జూనియర్ కేటగిరీలో బంగారు పథకాలు సాధించిన వారు ఈ నెల 26 నుండి 31 వరకు తమిళనాడు లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మన క్లబ్ కి, మన గ్రామానికి, మన మండలాని కి జిల్లా, మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పథకం సాధించి మంచి పేరు తీసుకొని రావాలని తద్వార తోటి విద్యార్థులకు, చదువుతున్న స్కూల్ కి ఆదర్శప్రాయులుగా నిలిచి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చే విధంగా పథకాలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఇక ముందు కూడా జాతీయ స్థాయిలో బాక్సింగ్ క్లబ్ తరపున పాల్గొనే ప్రతి క్రీడాకారులకు సహాయక సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, కోచ్ దువ్వాడ హరీష్ పాల్గొన్నారు.

## గణపర్తిలో వ్యవసాయ కరెంటుకు ఇబ్బందులు




**మునగపాక, మే 17, మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి లో AGL కరెంట్,తుఫాన్ వచ్చిన దగ్గరనుండి ఇప్పటివరకు కరెంట్ సప్లై సరిగ్గా రావటం లేదని మాజీ సర్పంచ్ కర్రి రామ నాగేశ్వరరావు తెలిపారు, కరెంటు వచ్చిన 10 నుండి 20 నిముషాలు మాత్రమే ఉంటుంది. సంబందించిన ఎలక్ట్రికల్ స్టాఫ్ ని అడిగిన, ట్రాన్సుఫర్మర్ నెంబర్ 12,15 లు పనిచేయక పోవటంవలన ట్రిప్ అవుతుంది అనిచెప్పుచున్నారు. ఎండలు ఎక్కువ ఉన్నందున చెరుకు తోటలు, కూరగాయల తోటలు మండి పోవుచున్నాయి. ముఖ్యంగా పశువులకు నీళ్ల లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున విద్యుత్ శాఖవారు వెంటనే తగిన చర్యలు తీసుకొవాల్సినిధిగా కోరుచున్నాం., ప్రస్తుతం ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వ్యవసాయ కరెంటును ట్రాన్సుఫర్మర్ పునరుద్ధస్తారని మాజీ సర్పంచ్ కర్రి రామ నాగేశ్వరరావు, మరియు రైతులు కోరుచున్నారు.

## మునగపాక మండలంలో పుట్టగొడుగుల్లా స్క్రాప్ షాపులు



**మునగపాక, మే 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా స్క్రాప్ షాపులు వెలుస్తున్నాయి, ఈ స్క్రాప్ షాప్ ల వల్ల మండలంలో అనేక గ్రామాలలో సైకిల్లు, మోటార్లు, పైపులు, కరెంటు వైర్లు, ఇంటికి వాడే ఐరన్లు, తదితర మొదలైన సామాన్లు చోరీకి గురవుతున్నాయి, శనివారం మునగపాక పెద్దమధం జంక్షన్ వద్ద దాడి పోలీస్ సంబంధించిన మోటర్లు, కరెంట్ వైర్లు, బోరు గొట్టాలు, స్క్రాప్ దొంగలు రోడ్డు పక్కన దాచి వాటిపై సామాన్లు మూసి ఉంచి చేయగా స్థానికులు మునగపాక పోలీసులకు ఫిర్యాదు చేయగా రైటర్ ప్రకాష్, కానిస్టేబుల్ రమణ వచ్చి దొంగలను గాలించి పట్టుకొని స్టేషన్కు తరలించారు.

## ఏరియా ఆసుపత్రి వద్ద ప్రపంచ రక్తపోటు దినోత్సవ అవగాహన ర్యాలీ




**నర్సీపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** ప్రపంచ రక్తపోటు అవగాహన దినోత్సవం నర్సీపట్నం ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రి వద్ద ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి ఆధ్వర్యంలో డాక్టర్లు మెడికల్ సిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ రక్తపోటు ఒక్కసారి వస్తే పోదని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని రక్తపోటు నియంత్రణలో లేకపోతే గుండె పనితీరు దెబ్బతిని హార్ట్ ఎటాక్ ల వస్తాయని చనిపోయే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉప్పు తగ్గించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరగా బ్రిడ్జ్ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు వివరించిన ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, మే 17, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలంలోని అచ్చుతాపురం నుంచి అనకాపల్లి వెళ్లే రోడ్డు మార్గం మధ్యలోగ్రామ సమీపం లో హరిపాలెం కొండకర్ల మునగపాక ఉన్న ఆవ కాలవ.. బ్రిడ్జి పనులను..పరిశీలించిన ఎలమంచిలి నియోజవర్గం. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కాంక్రీట్ వాల్ పనులను పరిశీలించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్రిడ్జి పనులు వేగవంతంగా పూర్తిచేయాలని, క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా నిర్మించాలని కాంట్రాక్టర్కు, అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించారు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్



**మునగపాక, మే 17, మేజర్‌న్యూస్:** మండలంలోమూలపేట గ్రామపంచాయతీ లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత ఎంతగానో అవసరం అనే దృక్పథంతో, గ్రామ పంచాయతీ "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని సర్పంచ్ బీ సెట్టి గంగ అప్పలనాయుడు పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్ మరియు పంచాయతీ పాలకవర్గం గ్రామంలో గల డ్రైనేజీ కాలువ లో పుడుకతీతతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు, స్వచ్ఛతే ఆరోగ్యానికి పునాది.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ ఆడారి అమ్మాజీ కాండ్రేగుల వరలక్ష్మి తోపాటు గ్రామ పెద్దలు ఆడారి మోహన్రావు బొడ్డేడ శివ ఆడారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి రూ.44,612ల చెక్కు పూర్వపు విద్యార్థులు అందజేత



**కోటబొమ్మాళి, మే 17, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1989-90 సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న మిత్ర బృందం తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి నిమిత్తం రూ. 44,612ల చెక్కును శ్రీ కాకుళం జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. తిరుమల చ్చైతన్య చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావుకు అందజేశారు. 2023 సంవత్సరంలో పాఠశాల ఆవరణలో మట్టి నింపుటకు రూ. 10వేలు అందజేశామని, ఇప్పుడు 44,612/- చెక్కు రూపంలో అందజేయడం జరిగిందన్నారు . ఈ మొత్తాన్ని పాఠశాల లో సైన్స్ ల్యాబ్ అభివృద్ధికి, ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు వినియోగించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ మాస్టర్, రెయ్యి అర్జున్, ఎంజేఎం పట్నాయక్, ఆనంద్, రమేష్, రామన్న, స్థానిక గ్రామ పెద్దలు బోయిన గోవిందరాజులు, మేమున్నాం సంస్థ ప్రతినిధులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వృద్ధ ఒంటరి మహిళను బెదిరించి 10 తులాల బంగారం దోచుకుపోయిన దొంగలు



**నర్సీపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో దొంగతనాలు దోపిడీలు. దౌర్జన్యాలు గంజాయి వంటి కేసులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఒక పక్క పోలీసులు పష్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ దొంగల్లో మార్పు రాలేదు. నర్సీపట్నం మున్సిపాలిటీ శారదనగర్ మొదటి లైన్ లో శు క్రవారం రాత్రి బంగారం దొంగతనం జరిగింది. టౌన్ సిఐ గోవిందరావు తెలిపిన వివరాలు ప్రకారం వెంకటలక్ష్మి అనే వృద్ధురాలు ఇంట్లో ఒక్కరే నివసిస్తున్నారు. ఆమె కుటుంబ సభ్యులు హైదరాబాదులో ఉద్యోగరీత్యా ఉంటున్నారని ఒంటరిగా ఉంటుందని కనిపెట్టిన దొంగలు ఇంటి వెనక భాగం నుండి ఇద్దరు అగంతకులు ఇంట్లోకి ప్రవేశించి బెదిరించి భయపెట్టి ఆమె మెడలో గొలుసు, చేతికి ఉన్న 8 గాజులను బలవంతంగా దోచుకున్నారని ఫిర్యాదు అందిందన్నారు. పోయిన బంగారం పది తులాలు ఉంటుందని పేర్కొన్నారు. ఇంటి చుట్టూ ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తున్నామని క్లూస్ టీమ్, డాగ్ స్కాడ్ వచ్చిందని ఉన్నతాధికారులు ఆదేశాలతో అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు.

## రావాడలో విజయవంతంగా సా సా కార్యక్రమం



**పరవాడ, మే 17, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర భాగంగా సాసా కార్యక్రమం విజయవంతంగా రావాడ లో నిర్వహించారు. సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో పరిశుభ్రత కార్యక్రమము నిర్వహించారు. ఎంపీడీవో బి రమేష్ నాయుడు శనివారం సాసా థీమ్ బీట్ ద హీట్ గురించి కార్యక్రమంలో పాల్గొన్న వారికి వివరించారు.గ్రామంలో గల మజ్జి చిట్టెమ్మ ఇంటి వద్ద కిచెన్ కంపోస్ట్ పిట్ కొరకు శంకుస్థాపన చేశారు.అనంతరం బాపడు చెరువులో గల ఎన్ఆర్ఈజీఎస్ పని వార్లతో సమస్యల పై ఎంపీడీవో, సర్పంచ్ లు మాట్లాడి, వారికి వేసవి దృష్ట్యా మజ్జిగ పాకెట్ లు అందించారు. ఈ కార్యక్రమములో హౌసింగ్ ఏఇ రామచంద్ర రావు , ఏపిఎం రంగారావు, పంచాయతీ కార్యదర్శి, జె అనూరాధ , గ్రామ పెద్దలు ,ఇతర సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి "ప్రేమ వాహిని" రథోత్సవానికి ఆహ్వానం



**నరసన్నపేట, మే 17, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో స్వామివారి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా లోక కళ్యాణార్థమై ప్రపంచవ్యాప్తంగా జరుగు ప్రేమ ప్రవాహిని రథోత్సవంలో భాగంగా శనివారం నరసన్నపేట కు సత్య సాయి ప్రేమ రథం రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పూర్ణ కలిశాలతో, సన్నాయి మేళంతో స్వామివారికి, స్వామివారి రథోత్సవానికి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు ఎస్ రామచంద్ర రావు, జిల్లా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్ అనాధ గుప్త , జిల్లా సేవాదళ్ కన్వీనర్ పప్పల నాగేశ్వరరావు , నరసన్నపేట జోనల్ కన్వీనర్ వివిఎస్ఎన్ మూర్తి , అల్లాడ రమణ, సమితి కన్వీనర్లు ఎమ్ ఎల్ నాయుడు, నాగేశ్వరరావు , ఆర్ అప్పలస్వామి, శ్రీమతి ఎం అమ్మాయమ్మ , పి అన్నపూర్ణ , ఆర్ నిర్మల, ఇతర సత్యసాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమం

- శ్రమదానంతో పరిశుభ్రతకు నాంది పలికిన దేవరాపల్లి, బి. కింతాడ గ్రామ ప్రజలు



**దేవరాపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పరిశుభ్రత ఎంతగానో అవసరం అనే దృక్పథంతో దేవరాపల్లి, బోయిల కింతాడ గ్రామ పంచాయతీ "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయా గ్రామ సర్పంచులు సబ్బవరపు పెంటమ్మ, బూరె బాబురావు,గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ సచివాలయం సిబ్బంది విశేషంగా నిర్వహించింది. గ్రామ సచివాలయం పరిధి, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రత చేసారు. కార్యాలయ ప్రాంగణం,రికార్డు గదులు మొదలైన ప్రాంతాలను శు భ్రపరిచారు.చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ ఉన్న కలుపును తొలగించా రు. ఆరోగ్య శాఖ నుండి వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం లో మజ్జి పంపిణి చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. దేవరాపల్లి బస్ కాంప్లెక్స్ వద్ద స్వచ్ఛ సేవా కార్యక్రమం, మెడికల్ క్యాంపు నిర్వహించారు. నాలుగు రోడ్లు సెంటర్ మంగళవారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సచివాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రత్యేక అధికారి మంజుల వాణి ఎండ తీవ్రతను ఏ విధంగా ఎదుర్కోవాలి, పరిసర పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఇంకుడు గుంతల ద్వారా నీటిని ఏవిధంగా సంరక్షించుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎంవి సువర్ణ రాజు, ఆర్ బ్ల్యూ ఎస్ ఏఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఏఈ తేజ, ఇంచార్జ్ ఈవోపీఆర్డి అనంత ఉమాదేవి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఏపిఎం ప్రభాకర్, వార్డు సభ్యులు సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ స్వచ్ఛ భారత్ కార్మికులు, ప్రజలు తదితరులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.

## తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల వేతనాలు పెంచాలని జనసేన ఇంచార్జ్ సూర్యచంద్రకు వినతి



**నర్సీపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ల జీతభత్యాలు పెంచాలని ఆ యూనియన్ ప్రతినిధులు శనివారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్రకు వినతి పత్రం అందజేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పీ. కృష్ణ మాట్లాడుతూ 2015లో అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాతా శిశు మరణాలను తగ్గించాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవం అయిన తర్వాత తల్లి బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చుటకు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకంలో రూ.7193 నిర్ణయించి డ్రైవర్లుగా మమ్మల్ని విధుల్లోకి తీసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 550 మంది ఉద్యోగులు ప్రభుత్వ సేవలను అందిస్తున్నప్పటికీ ఇప్పటివరకు మాకు కనీస జీతభత్యాలు పెంచలేదన్నారు. కానీ పని ఒత్తిడి మాత్రం అధికంగా ఉందని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఇస్తున్న జీతాలు కూడా సకాలంలో చెల్లించని పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. ఇప్పటికైనా తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## మే 21న ఆమదాలవలసలో మినీ మహానాడు



**ఆమదాలవలస, మే 17, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గం పరిధిలో ఈనెల 21వ తేదీన మినీ మహానాడు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఆమదాలవలస మండలం కొర్లకోట రోడ్డులో ఉన్న శ్రీనివాస కళ్యాణ మండపంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గస్థాయిలో మినీ మహానాడు నిర్వహణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమన్వయం, పార్టీ సంస్థాగత బలోపేతం వంటి అంశాలపై సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లో ఉన్న పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, కార్యకర్తలు హాజరుకావాలని సూచించారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఈ మినీ మహానాడు ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నిత్యవసరాల డోర్ డెలివరీ కి టెండర్ల ఆహ్వానం

**శ్రీకాకుళం, మే 17, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ శ్రీకాకుళం జిల్లాలో నిత్యావసర సరుకుల పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, జిల్లాలోని మూడు మండలాల పరిధిలో గల చౌక ధరల దుకాణాలకు మరియు గ్రామ/వార్డు సచివాలయాలకు నిత్యావసర సరుకులను నేరుగా లబ్ధిదారుల గడప వద్దకే చేర్చేందుకు (రెండో దశ రవాణా) కాంట్రాక్టర్లను నియమించనుంది. సంస్థ సంయుక్త కలెక్టరు మరియు వృత్తి రీత్యా కార్య నిర్వహణాధికారి ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ పత్రికా ప్రకటన ద్వారా టెండర్లను ఆహ్వానించారు. ఈ నియామకాలు 31.03.2027 వరకు అమల్లో ఉంటాయి. ఈ టెండర్లు శ్రీకాకుళం జిల్లాలోని జి.సిగడాం, మెళియాపుట్టి, మరియు సరుబుజ్జిలి మండలాలకు వర్తిస్తాయి. ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లు జిల్లా పౌరసరఫరాల మేనేజరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ, శ్రీకాకుళం వారి పేరున రూ.5000/- ల డిమాండ్ డ్రాఫ్ట్‌ను చెల్లించి, టెండర్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు, విధి విధానాలు మరియు టెండర్ ఫారమ్‌లను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://tender.apeprocurement.gov.inనుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్లను ఆన్‌లైన్ ద్వారా దాఖలు చేయడానికి చివరి తేదీ 22.05.2025 సాయంత్రం 4:30 గంటలుగా నిర్ణయించబడింది. టెండర్ల ప్రక్రియలో భాగంగా, బిడ్ డాక్యుమెంట్లను నేటి ఉదయం 10:00 గంటల నుండి 22.05.2025 సాయంత్రం 4:00 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిడ్లను దాఖలు చేయడానికి చివరి గడువు 22.05.2025 సాయంత్రం 4:30 గంటలు. టెక్నికల్ బిడ్‌లను 22.05.2025 సాయంత్రం 5:30 గంటలకు, ఆర్థిక బిడ్‌లను (అర్హత సాధించిన వారికి మాత్రమే) 23.05.2025 ఉదయం 11:00 గంటలకు తెరవనున్నారు. ఈ టెండర్ల మరియు ఇతర వివరాలకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే, జిల్లా పౌరసరఫరాల మేనేజరు కార్యాలయంలోని సహాయ మేనేజర్‌ను 7732098637 నెంబరు ద్వారా సంప్రదించగలరు. ప్రభుత్వం నిత్యావసర సరుకులను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తెచ్చేందుకు ఈ చర్యలు తీసుకుంటోంది.

## మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి



**మెలియాపుట్టి, మే 17, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని దీనబంధుపురం సమీపంలో గల దబ్బగూడ రెవెన్యూ పరిధిలోని క్వారీ లో గల జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం చాలా బాధాకరమని పాతపట్నం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి సలాన శరత్ కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన శనివారం సంఘటనా స్థలాన్ని కలెక్టర్, టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి తో కలిసి సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ప్రభుత్వం తరుపున బాధిత కుటుంబాలకు ఏ సహాయం కావాలన్నా అందిస్తామని తెలిపారు.ప్రమాదానికి గల కారణాలను పోలీసులు, అధికారులు సమగ్రమైన దర్యాప్తు జరిపి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.మండలంలో గల క్వారీల పై ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి అనుమతులు లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అన్నం పేట్టే ఉపాధి నిర్వీర్యం చేస్తే ఆందోళన

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు



**కొత్తూరు, మే 17, మేజర్‌న్యూస్:** పేద బడుగు వర్గాల ప్రజలకు అన్నం పెట్టే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తే ఆందోళన తప్పదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు సింహాచలం అన్నారు. కొత్తూరు మండలం కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 3లో (ఇరపాడు) ఉపాధి పనులు చేస్తున్న కూలీల ను ఉద్దేశించి గంగరాపు మాట్లాడు తూ పేదలందరికీ అన్నం పెడుతున్న ఉపాధి పథకానికి పూర్తి స్థాయిలో నిధులు మంజూరు లో కోత విధిస్తూ నిర్వీర్యం చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్రం తీరుకు నిరసన గా ఈ నెల 20 న జిల్లా వ్యాప్తంగా వేతన దారుల పని ప్రదేశం లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. మౌలిక సదుపాయాలు రద్దు చేసిందని ఆరోపించారు.పోరాడి సాధించుకొన్న ఉపాధి హామీ చట్టాన్ని రక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు.వ్యవసాయ రంగం యాంత్రీకరణ రోజురోజుకి పెరిగి పోతుందని, ఉపాధి లేక కూలీలు ఇతర ప్రాంతాలకు వలస పోతున్న పరిస్థితుల్లో ఈ చట్టం వరం లాంటిదని ,అటువంటి ఈ చట్టం నిర్వీర్యం చేసి భవిష్యత్ లో చట్టం రద్దు చేసేందకు ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ కుట్రలు త్రిప్పి కొట్టాలంటే ఉపాధి వేతన దారులు మే 20న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో ఐక్యంగా పాల్గొనాలని గంగరాపు పిలుపునిచ్చారు.

## వంతెన నిర్మాణానికి శంకుస్థాపన



**నందిగాం, మే 17, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం గొల్లవూరు గ్రామంలో గల వంశదార ఎడమ కాలువ పై((గ్రామానికి పోవు ముఖ్య రహదారి) వంతెన కూలి దాదాపుగా ఎనిమిది సంత్సరాలు అయినది. 2018 సంత్సరంలో తెలుగుదేశం పార్టీ కాలంలో వంతెన మంజూరు అయ్యి పిల్లర్స్ వేయగా 2019 సంత్సరంలో వైసీపీ గవర్నమెంట్ వచ్చిన తరువాత వంతెన నిర్మాణం ఆగిపోయింది అని మళ్ళీ ఇన్ని రోజులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు గౌరవనీయులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలతో నందిగాం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పినకాన అజేయ కుమార్ గారు, గొల్లవూరు పంచాయితీ సర్పంచ్ ప్రతినిధి శ్రీ జీరు నానిరెడ్డి గారు చేతుల మీదగా వంతెన పునఃప్రారంభం అయింది. దీనిపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్వర్ణాంధ్రా ....స్వచ్ఛ ఆంధ్రా కల్పనకు కృషి చేయాలి



**మెలియాపుట్టి, మే 17, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కల్పనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెలియాపుట్టి మండల స్పెషల్ ఆఫీసర్ ఎల్. మధు కోరారు.శనివారం మెలియాపుట్టిలో ఉపాధి హామీ శ్రామికులకు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం పై అవగాహన కల్పించారు .ఇంటిలోని చెత్తను బయట రహదారిపై వేయకుండా ఒక బుట్టలో వేసుకుని పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని సూచించారు.స్వర్ణాంధ్ర... స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా నేడు బీట్ ది హిట్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి శ్రామికులకు వేడిని ఎదుర్కొనుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఉపాధి పనులు వద్ద టెంట్లు వేయాలని, నీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి ఏపీవో టి. రవి, ఎంఈఓ పద్మనాభరావు, హౌసింగ్ ఏఈ . గణేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి అప్పారావు, టిడిపి నాయకులు బసవ పరమేశ్వర రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## పోష్ చట్టాన్ని తప్పనిసరిగా అమలు చేయాలి

### : ఇన్చార్జి జిల్లా జడ్జి పి భాస్కరరావు




**శ్రీకాకుళం, మే 17, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలోని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, అమరావతిలోని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీకాకుళం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా సూచనల మేరకు జరిగింది. ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్న ఒకటవ అదనపు జిల్లా జడ్జి పి. భాస్కరరావు నేతృత్వంలో సదస్సు కొనసాగింది. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ, నిషేధం, పరిహారం కోసం 2013లో అమలులోకి వచ్చిన పోష్ చట్టంపై స్పష్టత ఇచ్చారు. శారీరక సంబంధాన్ని పురోగతికి షరతుగా పెట్టడం, లైంగిక ప్రయోజనాల కోసం డిమాండ్ చేయడం, అశ్లీల చిత్రాలు చూపించడం, శారీరక లేదా మౌలికంగా లైంగిక స్వభావం కలిగిన ప్రవర్తనలు ఇవన్నీ లైంగిక వేధింపులుగా పరిగణించబడతాయని చెప్పారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు అన్ని పని ప్రదేశాల్లో ఈ చట్టం వర్తిస్తుందని, అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయడం, దర్యాప్తు ప్రక్రియలు పాటించడం తప్పనిసరని వివరించారు. నిబంధనలు పాటించనివారిపై జరిమానాలు విధించే అధికారం ఈ చట్టానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 3వ అదనపు జిల్లా జడ్జి సి.హెచ్. వివేక్ ఆనంద్ శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయం, న్యాయవాది జి. ఇందిరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రన్న విద్యాసంకల్పం ద్వారా నేడు మాక్ టెస్టుల నిర్వహణ




**శ్రీకాకుళం, మే 17, మేజర్‌న్యూస్:** ఎర్రన్న విద్యా సంకల్పం 2025 కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు శ్రీకాకుళంలోని ఉమెన్స్ కాలేజ్ రోడ్ లో ఉన్న కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో డీఎస్సీ ఎస్జీటీ అభ్యర్థులకు మరియు కానిస్టేబుల్ మెయిన్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు కంప్యూటర్ ఆధారిత మరియు ఆఫ్ లైన్ మాక్ టెస్టులు నిర్వహించబడుతున్నాయి. మాక్ టెస్ట్ లు రాయాలనుకునే అభ్యర్థులు ఈ లింకును ఉపయోగించుకొని Link: WWW.YVSSRIKAKULAM.LIVE మాక్ టెస్టులు రాయడానికి రిజిస్టర్ చేసుకోవచ్చు. రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులకు పరీక్ష నిర్వహించబడుతుంది.ఈ మాక్ టెస్ట్ వాస్తవిక పరీక్ష వాతావరణానికి అనుభవం కలిగిస్తుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## జిల్లాలోని మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు ఆహ్వానం



**శ్రీకాకుళం, మే 17, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మోడల్స్ స్కూళ్లలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ మేరకు ఈ నెల 22వ తేదీ వరకు apms.ap.gov.in వెబ్సైట్ ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు. టెన్త్లో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ రిజర్వేషన్ల ప్రతిపాదికన మే 26వ తేదీన వారికి సీట్లు కేటాయించనున్నారు. 27వ తేదీన సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ నిర్వహించి జూన్లో తరగతులు ప్రారంభిస్తారు.

# గుండెపోటుతో బిఎస్ఎఫ్ జవాన్ మృతి



ఆమదాలవలస, మే 17, మేజర్‌న్యూస్: ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి ఆరవ వార్డు టి.మన్నయ్యపేట గ్రామానికి చెందిన గొద్దు మోహనరావు(46) బిఎస్ఎఫ్ జవాన్ గుండెపోటుతో శుక్రవారం మరణించారు. న్యూఢిల్లీలోని బిఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహిస్తుండగా శుక్రవారం సాయంత్రం గుండె పోటుకు గురయ్యారు. వెంటనే తోటి సైనికులు మోహనరావును సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆదివారం ఉదయం ఆయన మృతదేహం ఢిల్లీ నుంచి విశాఖపట్నంకు, అక్కడ నుంచి స్వ గ్రామానికి చేరుకోనుంది. కోరాపుట్ నుంచి బిఎస్ఎఫ్ బెటాలియన్ వచ్చి సైనిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. మోహనరావుకు భార్య సంధ్య, కుమార్తె జాస్మిని, కుమారుడు శశాంక్, తండ్రి అప్పలరాము ఉన్నారు. జవాన్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సంక్షేమ పథకాలను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందిస్తాం

**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, మే 17, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించి ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులు మంత్రి పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి బాబు నాయుడు



**అచ్చుతాపురం, మే 17, మేజర్‌న్యూస్:** ప్రతినెల వచ్చే మూడో శనివారం కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామం జంక్షన్లో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి శివ బాపు నాయుడు చేతుల మీదగా చలివేంద్రం ఓపెనింగ్ చేసి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పంచాయతీ పాలకవర్గం మరియు కూటమి నాయకులు, గ్రామ కార్యకర్తలు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు.

# కల్లెమ్మ రైతన్న కు అన్నదాత సుఖీభవ ఇప్పించండి

**– తహసీల్దార్ కు కల్లెమ్మ డీ పట్టా రైతులు విజ్ఞప్తి.**



**కొత్తూరు, మే 17, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కల్లెమ్మ రెవిన్యూ లో డీ పట్టాభూములకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో కల్లెమ్మ డీపట్టా రైతులు తహసీల్దార్ బాలకృష్ణ కు వినతిపత్రం అందజేశారు.కల్లెమ్మ రెవిన్యూ లో నిర్వహించిన భూ సర్వేలో డీ పట్టా భూములు కలిగిన రైతులకు యల్ పి యం నెంబర్లు రాక కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందిస్తున్న రైతు భరోసా వంటి పథకాలు నమోదు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.డీ పట్టాలు కలిగిన వారందరు వెనుక బడిన తరగతుల వారేనని డీ పట్టాల కలిగిన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పతకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను రైతులు కోరారు.ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్, ఆర్ డీ ఓ చర్యలు తీసుకోవాలని, లేనట్లైతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మరావు, లక్ష్మీనారాయణ , భాస్కరరావు , రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధి పై దృష్టి సారించండి..

**: జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్**



**నరసన్నపేట, మే 17, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా కార్యక్రమంలో భాగంగా మేజర్ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం పరిశీలించి కార్యాలయ నిర్వహణ బాగుందని కితాబ్ ఇచ్చారు. పరిసరాల పరిశుభ్రత, చుట్టూరా ఆహ్లాదకరమైన వాతావరణం, నడుమ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం బాగుందని జెసి వ్యాఖ్యానించారు. పట్టణాన్ని కూడా ఇలా సుందరీకరణ చేయాలని, పరిసరాలు పరిశుభ్రత, ఇంటింట చెత్త సేకరణ మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. రోడ్లపై, మురికి కాలువల లో చెత్తవేసే వారిని గుర్తించి అపరాదరుసుము విధించాలని సూచించారు. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు మేజర్ పంచాయతీ కృషి చేయాలని అన్నారు. అనంతరము పరిసరాల పరిశుభ్రతపై ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో, ఈవోపీఆర్డీ, మేజర్ పంచాయతీ సర్పంచ్ శంకర్, ఉప సర్పంచ్ కృష్ణ బాబు, ఈవో ద్రాక్షాయిని, వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పలాస, మే 17, మేజర్‌న్యూస్:** నేడు ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పలాస డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.యజ్ఞేశ్వరరావు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు 33/11 కేవీ సబ్ స్టేషన్ మరమత్తులు మరియు 11 కెవి చినబాడాం ఫీడర్ మీద ఆర్డీఎస్ఎస్ స్కీం లో కొత్త విద్యుత్ లైన్లు వేయుట కొరకు విద్యుత్ నిలుపుదల చేయబడుతుందని చెప్పారు. అనంతపురం, జిఎంత, కొబ్బరి చెట్టూరు,ఆర్ కె పురం, పెంటిబద్ర, జయరామచంద్రపురం,పద్మ నాభపురం, పాత జాతీయ రహదారి రోడ్డు, తాళభద్ర, నీలాపురం, నర్సిపురం,రైల్వేగేట్ డౌన్,పెసరపాడు,చినబాడాం అంతరకుడ్డ,రాజపురం పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యజ్ఞేశ్వరరావు కోరారు.

# కార్పొరేట్ పాఠశాలల్లో పుస్తకాల పేరిట దోపిడి..



**నరసన్నపేట, మే 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేటలోని నారాయణ, జె వై పాఠశాలలలో పుస్తకాల విక్రయం జరుగుతుందని తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు విక్రయాలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాకుళంజిల్లాలో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పుస్తకాలు,బట్టలు ఇతర విద్యా సామాగ్రిని డిపార్ట్మెంట్ స్టోర్ ల మాదిరిగా పాఠశాలల్లో అమ్ముతూ జలగల మాదిరిగా విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క రక్తాన్ని ఫీజులు పేర్లతో పీల్చేస్తున్నటు వంటి పరిస్థితి అత్యంత దయనీయమైనదని, విద్యా హక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కి, 10000 నుండి 15000 రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలకు వసూలు చేయడం చాలా దారుణమని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నరసన్నపేటలో ఉన్న నారాయణ , జె వై స్కూళ్లలో పుస్తకాల వ్యాపార కార్యకలాపాలను నిర్వహించడంపై అక్కడకు చేరుకున్న మదన్ కుమార్, జస్వంత్ ఏబీవీపీ కార్యకర్తలు. అమ్మకాలను గుర్తించిన ఏబీవీపీ నాయకులు ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వగా నరసన్నపేట ఎంఈఓ పేడాడ దాలినాయుడు చేరుకుని అమ్మకాలు జరుగుతున్నాయని నిర్ధారించి, విద్య హక్కు చట్టం ప్రకారం, పాఠశాలల అనుమతి నియమాల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాలు విక్రయం చేయకూడదని, మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే పాఠశాల గుర్తింపు రద్దుకై ఉన్నత అధికారులకు నివేదిస్తామని అన్నారు. పుస్తకాలు ఉన్న గదికి తాళాలు వేసి అడ్డుకున్నారు. చదువు అత్యంత ఖరీదైన ఈ కార్పొరేట్ పాఠశాలలో మధ్యతరగతి విద్యార్థి చదువుకోవాలంటే భయపడుతున్నారని, ఫీజులు పుస్తకాలు యూనిఫారం పేరిట వేధింపులకు గురి చేస్తున్నారని, సేవ దృక్పథంతో విద్య అందించవలసిన విద్యాసంస్థలు ఈరోజు వ్యాపార కేంద్రాలుగా మారుతుండడం వల్ల విద్య అన్ని దశలలోనూ వ్యాపార కేంద్రంగా మారిపోయిందని మదన్ అన్నారు.ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనలు అమలు చేయకుండా ఇష్టారాజ్యంగా పుస్తకాలు యూనిఫారాలు ఫీజులు పేరిట దోపిడీ నిర్వహించడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇలాంటి పుస్తకాలు అమ్మకాలు మళ్ళీ జరిపితే ప్రత్యక్ష ఆందోళనకు దిగి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల అమ్మకాలు ఇప్పటికైనా ఆపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్పు జస్వంత్, సోషల్ మీడియా కన్వీనర్ సుల్తాన్, మొదలు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 18/1 సమస్యపై జెసి కి వినతి



**నరసన్నపేట, మే 17, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సర్వే నెంబరు 18 /1 నిషేధిత భూముల జాబితాలో క్రయ విక్రయాలకు ఆటంకం కలుగుతూ అనేక ఇబ్బందులకు కలుగుతున్న సమస్యను స్థానిక వార్డు సభ్యులు బోయిన సతీష్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక శాసన సభ్యులు సహకారంతో జిల్లా కలెక్టర్ వారి దృష్టికి సమస్యను తీసుకెళ్లడం జరిగిందని 2024 నవంబర్ నెలలో కలెక్టర్ గారు సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యల్లో భాగంగా ఆమోద ముద్ర వేశారని, జాయింట్ కలెక్టర్ ద్వారా జిల్లా రిజిస్ట్రర్కు రావాల్సి ఉండడంతో ఇప్పటివరకు ఈ అలానే ఉండిపోయిందని, సంబంధిత విషయాన్ని పరిశీలించి ఈ భూముల సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ హామీ ఇచ్చారు.

## మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తాం: జిల్లా కలెక్టర్



**మెళియాపుట్టి, మే 17, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని దీనబంధుపురం గ్రామానికి సమీపంలో దబ్బగూడ రెవెన్యూ గ్రామం పరిధిలో గల వీఆర్టీ క్వారీలో ప్రమాదములో ముగ్గురు మృతి చెందారు. టెక్కలి మండలం పోలవరం గ్రామానికి చెందిన రామారావు, అప్పన్న తో పాటు చెన్నైకు చెందిన పుంగవేసు అరుగామం అనే ముగ్గులు కార్మికులు శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ ప్రమాదం జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీవో లు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం క్వారీ లో బ్లాస్టింగ్ తో పాటు అదే సమయానికి పిడుగు పడి ప్రమాదం సంభవించి ముగ్గురు మృతి చెంది ఉంటారని ప్రాథమిక అంచనాకు వచ్చినట్టు తెలిపారు. అయితే ప్రమాద ఘటన సమాచారం తెలిసిన వెంటనే శుక్రవారం రాత్రి సమయంలో టెక్కలి డివిజన్ ఆర్డీవో పరిధిలో ఒక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగానే శనివారం ఉదయం సంఘటనా స్థలానికి టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి తో పాటు టెక్కలి డీఎస్పీ ,మైనింగ్ ఏడీ,డిజాస్టర్ టీం, జిల్లా ఫైర్ అధికారి,పోలీసు అధికారులు , తహశీల్దారు,ఎంపీడీవోలతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ప్రమాదానికి పిడుగు పాటే కారణమా? లేక గ్రానైట్ క్వారీలో జరిగిన బ్లాస్టింగ్ వల్లే ప్రమాదం జరిగిందా? అనే విషయంపై అధికారులు తమ పరిశీలనలో తెలుసుకోవాల్సి ఉంది. అధికారుల పరిశీలన అనంతరం సమగ్ర కమిటీ నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే క్లూస్ టీం,ఫారెన్సిక్ టీం వచ్చి పరిశీలిస్తుందని దీంతో పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి నివేదికను వెల్లడిస్తామని తెలిపారు.



అంతేకాక బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని, ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయం తో పాటు క్వారీ యాజమాన్యంతో మాట్లాడి రావాల్సిన రాయితీలను అందజేసేందుకు కృషి చేస్తామని హామినిచ్చారు. క్వారీ పై తగు చర్యలు తీసుకుంటాం అన్నారు. టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి.ప్రమాదం సంభవించిన వెంటనే జిల్లా కలెక్టర్ టెక్కలి ఆర్డీవో ఆధ్వర్యంలో అన్ని శాఖలకు సంబంధిత అధికారులతో కలిసి ఒక కమిటీను నియమించినట్టు ఆర్టీవో తెలిపారు. అనంతరం పోలీసులతో వచ్చి పరిశీలించగా క్వారీలో బ్లాస్టింగ్ సంభవించిందని ప్రాథమిక దర్యాప్తులో అంచనా వేసామన్నారు. అయితే బ్లాస్టింగ్ ఏలా జరిగింది,వారు మృతి చెందడానికి గల కారణాలు పూర్తి స్థాయిలో విచారణ జరిగినా తర్వాత వెల్లడిస్తామన్నారు. అంతే కాక ప్రమాదం సంబంధిత కారణాలను పరిశీలించి క్వారీ పై చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని క్వారీల్లో ఆడిట్ నిర్వహిస్తామని ,మైనింగ్ ఏడీ కి ఆదేశాలను జారీ చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా మృతదేహాలు శరీర భాగాలు క్వారీ బ్లాస్టింగ్ లో చల్లా చెదరడం పట్ల బంధువులు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు బ్లాస్టింగ్ లో వారు చనిపోతే మృతదేహాలు ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఉంచాలి తప్ప వాటిని తీసి జెసిబి సహాయంతో మ్యాక్సీ పికప్ వ్యాన్లో వేయటం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మా కుటుంబాలకు న్యాయం జరిగేంతవరకు మృతదేహాలు పోస్టుమార్టంకు పంపబోమని, నిన్న రాత్రి నుండి తిండి తిప్పలు మాని చిన్న పిల్లలతో సహా ఇక్కడే ఉన్నామని బోలన విలపించారు. మేము చాలా బీదవారిమని వారు పని చేస్తే మాకు పూట గడుస్తుందని వారే లేకపోతే మమ్మల్ని ఎవరు ఆదుకుంటారని బాధితులు కలెక్టర్ ముందు వాపోయారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా ప్రభుత్వం తరఫు నుంచి క్వారీ యాజమాన్యం తరఫునుంచి సహాయ సహకారాలదేలా చర్యలు తీసుకుంటామని మృతదేహాలు పోస్ట్ మార్టం తరలించేందుకు సహకరించాలన్నారు. జిల్లా ఎస్పీ పరిశీలన: క్వారీలో ప్రమాదవశాత్తు ముగ్గురు కార్మికులు మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని శనివారం సాయంత్రం జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వరరెడ్డి సంఘటన స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మృతుల కుటుంబాలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు అధికారులు ఉన్నారు.

## ప్రజాలు సమస్య పై పోరాడుతాను



**అచ్చుతాపురం, మే 17, మేజర్‌న్యూస్:** స్కస్తూరిబాయ్ జూనియర్ కాలేజీ బిల్డింగ్ కు శంకుస్థాపన జరగడం అనేది శుభపరిణామం అయితే నా పేరును తొలగించడం దురదృష్టకరం ఒకవేళ నాకు ఫోటో కాల్ లేకపోతే ఇప్పటివరకు వేసిన చలాపాలన కూడా తొలగించాలని చెప్పేసి నేను కోరుతూ ఉన్నా అయితే ఈమధ్య పత్రిక ప్రకటనలు చూశాను జగన్మోహన్ రెడ్డి విధ్వంసం సృష్టించారని చెప్పేసి పదేపదే మాట్లాడుతు న్నారు స్థానిక నాయకులు లక్ష అరవై వేల కోట్లు రుణం తెచ్చి మీరు ఏ అభివృద్ధి చేశారని చెప్పేసి సందర్భంగా అడుగుతున్నారు అంతేకాకుండా గాజువాక టు ఎలమంచిలి 180 అడుగుల రోడ్ ని వస్తుందని పత్రికల్లో చూశాను ఇప్పటికే రాష్ట్రం అధోగతి పాలలో ఉన్నప్పుడు అనకాపల్లి పూడిమడకు రోడ్డుకి రైతులకు నష్టపరహం ఇచ్చే పరిస్థితులు లేనప్పుడు కొత్త రోడ్లు తెరపైకి తీసుకువచ్చి రైతుల్లో భయాందోళన గురి చేయవలసిన అవసరం ఏమైనా ఉందా అని చెప్పి సందర్భంగా అడుగుతా ఉన్నాను జనాల ను అభివృద్ధి చేయాలి తప్పించి జనాన్ని ఇబ్బంది గురిచేసి అభివృద్ధి మాటలు మాట్లాడకూడదని సందర్భంగా తెలియజేస్తున్నాను గత గవర్నమెంటులోనే చాలామంది నా నాకు ఇంతకు ముందు మాట్లాడారు నా ఎన్నుకు కోసం నేను 39 మంది ప్రజాప్రతినితో ఎన్నుకోబడ్డ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడిని ఇక్కడ ఎవరో గాంధీలు కాదు స్వచ్ఛందంగా ప్రజల ఓట్లు వేస్తే ఎన్నుకోబడ్డ వారు కూడా కాదు మందు బాటిల్ లో డబ్బు విచ్చలవిడిగా జల్లితే ఎన్నిక కాబడ్డారు అంతా కూడా అలాగే అచ్యుతాపురం చుట్టూ రింగ్రోడ్లకి గత గవర్నమెంట్ లోనే మనం ప్రపోజ్ చేసి ఉన్నాం అప్పన్నపాలంటూ భోగాపురం అప్పన్నపాలెం టు చౌడపల్లి ఎదురివాడ టు చౌడేపల్లి వెదురువాడ టు దుత్తూరు ఈ రోడ్ల అభివృద్ధి చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదు అంతేకాకుండా ఈ రైతులందరికీ ఒకటే తెలియజేస్తా ఉన్నాను మీ అందరికీ మద్దతుగా మేము పిజిఆర్స్ ద్వారా కలెక్టర్ ద్వారా గాని ప్రభుత్వ దృష్టికి గాని తీసుకెళ్లి మీకు అలాగా నష్టం జరగకుండా పోరాడుతామని చెప్పి సందర్భంగా తెలియజేస్తున్నాను. అలాగే గత గవర్నమెంటులో శాంక్షన్ అయినటువంటి ఈఎస్ఐ హాస్పిటల్ ఈరోజు శరవేగంగా అభివృద్ధి చెందుతుంది జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే ముందు ఆయన జగన్ అంటే కేరాఫ్ 16 మెడికల్ కాలేజీలు జగన్ అంటే పది పో ర్టు జగన్ అంటే ఉద్దానం కిడ్నీ ప్రాజెక్ట్ ఎలాగ అనేక ప్రాజెక్టులు చేసినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అలాగా అనకాపల్లి టు పూడిమడకు రోడ్డు వరకు కూడా టిడిఆర్ బాండ్ వద్దు క్యాష్ రూపం ఇచ్చేవరకు సమస్యపై వైయస్సార్ పార్టీ నుంచి పోరాడుతామని చెప్పేసి తెలియజేస్తూ ఈరోజు టీచర్లు 16 సమస్యలపై సతమవుతాం అవుతున్నారు ఈ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి గతంలో కూడా ఎన్నికల ముందు సిపిఎస్ రద్దు చేస్తాను పాత పద్ధతిని కొనసాగిస్తానని చెప్పేసి అహం ఇవ్వడం జరిగింది. ఇప్పటి వరకు సమాధానం లేదు జగన్మోహన్ రెడ్డి గారు కూడా పాదయాత్రలో సిపిఎస్సి రద్దు చేస్తానని మాటిచ్చారు కానీ సాధ్యా సాధ్యం ఆలోచించిన తర్వాత జిపిఎస్ అమలు చేస్తామని చెప్పి చెప్పడం జరిగింది. సిపిఎస్ విధానంలో ఉన్న ఉద్యోగస్తులందరికి కూడా సరైన పరిష్కారం చూపించాలని చెప్పి సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం అలాగే రా వి పాలెంలో బార్కులో కోల్పోతున్నట్లు నిర్వాసితులకి రియాబిటేషన్ నష్టపరిహార 25 లక్షలు హాస్పిటలైజేషన్ అవన్నీ ఇచ్చేవరకు కూడా బార్క్ పనులు అడ్డగిస్తామని చెప్పేసి తెలియజేస్తున్నారు.

## రోడ్డు భద్రతా వారోత్సవాల పై ప్రజలకు అవగాహన

**: పట్టణ సిఐ సతీష్ కుమార్**



**బొబ్బిలి, మే 17, మేజర్‌న్యూస్:** ప్రజలకు రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందని బొబ్బిలి పట్టణ సిఐ కె. సతీష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం బొబ్బిలి ఇందిరమ్మ కాలనీ లో బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ సమక్షంలో రోడ్డు భద్రత, స్పీడ్ డ్రైవింగ్, డ్రంక్, డ్రైవ్ లో పై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే క్రికెట్ బెట్టింగ్, గంజాయి. పలు అంశాలు మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## దేశ రక్షణలో అమరులైన వారికి రుణపడి ఉంటాం: ఎమ్మెల్యే




**చీపురుపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** దేశ రక్షణలో అమరులైన ప్రతి ఒక్క సైనిక కుటుంబానికి దేశం మొత్తం రుణపడి ఉంటుందని స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రధాన రహదారిలో భారీగా తిరంగ ర్యాలీని, మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు, కూటమి నాయకులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షించడంలో అమరులైన మురళీ నాయక్, వీర జవాన్లకు ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించారు. కళా వెంకటరావు మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం రూపుమాపేందుకు అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకానికి గౌరవం, ఆపరేషన్ సింధూరం విజయవంతం, వీర జవాన్లకు సంఘీభావం, దేశ రక్షణలో ప్రజల భాగస్వామ్యం గూర్చి తిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగిందని కళా వెంకటరావు పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లిన భారతీయుడుని అని చెప్పుకోవడానికి గర్విస్తున్నామని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయం నుంచి రైల్వే బ్రిడ్జి వరకు త్రివిధ దళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ భారీగా సాగిన తిరంగా ర్యాలీలో దారి పొడవునా వందేమాతరం, భారత్ మాతాకీ జై అని నినదిస్తూ జాతీయ జెండాను చేతపట్టి తిరంగా ర్యాలీ సాగింది. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత త్రివిధ దళాలకు సంఘీభావంగా చీపురుపల్లిలో శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు, యువనేత కిమిడి రామ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో విశ్రాంత మాజీ సైనిక ఉద్యోగులు టి శంకర్రావు, కాపరోతు మురళీధర్ రావు, ఉంగరాల ఏ నారాయణ, డి గాంధీ, నావెల్ కమాండర్ చందక గోవింద్ తల్లి చందక లక్ష్మిలకు ఘనంగా సన్మానంచి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాల టీడీపీ నాయకులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, బలరాం రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన పార్టీ ఇంచార్జి వి శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాతాంవలస లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర..!



**మెరకముడిదాం, మే 17, మేజర్‌న్యూస్:** మెరక ముడిదాం మండలం లో సాతాంవలస లో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంద్ర కార్యక్రమం ను మండల అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కర రావు ఆద్వర్యం లో నిర్వహించారు. శనివారం ఉదయం మండల పంచాయితీ విస్తరణాధికారి ఇద్దెబోని. విశ్వనాదం మండల లెవెల్ అధికారులు తో కలిసి పలు కార్యక్రమాలుఎంపీడీఓ భాస్కర రావు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో వైద్య శిభిరం ,చలివేంద్రం, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు. చేపట్టారు అనంతరం స్వర్ణాంధ్ర – స్వచ్ఛంద పై ర్యాలీ చేసి ప్రతిజ్ఞ చేశారు. సాతాం వలస గ్రామపంచాయితీ లో జరిగిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నకు గ్రామ పంచాయితీ సర్పంచ్ రామశివ, ఎంపీటీసీ కృష్ణ మూర్తి , గరుగుబిల్లి సర్పంచ్ అప్పల నాయుడు, వెలుగు ఏపీయం ధన లక్ష్మి, వైద్య సిబ్బంది అసిరి నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# కన్వీనర్ ఎన్నిక ప్రక్రియలో సమర్ధతకే పెద్ద పీట

## : కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్ బాబు

**గరుగుబిల్లి, మే 17,మేజర్‌న్యూస్:** కురుపాము నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండల కన్వీనర్ల ఎన్నిక ప్రక్రియలో సమర్ధతకే పెద్దపీట వేయ డం జరుగుతుందని రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి కురుపాం పరి శీలకులు ఆరేటి మహేష్ బాబు అన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయు డు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సూచనలతో కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు మరియు ప్రభు త్వవిప్ తోయక జగదీశ్వరి పర్య వేక్షణలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్,రాష్ట్ర కార్య దర్శి గుల్లిపల్లి సుదర్శనరావు, తది తర రాష్ట్ర నాయకుల సమక్షంలో వివిధ మండలాలలో సదరు మండల పార్టీ కన్వీనర్లుగా వ్యవహరించిన వారిని ప్రస్తుతానికి అడహాక్ కన్వీ నర్లుగా నియమించి వారి ద్వారా తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విస్తృత స్థాయి సమావేశమును ఏర్పాటు చేయడం జరుగుతుందని పరిశీలకులు ఆరేటి మహేష్ బాబు తెలిపారు.ఈసమావేశంకు హాజరైన గ్రామస్థాయి, మండల స్థాయి, బూత్ ,యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు, ఎంపీటీసీలు తదితర నాయకుల సమక్షంలో మండల పార్టీ కన్వీనర్ల ప్రతిపాదనలను ప్రజాస్వామ్య పద్ధతి లో పార్టీ క్రమశిక్షణ నియమావళికి అనుగుణంగా స్వీకరించడం జరిగిం దన్నారు.వివిధ మండలాలలో మండల కన్వీనర్లుగా వ్యవహరిం చడానికి తీవ్ర స్థాయిలో పోటీ ఉన్నం దున ఎక్కువ ప్రతిపాదనలు నాయ కుల నుండి వచ్చినందువలన పార్టీ ఆదేశానుసారం ఐవీఆర్ఎస్ ద్వారా స్క్రూట్నీ అనంతరం నిర్వహించి మండల కన్వీనర్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సమావేశంలో మండల కన్వీనర్ గా మూడు పర్యాయములకు మించి పనిచేయరాదని ఆదేశాలు జారీ చేసిన తరుణంలో వివిధ మండ లాలలో మూడుసార్లు కంటే ఎక్కు వగా ఉన్నవారిని తొలగించి వారికి అసెంబ్లీ పార్లమెంటు స్థాయిలలో పదవులను కల్పించి మండల కన్వీన ర్లుగా క్రొత్త వారిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.గరుగుబిల్లి మండలంలో యువకులకు అవకాశం కల్పించాలని కొంతమంది ,జియ్య మ్మవలస మండలంలో తూర్పు కాపులకు ఈసారి అవకాశం కల్పిం చాలని, కురుపాం మండలంలో హిల్ ఏరియాలో గిరిజనులకు అవకాశం కల్పించాలని, కొమరాడ మండలం లో కొమరాడ మండల కేంద్రంగా ఉన్నవారికి అవకాశం కల్పించాలని , గుమ్మలక్ష్మీపురం మండలంలో అన్ని ప్రాంతాల గిరిజనులను సమన్వయం చేసుకునే వారికి అవకాశం కల్పించా లని వివిధ డిమాండ్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కమిటీ ముందుకు తీసుకు వచ్చిన తరుణంలో ఆ ప్రాధా న్యతలను స్థానిక ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తోను, పార్టీ అధిష్టానంతో ను చర్చించి సమర్ధతకు ప్రజాభి ష్టానికి పెద్దపీట వేస్తామని తెలియ జేశారు.గత ఎన్నికలలో పనితీరు ఆధారంగా కష్టపడే వారిని గుర్తించి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుం దని, సీనియర్లకు సముచిత స్థానం కల్పించి గౌరవించడంతోపాటు కష్టపడిన వారికి అవకాశం కల్పిస్తా మని, ప్రస్తుతం మండల పార్టీ కన్వీ నర్లకు వచ్చిన ప్రతిపాదనలను వారి అర్హతలను బట్టి స్క్రూట్నీ చేసి షార్ట్ లిస్ట్ చేశాక అర్హులైన వారికి పిలిచి ఏకాభిప్రాయం వచ్చేందుకు ప్రయత్ని స్తామన్నారు.ఒకవేళ అందుకు భిన్నం గా ఉంటే ఐ వి ఆర్ ఎస్ ద్వారా ప్రజాభిప్రాయం తీసుకుని పార్టీ ఆదేశానుసారం మండల పార్టీ కన్వీనర్లను ప్రకటిస్తామని కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్ బాబు తెలియజేశారు.పార్టీ సంస్థాగత ఎన్నికలకు సంబంధించి మండల పార్టీ కన్వీనర్లకు వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రతిపాద నలను కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీ శ్వరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించడం జరుగుతుందన్నారు.తదుపరి ప్రక్రియ పార్టీ ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ మహానాడు లోపే ప్రకటించడం జరుగుతుందన్నారు.



కురుపాం నియోజకవర్గంలో ఆయా మండలాల్లో మండల కన్వీనర్ పదవులకు వచ్చిన ప్రతిపాదనలు మేరకు గరుగుబిల్లి మండలానికి సంబంధించి అక్కేన మధుసూదన రావు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), ద్వారపురెడ్డి సత్యనా రాయణ(సత్తిబాబు), మరడాన నారాయణస్వామిల పేర్లు కన్వీనర్ పదవి కోసం ప్రతిపాదనలు వచ్చా యన్నారు.అదేవిధంగా జి ఎం వలస మండలానికి సంబంధించి పల్ల రాం బాబు,గురాన శ్రీరామమూర్తి నాయు డు,దాసరి రామారావునాయుడు, జోగి భుజంగరావు, లచ్చిపతుల తాతబాబులు కన్వీనర్ పదవి కోసం ప్రతిపాదనలు వచ్చాయన్నారు. కురుపాం మండలంకు సంబంధించి కలిశెట్టి కొండయ్య, బిడ్డిక కడాయి, పత్తిక మాసయ్య, బిడ్డిక యువరాజు, కర్రి శ్రీనివాసరావు, బి శంకర్రావు, జి. రమణమూర్తి ,కొమరాడ మండలా నికి సంబంధించి సెనపతి ఉదయ శేఖర్ పాత్రుడు, నంగిరెడ్డి మధు సూదనరావు,మరడాన కృష్ణమూర్తి నాయుడు, గంట వెంకటనాయుడు, మరడాన వెంకటనాయుడు, బిడ్డిక తమ్మయ్య,గన్ని కృష్ణ,నీరస శ్రీనివాసరావు, గుమ్మలక్ష్మీపురం మండలానికి సంబంధించి పాడి సుదర్శనరావు, మండంగి భూషణ రావు, బిడ్డిక పద్మావతి, తాడంగి రామారావు, తాడంగి లక్ష్మణరావు, అడ్డాకుల నరేష్ ల పేర్లు కన్వీనర్ పదవి కోసం ప్రతిపాదనలు రావడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించే లోపే మండ ల పార్టీ కన్వీనర్లను అధిష్టానం దాదా పుగా ప్రకటించడం జరుగుతుందన్నారు.

## మేజర్ పంచాయతీలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




**చీపురుపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహిస్తున్న "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న వారితో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, వేసవికాలంలో డిహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు ప్రజలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను, సూచనలను బీట్ ధా హీట్ అనే కార్యక్రమం ద్వారా సూచించడం జరిగింది. అంతరం కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవి, ప్రత్యేక అధికారి రాజేశ్వరి, ఎంపీడీఓ యల్. త్రినాధ్ రావు, తహసీల్దార్ పి. రాజారావు, ఈఓపిఆర్డి ఐ. సురేష్, పంచాయతీ కార్యదర్శి ఝాన్సీరాణి, వైసీపీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీ కృష్ణ, బాణాన శ్రీను, ఇప్పిలి తిరుమల, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, పొడుమిటీవలస గణేష్, నాగచైతన్య, దన్నాన సత్యం, కుర్మాకిరణ్, కంచుపల్లి రమేష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా మండలంలోని గొల్లల ములగాం గ్రామంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పని లో పనిచేస్తున్న ప్రదేశంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి వేసవి ఎండలు ఎక్కువగా ఉంటుందని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం సచివాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో గొల్లలములగాం టీడీపీ అధ్యక్షులు గడే సన్యాసప్పల నాయుడు, గంట్యాడ సత్యనారాయణ, అలమండ నరసింహమూర్తి, గడే సత్యనారాయణ, గడే సీతం నాయుడు, కలిశెట్టి రాము నాయుడు, మేకల సత్యం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన తిరంగా ర్యాలీ



**బొబ్బిలి, మే 17, మేజర్‌న్యూస్:** మన దేశ సైనికులకు సంఘీభావంగా శనివారం సాయంత్రం బొబ్బిలి మాజీ సైనికుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత త్రివిధ దళాలు కలిసి ఆపరేషన్ సింధూర్ లో చూపిన ధైర్య సాహసాలకు సంఘీభావంగా బొబ్బిలి పట్టణంలో మాజీ సైనికుల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సూచనలు మేరకు 150 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన ఈ ర్యాలీకి మాజీ మంత్రి మరియు ఏపీ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ శ్రీ ఆర్.వీ.ఎస్.కే.రంగారావు (సుజయ్ నాయన) మరియు మాజీ ఎమ్మెల్యే మరియు బుడా చైర్మన్ శ్రీ తెంటు లక్ష్మ నాయుడు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ గిరడ అప్పలస్వామి, బొబ్బిలి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శ్రీ మరిసర్ల రామారావు, ఉమ్మడి విజయనగరం జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు శ్రీ పాలూరు బాబు, బొబ్బిలి నియోజకవర్గ మాజీ సైనికులు, ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీయెత్తున పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురి కాకుండ జాగ్రత్తలు పాటించాలి



**సీతానగరం, మే 17, మేజర్‌న్యూస్:** ఉపాధి కూలీలు వడదెబ్బకు గురు కాకుండా జాగ్రత్తలు పాటించాలని పెద అంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రమ్య సాయి అన్నారు మండలంలోని లక్ష్మీపురం లో చలివేంద్రం ప్రారంభించి అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉపాధి పనులలో వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ఎండలలో ఎక్కువ సమయం కేటాయించకుండా దగ్గరలో ఉన్న చెట్లు వద్దకు వెళ్లి కొంతసేపు సమయం గడపాలని అలాగే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట నాయుడు ఏఎన్ఎం రమాదేవి ఆశ సచివాలయ సిబ్బంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సబ్బవరం మండలం బాటజంగాలపాలెం గ్రామంలో బీట్ ది హీట్ నినాదంతో నిర్వహించిన కార్యక్రమాలలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పాల్గొన్నారు.

(అనకాపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్)

## పి ఎ సి ఎస్ ల ద్వారా రైతులకు మెరుగైన సేవలు

**– డిసిసిబి సి ఈ ఓ ఉమామహేశ్వరరావు**



**గరుగుబిల్లి, మే17, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని ఉమ్మడి విజయ నగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సి ఈ ఓ సిహెచ్ ఉమామహేశ్వర రావు అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పనితీరును పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం కార్యాల యాలను పరిశీలించడం జరిగింద న్నారు.ఉమ్మడి జిల్లాల పరిధిలో దాదాపు 90 కోట్ల రూపాయల మేర రుణాలకు సంబంధించిన బకాయిలు వసూళ్లు కావలసి ఉందన్నారు. గరుగుబిల్లి మండల కేంద్రంలో డిసిసిబి బ్రాంచ్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామ న్నారు.ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు అవసరమైన రుణా లను అందజేయడం జరుగుతుంద న్నారు.ఈసమావేశంలో డిసిసిబి మేనేజర్ చొక్కాపు రవికుమార్, ఆప్కాబ్ డి పి ఎం గౌరీశంకర్, నోడల్ అధికారి సంతోష్ కుమార్, సూపర్వై జర్ వై శ్రీనువాసరావు,స్థానిక ప్రాథ మిక వ్యవసాయ పరపతి సంఘం ఇన్చార్జి సీఈవో బొచ్చ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చదవడం,వ్రాయడం, మాట్లాడటం విజయానికి సోపానాలు

**– ధ్యానంతో అపార జ్ఞాపక శక్తి కలిగి ఉంటుంది**

**– యువతకు ఉద్బోధ చేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి జె మురళి**



**గరుగుబిల్లి, మే 17, మేజర్‌న్యూస్:** చదవడం వ్రాయడం మాట్లాడడం విజయానికి సోపానాలు అని... అదే విధంగా ధ్యానముతో అపార జ్ఞాపక శక్తి కలిగి ఉంటుందని విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి జె మురళి యువతకు ఉద్బోధ చేశారు. మండల పరిధిలోని తోటపల్లిలో జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ డొల్లు పారినాయుడు ఆధ్వ ర్యంలో 3 రోజుల పాటు జరిగిన కెరీర్ గైడెన్స్ శిక్షణా కార్యక్రమం శనివారం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అక్షరాస్యతలో వెనుక ఉన్న ఉత్తరాంధ్ర నుండి ఎక్కువ మంది ఉన్నత చదువులు చదివి సివిల్ సర్వీసు ఉద్యోగాలతో పాటు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేయాలని కోరారు.శిక్షణా కార్యక్రమానికి హాజరైన యువతీ యువ కులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టి సలహాలు ఇవ్వడం ద్వారా ప్రోత్సా హం అందిస్తానని ఈసందర్భంగా హామీ ఇచ్చారు.శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉన్న మా దగ్గరకు వచ్చి, అనేక బోధనా పద్ధతులు ద్వారా అవగాహన కల్పిస్తున్న విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి జె మురళికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలోనే ఉంటూ వ్యవసాయం, కుటీర పరిశ్రమలు ద్వారా కూడా స్వయం సమృద్ధి సాధించవచ్చని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో విజయనగరం మహారాజా ఇంజనీ రింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మోహన్ కుమార్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత చీఫ్ మేనేజర్ లక్ష్మణరావు, యూనియన్ బ్యాంకు విశ్రాంత చీఫ్ మేనేజర్ ఉదయ భాస్కర్,శ్రీధర్ నాయుడు, సోమ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యం



**చింతపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** కిషోర్ బాలికలు మంచి పౌష్టికాహారం తీసు కోవడం ద్వారా రక్తహీనతను తగ్గించుకోవచ్చునని స్థానిక ఐసిడిఎస్ సి డి పి ఓ జీవి రమణ రమణి అన్నారు. చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీ లోని సిరి పురం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోర్ వికాసం వేసవి సెలవుల కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భం గా ఆమె మాట్లా డారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారంను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిం చారు. బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలను కిషోర్ బాలికలకు ఈ సందర్భంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఏ సిడిపిఓ ఎం రామలక్ష్మి, అంగన్వాడి సూపర్ వైజర్ లు అప్పల నరసమ్మ, గౌహరున్నీసా , అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తో పాటు , అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మనమంతా వైయస్సార్సీపి కుటుంబం

**– వివాహ వార్షికోత్సవంలో**

**మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



**విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్:**జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేసే మనమంతా వైయస్సార్సీపి కుటుంబమని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.

దక్షిణ వైసీపీ శ్రేణులకు కొండంత అండగా వాసుపల్లి సేవలందిస్తున్నారు. వారికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తూ కష్టాల్లో.. శుభకార్యాల్లో కూడా వారితో పాలుపంచుకుంటున్నారు. దీనిలో భాగంగా శనివారం సాయంత్రం 27వ వార్డు వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ పిల్లి అజయ్ రెడ్డి పిల్లి రజిని రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. తిరుమల తిరుపతి శ్రీవారి చిత్రపటాన్ని బహుకరించి దంపతులకు దీవెనలు అందజేశారు. దక్షిణంలో పార్టీ ప్రతిష్టకు నిరంతరం సేవలు అందించడంతోపాటు, వైఎస్ఆర్సిపి బలోపేతానికి తనతో నమ్మకంగా నడిచే దక్షిణ వైసీపీ శ్రేణులకు వాసుపల్లి గణేష్ కుమార్ బంధువులా తోడుంటున్నారు.

వైయస్సార్సీపి కుటుంబంతో కలిసి భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు 27 వార్డ్ ప్రెసిడెంట్ నీలపు సరవేశ్వర రెడ్డి, జీరు గురుమూర్తి, అప్పలరాజు,గంగాధర్, మౌలేష్, పలికాల వీరాజు, లక్ష్మి, కుమారి, పదనాభం రాజా తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా తిరంగా ర్యాలీ



**అరకులోయ, మే 17, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ విజయానికి సంఘీభావంగా అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు,ప్రజా సంఘాల నిర్వాహకులు,విద్యార్థులు, వర్తకులు శనివారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని కూటమి నాయకుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అన్ని వర్గాల ప్రజలు ఇక్కడ జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించి అమరులైన వారికి నివాళులర్పించారు. ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్,నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్ను దొర నేతృత్వంలో స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద ప్రారంభమైన తిరంగా ర్యాలీ ప్రధాన రహదారి మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు నినాదాలతో కొనసాగింది. ఇండియన్ ఆర్మీ జై జై,అమర్ రహే,అమర్ రహే,వీర జవాన్లు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్ను దొర మాట్లాడుతూ భారతదేశ జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడానికి భారతదేశ ప్రజలందరూ ఐక్యమత్యంగా కలిసి మన దేశం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా సంఘాల కార్యనిర్వాహకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,వర్తకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి రైల్ రోకోను జయప్రదం చేయండి



**అరకులోయ, మే 17, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు ఆదివాసులతో భర్తీ చేసే అంశంపై స్పష్టమైన ఉత్తర్వులు ఇంతవరకు జారీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 19వ తేదీ సోమవారం తలపెట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు కుడుముల. కాంతారావు, కిల్లో.సురేంద్ర, పొద్దు.బాలదేవ్,కొర్రా.ప్రసన్న, జాన్ బాబు, గుజ్జెల.సురేష్, కిల్లో. దాసు, సుశీల, కాంగు శుభశర్మ, కాసులమ్మ కోరారు. స్థానిక గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు శనివారం సమావేశమై పలు ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ పథకాన్ని రూపొందించారు.ఈ సందర్భంగా ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ అరకులోయలో చేపట్టనున్న రైల్ రోకో కార్యక్రమంలో ప్రతి ఒక్క గిరిజనుడు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈనెల 20వ తేదీ మంగళవారం జరిగే క్యాబినెట్ సమావేశంలో మెగా ఏజెన్సీ డీఎస్సీ నుంచి ఏజెన్సీ ప్రాంత టీచర్ల పోస్టులు మినహాయించాలని డిమాండ్ చేశారు.తమ కోర్కెలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం దిగి రాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కాంతారావు, సురేంద్ర, బాలదేవ్, కాంగు శుభశర్మ, కాసులమ్మ, ప్రసన్న, సుశీల, సురేష్, జాన్ బాబు, దాసు హెచ్చరించారు.

## సీతానగరం ఎంపీడీవోగా ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



**సీతానగరం మే 17 మేజర్ న్యూస్:** సీతానగరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంఎల్ఎన్ ప్రసాద్ శనివారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు రెగ్యులర్ ఎంపీడీఓగా పనిచేసిన పాండ్రింకి త్రివిక్రమరావు కొన్ని సాంకేతిక కారణాలతో దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి కె కుమార్ వర్మ గత 13 రోజులుగా ఇన్చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎంఎల్ ఎన్ ప్రసాద్ గతములో ఇక్కడే పర్యవేక్షకులుగా పనిచేస్తుండగా గతనెలలో ఆయనకు రెగ్యులర్ ఎంపీడీఓగా పదోన్నతిరాగా పాచిపెంటలో ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు. పాచిపెంటలో ఎంపీడీఓగా పనిచేసిన ప్రసాద్ కు సీతానగరం ఎఫ్ ఏ సి ఎంపీడీఓగా నియమిస్తూ జిల్లాపరిషత్ అధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన శనివారంనాడు సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. మండలంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలులో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందరి సహాయ సహకారాలతో మండలాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తానన్నారు. కొత్తగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఎం ఎల్ ఎన్ ప్రసాద్ ను మండల పంచాయితీ విస్తరణ అధికారి కుమార్ వర్మ, పర్యవేక్షకులు వెంకటరావు, జూనియర్ అసిస్టెంట్ రామినాయుడు, టైపిస్ట్ దుర్గాప్రసాద్ మండల పరిషత్ సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. ప్రసాద్ కు మండలంలోనిఅధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధపార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ ఉమా సోమేశ్వరాలయం ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమం



**బొబ్బిలి, (సీతానగరం):మే 17: మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంలోని కృష్ణారాయిపురం గ్రామంలో శనివారం శ్రీ సోమేశ్వరాలయం ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమం శనివారం, ఆదివారం, సోమవారం మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ మేరకు మొదటి రోజు కంకణాలు ధరించిన దంపతులు తో ముఖ్యం గా మహిళలు కళసాలు ను తలమీద పెట్టుకొని ఊరేగింపు లో పాల్గొన్నారు.అలాగే మగవారు పూలు, తులసి దండలు పట్టుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ముందుగా విగ్రహాలను నాటు బళ్ళు పై ఉంచి ఊరేగించడం జరిగింది. ఈ ప్రతిష్ట కార్యక్రమం అగణిత యజ్ఞ యాగ కర్త శ్రీ ఎస్.వి.ఎల్.ఎన్. శర్మ యాజి గారు ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో ప్రజలు విశేషం గా పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ను ఢీకొన్న వ్యాన్-ముగ్గురికి గాయాలు

**సీతానగరం, మే 17, మేజర్న్యూస్:** మండలంలో శనివారం నాడు ద్విచక్ర వాహనాన్ని వ్యాన్ ఢీకొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలు తగిలాయి. సీత నగరం ఎస్సై రాజేష్ అందించిన వివరాలు ప్రకారం కృష్ణరాయపురం గ్రామానికి చెందిన ముగ్గురు తమ గ్రామం నుండి మోటార్ సైకిల్ పై వెళుతున్న వ్యక్తులను కింతలవానిపేట జంక్షన్ వద్దకు వచ్చేసరికి బొబ్బిలి నుంచి పార్వతీపురం వైపు వెళ్తున్న వ్యాన్ ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ పై వెళ్తున్న ముగ్గులు రోడ్డుపై పడిపోవడంతో దెబ్బలు తగిలాయి . ముగ్గురిని స్థానిక సహకారంతో బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రులు తరలించడం జరిగింది . ఈ సంఘటనపై మోటార్ సైకిల్ నడిపిన కౌశిక్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## పార్వతీపురం తహసీల్దార్‌పై ఫిర్యాదులు వెల్లవ





**పార్వతీపురం, మే 17, మేజర్ న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయానికి ఎవరు వచ్చినా యమ్మెర్వో నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, ఉద్యోగులు ప్రజాసేవకులు కానీ, ప్రజలకు యజమానులు కాదని చేసిన మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసిల్దార్ అవినీతిపై ప్రశ్నించడానికి వచ్చిన పార్వతీపురం మండల ప్రజలుములగ , అడ్డాపుశీల, కృష్ణపల్లి, బండపల్లి, వెంకంపేట తదితర గ్రామాల ప్రజలు తమ దగ్గర్నుంచి లక్షల్లో వసూలు చేసి తమ భూములు సంబంధించి పనులు ఎమ్మార్వో జయలక్ష్మి చేయలేదని ఆరోపించారు .వెంటనే ఎమ్మార్వోపై చర్యలు తీసుకుని తమ సమస్యలు పరిష్కరించాలని కోరిన ప్రజలు కోరారు.పార్వతీపురం మండలంలోని బాధితులందరూ శనివారం ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చారు.తాసిల్దార్ రాక కోసం సుమారు రెండు గంటల నుంచి బాధితులందరూ కార్యాలయం వద్ద ఎదురుచూపులుచూసారు.ఎంతసేపటికి ఎమ్మార్వో జయలక్ష్మి కార్యాలయానికి రాకపోవడంతో బాధితులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చి బాధితులతో మాట్లాడారు. అనంతరం సబ్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూఎమ్మార్వో జయలక్ష్మి పై వచ్చిన అవినీతి ఆరోపణపై ఎంక్వయిరీ చేసి రిపోర్టును కలెక్టర్ కి సబ్మిట్ చేస్తామన్నారు..పార్వతీపురం మండలంలోని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై దర్యాప్తు చేపడతా మణి ఎమ్మార్వో కార్యాలయంలో పనులు సకాలంలో జరగట్లేదని, ప్రజలను సరిగ్గా పట్టించుకోవడంలేదని ఎమ్మార్వో పై ఫిర్యాదులు అందాయి అని అన్నారు.

## 'చెట్లుతోనే మానవ మనుగడ'



**బాడంగి, మే 17, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని లక్ష్మీపురం గ్రామ పంచాయితీలో మొక్కలు నాటే కార్యక్రమంను ఎంపీటీసీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో విజయవంతం చేసారు దీనిపై గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో ప్రజల విశేష భాగస్వామ్యం విశేషంగా గుర్తించదగ్గదని ఆయన అన్నారు ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణానికి కలుగుతున్న ప్రయోజనాలు అమూల్యమైనవని మొక్కలు మన వాతావరణాన్ని శుద్ధి చేస్తూ, వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆక్సిజన్ ఉత్పత్తిలో చెట్ల భాగస్వామ్యం మన ఆరోగ్యానికి అద్భుతంగా ఉపయోగపడుతుంది.మొక్కలు నాటడం వలన పర్యావరణ సమతుల్యత కాపాడటం,వాతావరణ మార్పులకు ప్రతిఘటించే శక్తిని పెంచడం,భూఉదరాల నిరోధంజలచర, వనచర ప్రాణులకు ఆశ్రయంభూగర్భ జలాల నిల్వ పెరగడం,తాపన ఉష్ణోగ్రతలు తగ్గించి సమతుల్య వాతావరణాన్ని అందించడం, చెట్లు వలన ఎంతో ప్రయోజనం ఉంది కనుక "ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్క నాటితే భవిష్యత్తు తరాలకు అందమైన జీవన వాతావరణాన్ని అందించగలుగుతాం" అన్నారు. పచ్చదనమే పరిరక్షణకి మార్గం. అందుకే, ప్రతి మనిషి బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలి. భూమిపై జీవం నిలవాలంటే చెట్లే ప్రాణాధారం. ఇది తెలుసుకున్న ప్రతి మనిషి ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలి. "పచ్చగా ఆలోచిద్దాం –పచ్చదనంగా జీవిద్దాం!" – ఇదే ఈ ఉద్యమానికి నినాదం! కూటమి ప్రభుత్వం ధ్యేయం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ గ్రామ సర్పంచ్ జె.ఆనందరావు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తిరంగ ర్యాలీ




**పాలకొండ, మే 17, మేజర్ న్యూస్:** ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తానీయులను మట్టి కరిపించిన భారత్ సైనికులకు అందరం అండగా ఉంటామంటూ పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ మన భారతదేశం కోసం అనునిత్యం శ్రమిస్తూ ప్రత్యర్థులను మట్టి కరిపిస్తూ తమ ప్రాణాలను సైతం అర్పిస్తున్న భారత సైనికుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. భారత్ పై దాడి చేసిన పాకిస్తాన్ ను ఆపరేషన్ సింధూర్ ద్వారా ఎదురుదాడి చేసి విజయవంతం అయిన సందర్భంగా భారత త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆధ్వర్యంలో శనివారం నాడు జాతీయ జెండాలు పట్టుకొని సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాలకొండ పట్టణంలోని శ్రీ కోట దుర్గ అమ్మవారి ఆలయం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకైతే జాతీయగీతం విన్నా, జాతీయ పథకం చూసినా నాలో తెలియని ఉత్తేజం వస్తుందని, దాన్ని స్ఫూర్తిగా తీసుకొని మన భారతీయ సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీకి పిలుపునివ్వడం జరిగిందని, ఈ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. మన భారత ప్రభుత్వం మన జవాన్లకు అత్యాధునికరణ మిస్సయిల్స్ ను అందించడం ఆనందంగా ఉందని, ఈ కారణం వల్లే ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం జరిగిందని, ఇది చాలా ఆనందించదగ్గ విషయం అన్నారు. ఇండియాతో పెట్టుకుంటే నామరూపాలు లేకుండా చేస్తామని మన సైనికులు పాకిస్థాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా రుజువు చేశారన్నారు. మనం తలచుకుంటే ప్రపంచ పటంలో పాకిస్తాన్ మ్యాప్ ను తొలగించే శక్తి ఉందన్నారు. ఆపరేషన్ సింధూర్ కి ప్రధాన నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరోసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అన్నారు. అలాగే ఈ సంఘీభావ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, ఇదే స్ఫూర్తితో మన భారతదేశాన్ని అందరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం, ఖరీఫ్ ప్రణాళిక కార్యక్రమం



**కశింకోట, మే 17, మేజర్న్యూస్:** కశింకోట మండలం రామన్నపాలెం మరియు విస్సన్నపేట ప్రకృతి వ్యవసాయం మరియు ఖరీఫ్ వ్యవసాయం కార్యక్రమం భాగంగా రైతులకు 30 రకాల నవధాన్యాలు మరియు 30 రకాల విత్తనాలు వేయడం వల్ల అలాగే ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూమి ఆరోగ్యం బాగుంటుందని చెప్పడం జరిగింది. అలాగే ప్రతి ఒక రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని పి ఎం డి ఎస్ వెయ్యాలని టీ ఎం డి ఎస్ వేయడం వల్ల ఖర్చులు తగ్గుతాయని ఈ కార్యక్రమంలో చెప్పడం జరిగింది. అలాగే గ్రామ సర్పంచ్ ఉప్పునూరు మాణిక్యం కూటమి నాయకుడు సిహెచ్ శ్రీను చేతుల మీదగా సత్యారావు, ఆవాల అప్పారావు, మండే వరలక్ష్మి, గొల్లవెల్లి అప్పారావు కు ఉత్తమ రైతులు ప్రకటించి మరియు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి హెచ్ ఏ చంద్రశేఖర్ వి ఓ ఎ, ఒ బీ మహిళ సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చిలకల మామిడి గ్రామంలో ఫారం పాండ్ నిర్మాణం పరిశీలన

**: ఎం పి డి ఓ శ్రీనివాసరావు**



**చింతపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** మండలంలోని చిలకల మామిడి గ్రామంలో చేపడుతున్న కాంపౌండ్ ఫారం పాండ్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి యుఎస్ వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు చింతపల్లి మండలం చిలకల మామిడి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులతో చేపడుతున్న నిర్మాణ పనులను, ఆ పథకం ఏపీఓ రాజుతో కలిసి ఈ ఫారం పాండ్ నిర్మాణ పనులను శనివారం పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం సిబ్బందికి కార్మికులకు పలు సూచనలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న సిబ్బందికి ఎండ తీవ్రతకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవా లని ఆయన సూచించా రు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో త్రాగునీరు ఎక్కువ సార్లు తీసుకోవలసినదిగా సూచించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పై అవగాహన ర్యాలీ



**చింతపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చింతపల్లిలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం లో భాగంగా చింతపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది, సచి వాలయ సిబ్బంది, గ్రామంలోని పాత బస్టాండ్ కూడలిలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు .ఈ కార్యక్రమం లో నీటిని పొదుపుగా వాడాలని, కాలుష్యం నియంత్రించాలని, ప్లాస్టిక్ ను వాడరాదని, చెట్లు పెంచాలని, ఈ సందర్భంగా వారు గ్రామస్తులకు తెలియ జేశారు. అలాగే ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం లో భాగంగా ప్రతిజ్ఞ చేశారు.అదే క్రమంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, రోగు లకు మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టి లో ఉంచుకొని, పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద ప్రజల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లీ,మండల పరిషత్ కార్యా లయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తోపాటు అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు ఆటలు పోటీలు



**డుంబ్రిగుడ, మే17, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరాల భాగంగా శనివారం గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి- పర్యావరణాన్ని కాపాడండి

**-ఎంపిటిసి గీత**



**డుంబ్రిగుడ, మే 17, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని పోతంగి పంచాయితీ ఎంపిటిసి గీత, అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జలపాత సమీపంలో గల పెదపాడు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపుల అరకు రేంజ్ అధికారి పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం అటవీశాఖ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ గీత, సర్పంచ్ వెంకట్రావు మొక్కలు నాటారు. అనంతరం ఎంపీటీసీ గీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంతరించిపోతున్న అడవులను కాపాడేందుకు మొక్కలు నాటాలని చెప్పారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి మొక్కలు పెరిగే వరకు వాటిని కాపాడవలసిన బాధ్యత కూడా అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింహాచలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరసురం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిన్నస్వామి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు సింహాద్రి, ఏం అప్పన్న ఫారెస్ట్ సెక్షన్ అధికారి, పి ఉద్దంగి ఫారెస్ట్ బీట్ అధికారి, కే. రేణుక ఫారెస్ట్ బీట్ అధికారిని. గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## 11 లక్షల వ్యయంతో ఎల్ఈడి బల్బులు పంపిణీ

**- నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత**

**- అరకు ఎంపీ తనుజరాణి.**



**డుంబ్రిగుడ, మే 17 ,మేజర్‌న్యూస్:** ఎంపీ నిధుల నుంచి 11 లక్షల వ్యయంతో ఎల్ఈడి బల్బులు పంపిణీ చేస్తున్నట్లు అరకు ఎంపీ తనుజరాని అన్నారు. మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం 18 పంచాయితీల సర్పంచులు, ఎంపిటిసి లకు, కార్యదర్శులకు ఎల్ఈడి బల్బులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు . మండల వ్యాప్తంగా 256 వీధి. దీపాలను పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతి మారుమూల గిరిజన గ్రామాలకు వెలుగులు కల్పించాలని మండల ప్రజా ప్రతినిధులకు ఆమె సూచించారు. పంపిణీ చేసిన బల్బులు ప్రతి గ్రామాల గిరిజనలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఈశ్వరి, జడ్పిటిసి జానకమ్మ, వైస్ ఎంపీపీ లలిత, ఆనందరావు, ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోండి

**డుంబ్రిగుడ, మే 17, మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని సిపిఎం సర్పంచ్ పాంగి సునీత పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా గ్రామ పంచా యతీ కార్యలయంలో అవగా హన సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన లబ్దిదారుల నుంచి కొత్త రేషన్ కార్డు దరఖాస్తులు, రేషన్ కార్డుల విభజన, రేషన్ కార్డులో పేర్లు నమోదుకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇప్పటికే సచివాలయ ఉద్యోగులు ప్రతి రెవెన్యూ గ్రామంలో అవగాహన కల్పించి ప్రత్యేక శ్రద్ధతో ధరఖాస్తులు స్వీకరిస్తున్నారనీ సర్పంచ్ తెలియజేశారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, సచివాలయ ఉద్యోగులకు వారు అందిస్తున్న సేవలకు గాను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జ్యోత్స్న ,గసభ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్,వార్డుమెంబర్స్ పాంగి. సత్యనారాయణ, డొడక. రాజు ,డిజిటల్ అసిస్టెంట్ క్రృష్ణ ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్, వెటర్నరీ అసిస్టెంట్ అప్పారావు, వార్డుమెంబర్స్ మోహన్ దాస్, ఫీసా ఉఫాధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బస్ షెల్టర్ స్థలం ఆక్రమించవలసిన అవసరం మాకు లేదు

**- మా భూములు కలసి ఉండబట్టే స్పందిస్తున్నా.**

**- అంతర్ల గ్రామంలో బస్ షెల్టర్ ఆక్రమణ పై పిర్యాదు వార్త పై ఖండన.**

**: కవడం కాసులమ్మ..**



**చింతపల్లి, మే 17, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లో నీ అంతర్ల గ్రామంలో ఉన్నటు వంటి బస్ షెల్టర్ స్థలంను ఆక్రమించుకోవలసిన అవసరం తమకు లేదని, అంతర్ల గ్రామానికి చెందిన కవడం కాసులమ్మ అన్నారు.ఈ మేరకు అంతర్ల గ్రామంలో బస్ షెల్టర్ కు ఆనుకొని తమ భూములు కలసి ఉండబట్టి స్పందిస్తున్నానని ఆమె అన్నా రు.ఇలాఉండగా జాతీయ రహదారి విస్తరణ నిర్మాణ పనులలో భాగంగా అంతర్ల గ్రామంలోని బస్సు షెల్టర్ తొలగింపు నకు గురి కావడంతో, ఆ స్థలాన్ని మరో వ్యక్తి ఆక్రమిస్తున్నం దున అడ్డుకోవడం జరిగిందని స్థానిక యువకులు మండల రెవిన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శి తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో, వివిధ పత్రికలలో ప్రచురిం చిన కథనాలపై కవడం కాసులమ్మ స్పందించారు. బస్సు షెల్టర్ వద్ద తమకు చెందిన భూములు ఉన్నాయని, తాము ఎవరి వద్ద కబ్జా చేయవలసిన అవసరం లేదని, పత్రికలలో ప్రచురితమైన కథనాలతో మనస్థాపానికి గురయ్యానని, పత్రికలలో వార్త ప్రచురించే ముందు వాస్తవాలను తెలుసుకొని ప్రచురించాలని కోరుకుంటున్నట్లు శనివారం ఆమె తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా విద్యా కిట్లు పంపిణీ చేయాలి

**- జిల్లా సమగ్ర శిక్ష పిఓ స్వామి నాయుడు**



**అరకులోయ,మే 17, మేజర్‌న్యూస్:** పాఠశాలలకు ప్రణాళికాబద్ధంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను పంపిణీ చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ స్వామినాయుడు ఆదేశించారు.స్థానిక కంతబాంసుగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్ల స్టాక్ పాయింట్ ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ స్వామినాయుడు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థినీ, విద్యార్థుల నమోదు సంఖ్య ఆధారంగా విద్యా కిట్లను సరఫరా చేయాలన్నారు. విద్యాభ్యాసం కోసం పాఠశాలల్లో చేరే బాల, బాలికల సంఖ్యను పరిగణలోకి తీసుకొని ప్రధానోపాధ్యాయులకు విద్యా కిట్లు అందజేయాలని మండల విద్యాశాఖాధికారులను ఆయన సూచించారు.వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన ఈ విద్యా కిట్ల పంపిణీలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి భవిత కేంద్రంలో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గిరిజన ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల కార్యనిర్వాహకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారంతో గ్రామాల్లో గల దివ్యాంగులను గుర్తించే ప్రక్రియకు శ్రీకారం చుట్టాలని ఐ ఈ ఆర్ పి బొర్రా.అజయ్ కుమార్ కు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ స్వామి నాయుడు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ 1, 2 అధికారులు వంతల.త్రినాధరావు,పి. భారతిరత్నం,మండల స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసుదేవ్,రమేష్, శ్యాంసుందర్,బలరాం, మాణిక్యమ్మ,పద్మ,లోవతల్లి తదితరులు పాల్గొన్నారు.

సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లో మాత్రమే

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

**– జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాలలో యధాతథంగా PGRS కార్యక్రమం నిర్వాహణ**

**– విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్.**



**విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ పదవికి 2025 మే 19వ తేదిన సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లో ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశం జరుగనున్న నేపథ్యంలో పోలీసు వారు చేపట్టబోయే రక్షణ చర్యల కారణంగా, సోమవారం నిర్వహించవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (Public Grievance Redressal system-PGRS) కార్యక్రమాన్ని జివిఎంసి ప్రధాన కార్యాలయం లో మాత్రమే రద్దు చేయడమైనదని, విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, జీవీఎంసీ అన్ని జోనల్ కార్యాలయాలలో సోమవారం అనగా మే 19వ తేదిన ఉ.గం.11.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (PGRS) కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగునని విశాఖ జిల్లా కలెక్టర్, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్.ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జీవీఎంసీ జోనల్ కార్యాలయాలలో, అలాగే కలెక్టర్ కార్యాలయంలో జరుగనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు మే 19వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు అర్జీలు/వినతులు ద్వారా సమస్యలను తెలియపరుచు కోవచ్చునని నగర ప్రజలకు విశాఖ జిల్లా కలెక్టర్ ,జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ తెలియచేశారు.

# నెహ్రూనగర్ లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం



**ఆరిలోవ, మే 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పరిధిలో గల నెహ్రూ నగర్ వద్ద ప్రతి నెలలో 3 వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ – సర్వేక్షన్ వారోత్సవాలలో భాగంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రతకు కొంత సమయం కేటాయించాలి, ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి అదేవిధంగా ఈ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయటికి రావద్దని, వడదెబ్బ తగిలితే ఓ.ఆర్.ఎస్ పౌడర్ కలిపిన నీటిని త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం , విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు , వార్డు సెక్రటరీ పోతిన భరత్, వార్డు ఉపాధ్యక్షులు కొత్తలి గోపాల్, రాగుల తిమోతి, రాపర్తి గణపతి, సచివాలయం శానిటేషన్ సిబ్బంది, సూపర్వైజర్లు,ఆర్పీలు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న హెూంమంత్రి అనిత



**అక్కయ్యపాలెం, మే 17, మేజర్‌న్యూస్:** ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత మరోసారి మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి స్వయంగా సపర్యలు చేశారు. ఈ ఘటన విశాఖపట్నంలో చోటుచేసుకుంది. విశాఖ నగరంలోని తాడిచెట్లపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగి అచేతన స్థితిలో పడిన ఓ యువకుడిని చూసి హెూం మంత్రి అనిత చలించిపోయారు. అటుగా ఎయిర్ పోర్ట్ కు వెళుతున్న ఆమె ఘటనను చూసి తక్షణమే కాన్వాన్ని ఆపి సహాయక చర్యలు చేపట్టారు. ఘటన స్థలానికి వెళ్లి గాయాలపాలైన ఓ వృద్ధురాలు సహా పలువురికి ఏం కాదమ్మా..అంటూ ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించడం కోసం సమీప హాస్పిటల్ కు తరలించాలని పోలీసులను ఆదేశించారు.

# పరిసరాల శుభ్రత మన అందరి బాధ్యత

**– కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**




**విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డులో ప్రతి నెల మూడవ శనివారం జరిగే కార్యక్రమంలో భాగంగా ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ దగ్గర స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రతకు కొంత సమయం కేటాయించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని తెలిపారు.ఎండ సమయంలో బయటికి రావద్దని, వడదెబ్బ తగిలితే ఓఆర్ఎస్ నీటిని త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు సచివాలయం సెక్రటరీలు సూపర్వైజర్లు ఆర్పీలు కూటమి నాయకులు వాసు అడ్డూరి రమణ,పైడ్రాజు అప్పారావు మాధవ్ సాహు తదితరులు పాల్గొన్నారు.

# విమ్స్ లో రోగులకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ పంపిణీ

**– విమ్స్ డైరెక్టర్ రాంబాబు**



**ఆరిలోవ, మే 17, మేజర్‌న్యూస్:** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్ ) నందు శనివారం రోగులకు మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లను డైరెక్టర్ డాక్టర్. కే. రాంబాబు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విమ్స్ డైరెక్టర్ డాక్టర్. కే. రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల థీమ్ అయిన బీట్ ద హీట్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు వేసవి వేడి నుంచి ఎలా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు. శరీరం డిహైడ్రేషన్ కాకుండా ఓఆర్ఎస్, మజ్జిగ వంటి పానీయాలను సేవిస్తుండాలని సూచించారు.శరీరానికి చల్లదనాన్ని కలిగించే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**: కార్పొరేటర్ స్టాలిన్**



**గాజువాక, మే 17, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జీవీఎంసీ సిపిఐ ఫ్లోర్ లీడర్, 72 వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్ పిలుపునిచ్చారు . శనివారం వార్డు పరిధిలోని చిన గంట్యాడ ఎలిమెంటరీ స్కూల్ ఆవరణలో స్టాలిన్ మొక్కలు నాటారు . అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా బీట్ ది హీట్ కార్యక్రమాన్ని చేపట్టిందని , వేడిని ,కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలు నాటాలని నిర్ణయించిందని అన్నారు .ప్రతి నెల 3 వ శనివారం తప్పని సరిగా మొక్కలు నాటాలని అన్నారు . మొక్కలు నాటడం తో కాలుష్యాన్ని కూడా అరిక ట్ట వచ్చన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ , మహిళా సమాఖ్య నేత అప్పా రీ శ్రీలక్ష్మి , జీ.వి.ఎం సి ఏ.డి.ఎం సి సూర్యనారాయణ , శానిటరీ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రావు, సెక్రటరీ లు శివ , సత్యవేణి , సిబ్బంది గౌరీ ,స్థానిక పెద్దలు సిరస పల్లి కృష్ణ ,అప్పల నాయుడు పాల్గొన్నారు

# సమ్మెతో ప్రతిఘటిస్తాం - ఉక్కు అఖిలపక్ష కార్మిక సంఘాల హెచ్చరిక




**గాజువాక, మే 17, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సమ్మెతో ప్రతిఘటిస్తామని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. శనివారం స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట విశాఖ స్టీల్ ప్లాంట్ లో మే 20 సమ్మె ప్రాధాన్యతను వివరిస్తూ సమావేశం నిర్వహించారు. ధర్నాకు ముందుగా డిమాండ్ బ్యాడ్జీలను, సమ్మె గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఉద్దేశించి ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ యాజమాన్య వైఖరికి వ్యతిరేకంగా మే 20 విశాఖ స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యవర్గ సభ్యులు మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు సమ్మెను విరమించిన నేడు విశాఖ స్టీల్ ప్లాంట్ లో యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమ్మె జరుగుతోందని ఆయన వివరించారు. సమ్మెకు ప్రధాన కారణం కార్మికులకు సకాలంలో పూర్తి వేతనాలు చెల్లించడానికి కూడా యాజమాన్యం నిరాకరించడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. నిర్వాసితుల త్యాగాన్ని అపహాస్యం చేసే విధంగా నేడు యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులను ఉపాధి అప్రజాస్వామికంగా తొలగిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి చర్యలను యాజమాన్యం అనుసరిస్తే సమ్మెతో ప్రతిఘటిస్తామని ఆయన హెచ్చరించారు.ఎక్కడా లేనివిధంగా ఉక్కునగరంలో కరెంటు చార్జీలను పెంచి కార్మికులను మరింత ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన అన్నారు. కనుక దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం విభాగాల వారీగా నిర్ణయించుకుని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ను తన తాబేదారులకు కట్టబెట్టాలని ఆలోచన నుండి విరమించలేదని ఆయన అన్నారు. ప్యాకేజీ పేరుతో విశాఖ స్టీల్ ప్లాంట్ కు మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మే 20వ తారీకు జరిగే సమ్మెకు పూర్తి సంఘీభావాన్ని ఆయన తెలియజేశారు. స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు కె ఎస్ ఎన్ రావు, పి వి రమణమూర్తి, యు రామస్వామి, జి గణపతి రెడ్డి, డివి రమణారెడ్డి, రామ్ కుమార్ మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కార్మిక వర్గం సమ్మె జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. స్టీల్ ఎస్సీ ఎస్టీ అధ్యక్షులు బి తౌడన్న, ఓబిసి అధ్యక్షులు బి అప్పారావు, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, పుల్లారావు, కె సత్యనారాయణ, గంగాధర్, వి ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, ముని వెంకటరమణ, యు వెంకటేశ్వర్లు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్ర అమరులైన సైనికులకు ఘన నివాళి



**గాజువాక, మే 17, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు పురస్కరించుకొని గాజువాక నియోజకవర్గం కూటమి పార్టీల ఆధ్వర్యంలో గాజువాకలో తిరంగా యాత్ర నిర్వహించారు. ఆపరేషన్ సింధూరిలో అమరులైన వీరులకు ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన గాజువాక ఇన్చార్జ్ కోన తాతారావు, బిజెపి ఇన్చార్జ్ కరణం రెడ్డి నరసింహారావు మాట్లాడుతూ కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా దేశ సమైక్యత, సమగ్రతలకు ప్రతీకలగా ఇటువంటి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనిక సోదరులకు నివాళులర్పించాలని అన్నారు. ఆపరేషన్ సింధూరిలో భాగంగా తమ సింధూరం ఈ దేశం కోసం త్యాగం చేసిన ఘనత అమరులైన సైనిక సోదరుల సతీమణులు, అమరులైన సైనిక సోదరుల తల్లిదండ్రులకు దక్కుతుందన్నారు . పాకిస్తాన్ దుచ్ఛర్యలను సమర్థవంతంగా తిప్పి కొట్టి భారత సైనికుల పోరాటపటిమను ప్రపంచానికి చాటిన త్రివిధ దళాల సైనిక సోదరులకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పుచ్చ విజయ్ కుమార్, 87వ వార్డు కార్పొరేటర్ బోండా జగన్, 79 వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, జనసేన రాష్ట్ర నాయకులు గడసాల అప్పారావు,గంధం వెంకటరావు, చెరుకూరు నాగేశ్వరరావు టిడిపి నాయకులు 66వ అధ్యక్షులు గోమాడ వాసు, 72 వార్డు అధ్యక్షులు అక్కిన లక్ష్మణరావు, 74వ అధ్యక్షులు వియ్యపు కొండబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వశుద్ధి అనంత లక్ష్మి, జనసేన వార్డు ఇన్చార్జ్ రౌతు గోవిందరావు, కాజా శ్రీనివాసరావు, గవర సోమశేఖర్, బిజెపి నాయకులు గూడూరు శంకర్రావు, బోండా ఎల్లాజీ అధిక సంఖ్యలో టిడిపి జనసేన భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## పారిశ్రామిక సమ్మె జూలై 9 కు మార్పు




**భీమునిపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** మే 20 తేదీన అఖిల భారత కార్మిక సంఘాలు పిలుపుమేరకు జరగవలసిన పారిశ్రామిక సమ్మెని, 2025 జూలై 9 తేదీకి మార్చడం అయినదని సీఐటీయూ భీమిలి ఏరియా కార్యదర్శి ఆర్. ఎస్. ఎన్. మూర్తి తెలిపారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా అఖిల పక్ష కార్మిక సంఘాలు ఉమ్మడి వేదికగా నిర్ణయించడం అయినది కార్మికులు రైతులు ప్రజలు సమస్యలపై ముఖ్యంగా నాలుగు లేబర్ కోడ్స్ పై కార్మిక రైతు ప్రజా వ్యతిరేక రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఈ సమ్మె తలపెట్టడం జరిగిందని, జూలై 9వ తేదీ నాటికి కార్మికులు రైతులు ప్రజలు సమ్మెకు సిద్ధంగా ఉండాలని సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి ఉపాధ్యక్షులు, ఎస్. అప్పలనాయుడు, పంపాన సూర్యనారాయణ తెలియజేశారు.

## బొగ్గు రోడ్లో ఉన్న సచివాలయంను, బొగ్గురోడ్డు దగ్గర్లోకే మార్చాలి

**భీమునిపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** 2వ వార్డు బొగ్గు రోడ్డు లో ఉన్న సచివాలయంను, 1వ వార్డులో కి మార్చడం సరైన విధానం కాదు, వెంటనే బొగ్గు రోడు దగ్గర లోకి 2వ వార్డ్ సచివాల యంను మార్చాలి. ప్రభుత్వంలో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, 2వ వార్డులో ఉన్న సచివాలయమును తగరపువలస లో ఉన్న మీసేవ భవనం దగ్గరకు మార్చి నందు వలన, చిల్లపేట,జీరు పేట, చిట్టి వలస, సుఖీభవ కాలనీ, సంబంధిత ప్రాంతాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు ఈ ప్రజల కష్టాలనుసంబంధిత అధికారులు అర్థంచేసుకొని, వెంటనే పున పరిశీలనచేసుకొని, బొగ్గు రోడ్డు దగ్గర లోనికి సచివాల యంనుమార్చి, కార్యకలాపాలు జరపాలని కోరుతున్నామని చిట్టి వలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు జె. వి. కైలాస రెడ్డి, దల్లి అప్పల రెడ్డి, ఏం. ఆదినారాయణ తదితరులు తెలిపారు.

## పలు గ్రామాలను సందర్శించిన గంటా రవితేజ



**ఆనందపురం, మే 17, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో పలు గ్రామాలను భీమిలి శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు తనయుడు గంట రవితేజ సందర్శించారు. ఆనందపురం పంచాయితీ పరిధిలో పూర్ణవాణి చెరువు దొంతల వారి కల్లాలు మద్రిచెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కర్రోతు సత్యనారాయణ తదితరులు చెరువుగట్టులను సుందరి వనంగా తీర్చిదిద్దాలని కోరారు. చెరువుగట్టు చుట్టూ మొక్కలను ఏర్పాటు చేసి వాకింగ్ టాక్ ఏర్పాటు చేయాలని కోరారు చెరువులో మధ్యలో బుద్ధ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు.

దొంతల వారి కల్లాల మద్రిచెరువు చుట్టూ మొక్కను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువులో స్మశాన వాటిక ఉండటం వలన వర్షాకాలంలో సమస్యలు తలెత్తుతున్నాయని పూర్తిస్థాయిలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం భోజనాలకు డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని పలు సమస్యలు పరిష్కరించాలని గ్రామ యువకులు కోరాడ గౌరీ నాయుడు తదితరులు రవితేజ దృష్టికి తీసుకువెళ్లారు.

బోయపాలెం హైస్కూల్లో విద్యార్థుల డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, పాఠశాలలో పలు సమస్యలు పరిష్కరించాలని ప్రధాన ఉపాధ్యాయులు కొండబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ గ్రామ యువకులు చల్ల రామిరెడ్డి, తదితరులు రవితేజ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడానికి చర్యలు చేపడతామని రవితేజ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు తాత్రాజు అప్పారావు ,లంక నర్సింగ్ రావు, కొట్యాడ రెడ్డి బాబు, కొట్యాడ లక్ష్మణమూర్తి , కోరాడ గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు మండలంలో పలు గ్రామాలను భీమిలి శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు తనయుడు గంట రవితేజ సందర్శించారు. ఆనందపురం పంచాయితీ పరిధిలో పూర్ణవాణి చెరువు దొంతల వారి కల్లాలు మద్రిచెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కర్రోతు సత్యనారాయణ తదితరులు చెరువుగట్టులను సుందరి వనంగా తీర్చిదిద్దాలని కోరారు. చెరువుగట్టు చుట్టూ మొక్కలను ఏర్పాటు చేసి వాకింగ్ టాక్ ఏర్పాటు చేయాలని కోరారు.

చెరువులో మధ్యలో బుద్ధ విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. దొంతల వారి కల్లాల మద్రిచెరువు చుట్టూ మొక్కను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువులో స్మశాన వాటిక ఉండటం వలన వర్షాకాలంలో సమస్యలు తలెత్తుతున్నాయని పూర్తిస్థాయిలో స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.

సిర్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం భోజనాలకు డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని పలు సమస్యలు పరిష్కరించాలని గ్రామ యువకులు కోరాడ గౌరీ నాయుడు తదితరులు రవితేజ దృష్టికి తీసుకువెళ్లారు. బోయపాలెం హైస్కూల్లో విద్యార్థుల డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, పాఠశాలలో పలు సమస్యలు పరిష్కరించాలని ప్రధాన ఉపాధ్యాయులు కొండబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ గ్రామ యువకులు చల్ల రామిరెడ్డి, తదితరులు రవితేజ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడానికి చర్యలు చేపడతామని రవితేజ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు తాత్రాజు అప్పారావు ,లంక నర్సింగ్ రావు, కొట్యాడ రెడ్డి బాబు, కొట్యాడ లక్ష్మణమూర్తి , కోరాడ గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేసిన పూలు కళాసీలు



**విశాఖపట్నం, మే 17, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్తర నియోజకవర్గం లో విష్ణుకుమార్ రాజు పార్టీ కార్యాలయంలో శనివారం విష్ణుకుమార్ రాజు ని కలిసి తమ సమస్యలను చెప్పగానే ఆయన స్పందిస్తూ పూలు కళాసీలు సమస్యను కేంద్ర షిప్పింగ్ మినిస్టర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు హామీ ఇచ్చారు పూలు కలాసీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ విష్ణుకుమార్ రాజు ని కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కేంద్ర షిప్పింగ్ మినిస్టర్ కు అలాగే విశాఖ పోర్ట్ చైర్మన్ కు ఉత్తరాలు రాశారు . గత 30 ఏళ్లుగా పోర్టులో వివిధ విభాగాల్లో పనిచేస్తూ చాలీ చాలని జీతంతో కొట్టుమిట్టాడుతున్నామని వారు వివరించారు పోర్టు యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని తమ ఆవేదనని వ్యక్తం చేశారు పూలు కలసి పేరుతో కంప్యూటర్ ఆపరేటర్ గా , క్రేన్ ఆపరేటర్ గా , పంప్ ఆపరేటర్ గా , సెక్యూరిటీ గార్డుగా , క్లర్క్ లు గా ఎలక్ట్రీషియన్ గా , వివిధ రకాలుగా మేము వివిధ విభాగాలలో పనిచేస్తున్నప్పటికీ సమాన పనికి సమాన వేతనం లేకుండా కేవలం పూలు కళాసి గానే మా జీవితాలు ముగిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మాలో కొంతమందిని పర్మినెంట్ చేసి మరి కొంత మందిని పర్మినెంట్ చేయకుండా వదిలేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు . వినతి పత్రం సమర్పించిన వారిలో ఏపీ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్ పూల్ కలసి యూనియన్ ప్రతినిధులు వాసుపల్లి రాము,కలిసా , ఎర్రబాబు, రమేష్ , ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

## డిప్యూటీ మేయర్ గా .. గంధం శ్రీనివాసరావు..!

**-దాదాపుగా ఖరారు చేసిన అధిష్టానం నేతలు..**

**-కాపు సామాజిక వర్గం, సీనియర్ నేత గా అవకాశం..**

**- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ఆశీస్సులు.**



**గాజువాక ప్రతినిధి, మే 17, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ డిప్యూటీ మేయర్ గా 76 వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పేరు ఖరారు అయినట్టు విశ్వసనీయ సమాచారం. టీడీపీ సీనియర్ నేతగా, రెండు మార్లు వరుసగా కార్పొరేటర్ గా గెలుపొం దారు గంధం. గతంలో గాజువాక మున్సిపాలిటీ కౌన్సిలర్ గా వరుసగా రెండుమార్లు విజయం సాధించారు. ఓటమి ఎరుగని నాయకుడిగా గంధం శ్రీనివాసరావుకు మంచి గుర్తింపు ఉంది. అతి పెద్ద సామాజిక వర్గం అయిన కాపు సామాజిక వర్గం కు చెందిన నేత గంధం శ్రీనివాసరావు. **డిప్యూటీ మేయర్.. సమీ కరణాలు..**తెలుగుదేశంపార్టీ లో 25 ఏళ్ల రాజకీయ అనుభవం గంధం ప్రధాన బలం. అన్ని వర్గాలను కలుపుకొని పోవడం, అందరితో సామరస్యంగా మెలగడం గంధం నైజం. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం గంధం కు అదనపు అర్హత గా చెప్పవచ్చు.యాదవ సామాజిక వర్గం కు చెందిన మేయర్ స్థానములో గవర సామాజిక వర్గం చెందిన కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావుకు అధిష్టానం మేయర్ స్థానాన్ని ప్రకటించింది.టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తనకు నమ్మకస్తుడైన గంధం శ్రీనివాసరావుకు డిప్యూటీ మేయర్ ఇవ్వాలని గట్టిగా పట్టు పట్టినట్లు తెలుస్తోంది. జీవీఎంసీ కి అత్యధిక ఆదాయం తెచ్చిపెడుతున్న గాజువాక జోన్ కు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని పల్లా డిమాండ్ చేస్తున్నట్లు తెలియ వచ్చింది. **డిప్యూటీ మేయర్ స్థానంలో...**డిప్యూటీ మేయర్ గా వైసీపీ పార్టీ లో ఉన్న కాపు సామాజిక వర్గానికి చెందిన జియ్యాని శ్రీధర్ పదవీ కాలం పూర్తి అవ్వడంతో అదే సామాజిక వర్గానికి చెందిన 76 వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు కు డిప్యూటీ మేయర్గా అవకాశం కల్పించేందుకు అధిష్టానం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో డిప్యూటీ మేయర్ స్థానం కూటమి కార్పొరేటర్ అయినట్టు వంటి జనసేన కు చెందిన మహిళకు ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.